

## హైదరాబాద్‌లో బోర్డు తిప్పేసిన ఐటీ సంస్థ

2 లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | గురువారం | 27 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 85 | పేజీలు : 12 | వెల : 5/-



## నేనూ కాలుష్య బాధితుడినే

### సీజేఐ సూర్యకాంత్ ఆందోళన



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుడంతో.. తానూ బాధితుడినేనని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురైనట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్‌కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే.. కోర్టు ఏకరీతి నియమాన్ని రూపొందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత రెండు వారాలుగా వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ)లు దారుణంగా పడిపోతుండడం.. తీవ్ర కాలుష్యం వల్ల ఆరోగ్య సమస్యలు

మిగతా 2వ పేజీలో..

## భయం లేకుండా చేస్తున్నారు!

- పదేపదే రాయితీలు ఇవ్వడమేంటి?
- రాయితీలు ఇవ్వడం సరికాదు
- ట్రాఫిక్ క్రమశిక్షణరాహిత్యాన్ని పెంచుతుందని వ్యాఖ్యలు
- ట్రాఫిక్ చలాన్ల డిస్కౌంట్లపై హైకోర్టు అసహనం
- తెలంగాణ పోలీసులు, ప్రభుత్వ తీరుపై ఆగ్రహం

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం ఈ మధ్య వాహనాల రకాన్ని బట్టి.. 75 నుంచి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్న విషయం తెలిసిందే. పేరుకుపోయిన పెండింగ్ చలాన్ల బకాయిలను రికవరీ చేసుకునేందుకు.. ప్రభుత్వం అప్పుడప్పుడు డిస్కౌంట్లు ఇస్తుంటుంది. ఇలా డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చట్టపరమైన పరిణామాల పట్ల ప్రజల్లో ఉన్న

మిగతా 2వ పేజీలో..



## కోర్టుకెక్కిన ఎన్నికల పంచాయితీ!

- రిజర్వేషన్ల అమలు తీరుపై వ్యతిరేక పిటీషన్
- జనాభా లెక్కలకు భిన్నంగా ఉన్నాయంటూ నివేదన
- సంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ వ్యక్తి హైకోర్టులో కేసు
- విచారణ నేటికి వాయిదా వేసిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ నేపథ్యంలో పంచాయతీ రిజర్వేషన్లపై పలువురు గ్రామస్తులు బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించలేదంటూ ఒకరు పిటిషన్ వేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ తిమ్మనోనిపల్లి రిజర్వేషన్లపై మరో పిటిషన్ దాఖలైంది. వార్డులన్నింటిని

మిగతా 2వ పేజీలో..



## నేటి నుంచి నామినేషన్లు

- ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దిశానిర్దేశం
- ఎన్నికలు సజావుగా నిర్వహించాలని సూచన

**హైదరాబాద్- నీలగిరివార్త :**
పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని ఆమె సూచించారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల నియామావళిని పకడ్బందీగా అమలు చేయాలని

మిగతా 2వ పేజీలో..

# సిఎం రేవంత్ అవినీతి అనకొండ

### మున్సిపాలిటీల విలీనం దారుణం.. మండిపడ్డ మాజీ మంత్రి కెటిఆర్





**వరంగల్- నీలగిరివార్త :**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆయన అన్నదమ్ములు, అనుయాయులతో కలిసి ఓ అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హెచ్ఐఎల్‌టీపీ పాలసీపై ఆయన నిప్పులు చెరిగారు. పరిసర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనపై తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 'మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చడం జరిగింది. అదే విధంగా కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త పురపాలికలు ఏర్పాటు చేశారు. తాండాలను అప్‌గ్రేడ్ చేసి 8,800 గ్రామ పంచాయతీలను 12,800కు పెంచడం జరిగింది. అధికారాన్ని వికేంద్రీకరించి, ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేసింది' అన్నారు.'ఈ విషయంలో ప్రభుత్వం ఎవరితో చర్చించిందో తెలియదు. ఎందుకంటే, మున్సిపాలిటీల్లో ఎలాంటి తీర్మానాలు జరగలేదు. ఏ ఒక్క మున్సిపాలిటీ నుంచికూడా కనీసం తీర్మానం తీసుకోలేదు. మున్సిపాలిటీలు కొలువు తీరి లేవు కాబట్టి ప్రజలతో నేరుగా అభిప్రాయ సేకరణ చేశారా ? అంటే అదీ చేయలేదు. అఖిలపక్ష

మిగతా 2వ పేజీలో..

## జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్రమోదీ
- అభినందనలు తెలియచేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్‌లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాం నెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇది భారతదేశంలో



LEAP ఇంజిన్‌ల మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (MRO) సెంటర్ అని తెలిపారు. రూ.1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ స్థానిక ఎంఎస్ఎంఈలకు,

మిగతా 2వ పేజీలో..

## అంగట్లో పోలీస్ తుపాకీ!

- సర్వీస్ రివాల్వర్ అమ్మేసిన ఎస్ఐ!
- అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు
- అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఘటన
- రికవరీ చేసిన నగలు కూడా మాయం



**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఇటీవల ఓ పోలీస్ నిందితుడ్ని వదిలిపెట్టేందుకు అతడి వద్ద నుంచి ఏకంగా రూ.2 కోట్లు తీసుకోవడం దుమారం రేపింది. తాజాగా మరో పోలీస్ అధికారి తన సర్వీస్ రివాల్వర్‌ను అమ్మేయడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఘటన రాష్ట్ర పోలీసు విభాగంలో తీవ్ర కలకలం సృష్టించింది. సర్వీస్ రివాల్వర్‌ను ఎక్కడైనా తాకట్టు పెట్టి ఉంటాడన్న కోణంలోనూ విచారణ జరుగుతోంది. పోలీస్ స్టేషన్ లాకర్‌లో భద్రపరచాల్సిన దొంగల నుంచి రికవరీ చేసిన బంగారంతో పాటు, ఎస్సైకి కేటాయించిన సర్వీస్ తుపాకీ (రివాల్వర్) కూడా కనిపించకుండా పోవడం గమనార్హం. ఈ వస్తువులు అదృశ్యం కావడంతో, ఉన్నతాధికారులు కేసు నమోదు చేయించి,

మిగతా 2వ పేజీలో..

## పాకిస్తాన్ జైల్లో ఇమ్రాన్‌ఖాన్ హత్య?

- ఆఫ్ఘన్ మీడియా సంచలన ప్రకటన
- ఆరోపణలను ఖండించిన పాకిస్తాన్



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి, పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలులో 'రహస్యంగా' చంపేశారని అఫ్ఘాన్ మీడియా ప్రకటించింది. అయితే, పాకిస్తాన్ ప్రభుత్వం, సైనిక అధికారులు ఈ ఆరోపణలను ఖండించారు. ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారని చెబుతోంది. ఆఫ్ఘన్ మీడియా చేసిన ప్రచారంతో రావల్పిండిలోని అడియాలా జైలు వద్ద వేలాది మంది పీటీఐ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. అఫ్ఘాన్ న్యూస్ వెబ్‌సైట్ 'అఫ్ఘానిస్తాన్ టైమ్స్' మంగళవారం రాత్రి

మిగతా 2వ పేజీలో..

## ఫిబ్రవరి 25 నుండి ఇంటర్ పరీక్షలు

- విద్యార్థుల వివరాల్లో పొరపాట్ల సవరణకు కొత్త మార్గదర్శకాలు
- 30 వరకు నామినల్ రోల్స్ లో తప్పులు సరిచేసుకునే అవకాశం
- తల్లిదండ్రులకు మెసేజ్‌లు పంపనున్న ఇంటర్ బోర్డు
- విద్యార్థులకు అలర్ట్.. బోర్డు కొత్త మార్గదర్శకాలు!



**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఇంటర్ బోర్డు పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో, ప్రతీ సంవత్సరం పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలో విద్యార్థుల వ్యక్తిగత వివరాలు, విద్యా సంబంధిత వివరాలు తప్పుగా నమోదు కావడం ఒక పెద్ద సమస్యగా మారుతోంది. పేరు, తండ్రి పేరు, గ్రూపు, మాధ్యమం, భాషా సబ్జెక్టులు వంటి కీలక అంశాల్లో తేడాలు

మిగతా 2వ పేజీలో..



## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

### హాజరైన మంత్రులు, ప్రముఖులు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణలో ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల హాడావిడి మొదలైంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిజర్వేషన్ల అంశం మీద వాయిదా పడ్డ ఎన్నికల నోటిఫికేషన్ ను ఎట్టకేలకు తెలంగాణ ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశ డిసెంబర్ 11 న పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఆ తర్వాత డిసెంబర్ 14, మూడో దశలో డిసెంబర్ 17న ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికలు జరిగిన రోజు మధ్యాహ్నం తర్వాత

మిగతా 2వ పేజీలో..

## రవి సినిమాలు పైరసీ చేయలేదు

- ఐబొమ్మ కేసులో కొత్త ట్విస్ట్!
- విచారణలో కీలక విషయాలు వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలుగు సినీ పరిశ్రమ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టి పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ కేసులో విచారణ వేగంగా కొనసాగుతోంది. ఐదు రోజుల పోలీసు కస్టడీలో సైతం నిందితుడు రవి వద్ద నుంచి కీలక సమాచారాన్ని పోలీసులు రాబట్టారు. మరి కొన్ని విషయాల్లో ఇంకా క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది. తాజా మరో వారం రోజులపాటు పోలీసు కస్టడీ కోరుతూ నాంపల్లికోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉంటే కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తోంది. తాజాగా నిందితుడు రవి ఏ సినిమాలు పైరసీ చేయలేదంటూ మరో బాంబు పేల్చారు పోలీసులు. ఐబొమ్మ, బప్పం పైరసీ వెబ్ సైట్‌ల ద్వారా చట్ట విరుద్ధంగా సినిమాలను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచడంతోపాటు, ఆయా వెబ్ సైట్ల ద్వారా గేమింగ్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్



చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించిన మాట వాస్తవమేనని, కానీ అప్పుడే విడుదలైన కొత్త సినిమాలను పైరసీ చేయడంలో ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవికి ఎటువంటి ప్రమేయం లేదని తేల్చినట్లు సమాచారం. మూవీ రూల్స్ , తమిళ్ ఎంవీ ద్వారా పైరసీ సినిమాలను కొనుగోలు మాత్రమే రవి చేసేవాడని, అలా కొనుగోలు చేసిన కొత్త సినిమాలు క్వాలిటీ తక్కువగా ఉండేవని, అలా పూర్ క్వాలిటీతో కొన్న పైరసీ సినిమాలను టెక్నాలజీ ఉపయోగించి, హెచ్‌డీ క్వాలిటీలోకి మార్చి ఐబొమ్మ, బప్పం వెబ్ సైట్‌లో పోస్ట్ చేసేవాడని

మిగతా 2వ పేజీలో..

## పవర్ ప్రాజెక్టుల్లో రూ.50 వేల కోట్ల అవకతవకలు

- ఎన్టీపీసీ చౌక విద్యుత్ ఎందుకు తిరస్కరించారు
- ప్రతి నిర్ణయంలో కమీషన్..ఇదే రేవంత్ పాలన"
- రేవంత్ ప్రభుత్వంపై మరోసారి మాజీ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
హరీష్ రావు మళ్ళీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ఘాటు విమర్శలు చేశారు. ఇప్పటికే ల్యాండ్ స్కాం బయట పెట్టిన తమ పార్టీ, ఇప్పుడు రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతున్న పవర్ స్కాంను వెలుగులోకి తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు. అక్షరాల రూ.50 వేల కోట్ల భారీ మోసం జరుగుతోందని, దీనిలో 40 శాతం కమీషన్ తీసుకుంటున్నారని హరీష్ రావు ఆరోపించారు.రాష్ట్రంలో విధాన నిర్ణయాల కోసం నిర్వహించాల్సిన కేబినెట్ సమావేశాలు, ఇప్పుడు పంపకాల కోసం మాత్రమే జరిగుతున్నాయన్నారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశాలు వరుసగా భూ స్కాం, పవర్ స్కాం కోసం జరిగాయని ఆయన విమర్శించారు. తమ పార్టీ ఇప్పటికే రూ.5 లక్షల కోట్ల ల్యాండ్ స్కాం ను బయట పెట్టినా, ప్రభుత్వం దానిపై ఒక్క సమాధానం కూడా చెప్పలేదని హరీష్ రావు మండిపడ్డారు. రామగుండం, పాల్వంచ, మక్తల్ పవర్ ప్లాంట్లలో రూ.50 వేల కోట్ల భారీ అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. "రేవంత్ ప్రభుత్వం చేసే ప్రతి పనిలో ఒక మిషన్ ఉంటుంది.. ఆ మిషనే కమిషన్" అని వ్యాఖ్యానిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలలో ప్రజల ప్రయోజనం కంటే స్వప్రయోజనాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అరాచకం రాజ్యమేలుతుందని కేసీఆర్ గతంలో చెప్పిన విషయం ఇప్పుడు నిజమవుతోందని హరీష్ వ్యాఖ్యానించారు. వాటాల విషయంలో తలెత్తిన అంతర్గత తగాదాల వల్ల మంత్రులే రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే వెంటనే డర్టీ పాలిటిక్స్‌కు తెర తీస్తున్నారని ఆరోపించారు.ఎన్టీపీసీ తక్కువ ధరకే విద్యుత్ అందించేందుకు సిద్ధంగా లేఖ రాసినా, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం ఎందుకని ప్రశ్నించారు. ఎన్టీపీసీ ప్రతిపాదనను ఎందుకు తిరస్కరించారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దామరచర్లలో పవర్ ప్లాంట్ నిర్మాణంపై గతంలో తీవ్రంగా విమర్శించిన



మిగతా 2వ పేజీలో..

# హైదరాబాద్‌లో బోర్డు తిప్పేసిన ఐటీ సంస్థ



**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్ నగరంలో మరో ఐటీ సంస్థ బోర్డు తిప్పేసింది. ఉద్యోగాల పేరిట ఒక్కో విద్యార్థి, నిరుద్యోగి నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేసి కంపెనీ డైరెక్టర్ పరారైనట్లు తెలుస్తోంది. మాదాపూర్‌లోని ఎన్ఎస్ఎన్ ఇన్ఫోటెక్ కంపెనీ సుమారు 400 మంది నుంచి డబ్బులు వసూలు చేసింది.రూ.3 లక్షలు చెల్లిస్తే శిక్షణ ఇచ్చి, ఉద్యోగం ఇస్తామని ఈ సంస్థ నమ్మబలికింది. దీంతో వందలాది మంది డబ్బులు చెల్లించారు. విద్యార్థులను మోసం చేసి వసూలు చేసిన డబ్బులతో కంపెనీ డైరెక్టర్ స్వామినాయుడు పరారయ్యాడు. దీంతో బాధితులు సైబరాబాద్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేశారు.

# కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్- నీలగిరివార్త :** అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెలను గ్రామాల్లో కూల్చివేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల అంశంపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో..అన్ రిజర్వుడు స్థానాల్లో అన్ని చోట్లా నామినేషన్లు వేయాలని బీసీలకు ఆమె సూచించారు. 42 శాతం రిజర్వేషన్లలో ప్రధాన దోషి బీజేపీ అని ఆరోపించారు. బీసీలకు మోసం జరుగుతుంటే..ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి రియాక్షన్ లేదని విమర్శించారు. ప్రతిపక్షం గురించి తాను మాట్లాడనని.. మాట్లాడితే బద్నాం చేస్తారన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం చేసిందేమీ లేదని కుండ బద్దలు కొట్టారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సరిగ్గా జరగలేదన్నారు. అందుకే బీసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగిందని తెలిపారు. మంత్రులు,ఎమ్మెల్యేల ప్రమేయంతోనే ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్లే చెబుతున్నారన్నారు. బీసీ జనాభాను కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా 5 శాతానికి పైగా బీసీ జనాభా తగ్గించి చూపించారని చెప్పారు. 21శాతం మాత్రమే బీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చిందని గుర్తు చేశారు. పంచాయతీ ఎన్నికలతో జనం బాట కార్యక్రమంలో స్వల్ప మార్పులు చేశామని చెప్పారు. పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు గ్రేటర్ పరిధిలో జనం బాట కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తనపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు స్పందిస్తున్నారో అర్థం కాలేదన్నారు.ఏదైనా ఆరోపణలు చేస్తే.. అర్థం పర్థం ఉండాలని పేర్కొన్నారు. తాను ఎవరిపైనో ఆరోపణలు చేస్తే.. మహేశ్వరరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు.

# నేటి నుంచి నామినేషన్లు

మొదటిపేజీ తరువాయి..

ఆమె అన్నారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సందర్భంగా చర్చించారు. అదనపు డీజీ మహేశ్ భగవత్, పీఆర్ డైరెక్టర్ సృజన పాల్గొన్నారు.

## తొలి ఏకగ్రీవ ఎన్నిక నమోదు

**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో తొలి ఏకగ్రీవ ఎన్నిక నమోదు అయింది. రుద్రంగి మండలం రూపులా తండాలో సర్పంచ్ పదవికి జవహర్ లాల్ నాయక్‌ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో అక్కడ ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.

## పంచాయతీ ఎన్నికలో జాక్‌పాట్

**వికారాబాద్ :** పంచాయతీ ఎన్నికల్లో ఓ కుటుంబానికి జాక్‌పాట్ తగిలింది. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మతన్ గౌడ్ గ్రామంలో సర్పంచి అభ్యర్థి ఎస్టీ రిజర్వేషన్ ఖరారైంది. గ్రామంలో ST కుటుంబం ఒక్కటే ఉండటంతో ఆ కుటుంబానికి జాక్‌పాట్ తగిలింది. గ్రామంలో 494 మంది ఓటర్లు 8 వార్డులు ఉన్నాయి. గ్రామంలో ఎరుకలి భీమప్పకు అవకాశం దక్కడంతో వారి ఆనందానికి అవధులే వేరు.. ఎరుకల భీమప్ప, భార్య వెంకటమ్మ గ్రామంలో చీపుర్లు, బుట్టలు అల్లి జీవనం సాగిస్తున్నారు.. భీమాప్పకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కోడళ్ళు ఉన్నారు. ఎల్లప్ప, మహేష్ కోడళ్ళు సప్న, సుజాత.. వీరు నగరంలో ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు.. సర్పంచీ పదవితో పాటు ఎస్టీ జనరల్, ఎస్టీ మహిళ రెండు వార్డుల స్థానాలు కూడా ఆ కుటుంబానికే దక్కబోతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు వారి కుటుంబ పరిస్థితులు మార్చబోతున్నాయని గ్రామంలో చర్చ నడుస్తోంది.

# పాకిస్తాన్ జైల్లో ఇమ్రాన్‌ఖాన్ హత్య?

మొదటిపేజీ తరువాయి..

సంచలన ప్రకటన చేసింది. “పాకిస్తాన్‌లోని విశ్వసనీయ మూలాలు తెలిపిన సమాచారం ప్రకారం, పీటీఐ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలులో రహస్యంగా చంపేశారు. అతని శవాన్ని జైలు నుంచి బయటకు తరలించారు” అని ఆ వార్తలో పేర్కొన్నారు. ఈ ఆరోపణలు ‘కాబుల్ ఫ్రంట్‌లైన్’ వంటి ఇతర అఫ్ఘాన్ మీడియా ఔట్‌లెట్లలో కూడా విస్తృతంగా ప్రచారం అయ్యాయి. ‘పాకిస్తాన్ సైన్యంలోని రహస్య వ్యక్తులు’ ఇచ్చిన సమాచారం అని చెప్పుకున్నారు. కానీ ఎలాంటి ఆధారాలు లేవు. పాకిస్తాన్ అధికారులు ఈ ఆరోపణలను ‘తప్పుడు వార్త’గా ఖండించారు. “ఇమ్రాన్ ఖాన్ క్షేమంగా ఉన్నాడని.. అతనికి ఎలాంటి హాని జరగలేదు. ఈ రూమర్‌లు ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించడానికి ఉద్దేశించినవి” అని పాకిస్తాన్ సమాచార మంత్రిత్వ శాఖ అధికారులు ప్రకటించారు. అడియాలా జైలు సూపరింటెండెంట్ కూడా ఖాన్ ఆరోగ్యం బాగుందన్నారు. అతను తన ట్విట్టర్ ఖాతాను కూడా జైలు నుంచి నిర్వహిస్తున్నాడనే ఆరోపణలు తప్పు అని ఇస్లామాబాద్ కోర్టులో సోమవారం స్పష్టం చేశారు. పాకిస్తాన్ మొబైల్ ఆపరేటర్లు కూడా ఈ రూమర్లు ‘ఫేక్ న్యూస్’గా గుర్తించి, వాటిని అడ్డుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ రూమర్ వల్ల పీటీఐ కార్యక్రతలు మండిపడ్డారు.

# రవి సినిమాలు పైరసీ చేయలేదు

మొదటిపేజీ తరువాయి..

తేల్చారు. దీంతో సినిమా పైరసీ కేసుల నుంచి ఐబొమ్మ రవికి కాస్త ఊరట లభించినట్లయ్యింది. కానీ గేమింగ్ యాప్‌లు ప్రమోట్ చేయడం, బెట్టింగ్ యాప్ లను తన వెబ్ సైట్ ల ద్వారా ప్రమోట్ చేయడం ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించడంతో రవి అడ్డంగా బుక్కైనట్లయ్యింది. ఐబొమ్మ రవి పోలీసులకు చిక్కడానికి కారణం తన గొయ్యి తానే తవ్వుకోవడం. తన డొమైన్‌ను తన సొంత అడ్రస్, ఈమెయిల్ ఐడీ, క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేయడమే రవి ఈజీగా ఖాకీలకు చిక్కేలా చేసింది. మొదట ఎన్‌జలా అనే కంపెనీ ద్వారా డొమైన్ రిజిస్ట్రేషన్ చేసిన రవి, ఐపీ వాల్యూమ్ అనే కంపెనీ ద్వారా హోస్టింగ్ వ్యవహారాలు మ్యానేజ్ చేసేవాడు. కంటెంట్ మ్యానేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఈ మొత్తం వ్యవస్థను నడిపించేందుకు ఔట్ సోర్సింగ్ టీమ్ ఏర్పాటు చేసినట్లుగా నిర్ధారించారు. ఇలా వీళ్లెవరికీ రవితో సంబంధాలు లేవు. ఎవరెవరు, ఎక్కడి నుంచి ఎవరి కోసం పని చేస్తున్నారో తెలియకుండా ఈ మొత్తం వ్యవహారం నడిపించాడు.ఐబొమ్మ వెబ్ సైట్‌లోకి వెళ్లి సినిమా లింక్‌పై క్లిక్ చేయగానే వెంటనే యూజర్స్ ను గేమింగ్ యాప్ రీడైరెక్ట్ చేసేలా బప్పం, ఐబొమ్మ వెబ్ సైట్లను డిజైన్ చేశాడు.

# ఫిబ్రవరి 25 నుండి ఇంటర్ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

రావడం వల్ల పరీక్ష సమయాన విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటారు. గతంలో పరీక్ష కేంద్రాల్లోనే విద్యార్థులు ఓఎంఆర్ పత్రాల్లో తప్పులు సవరించుకునే అవకాశం ఉండేది. చాలా సందర్భాల్లో తెలుగు స్థానంలో హిందీ ముద్రించబడడం, గ్రూప్ మారడం, తల్లిదండ్రుల పేర్లు తప్పుగా రావడం వంటి సమస్యల్ని అప్పటికప్పుడు సరిచేసుకునే అవకాశం ఉండేది. అయితే ఈసారి పరీక్ష కేంద్రాల్లో అలాంటి అవకాశం ఉండదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. దీనికి బదులుగా, ఈ విద్యా సంవత్సరం నుంచి పరీక్షలకు ముందుగానే వివరాల సవరణకు అవకాశం కల్పించనుంది. ఇందుకోసం డీఐఈవోలకు మరియు కాలేజీ ప్రిన్సిపాళ్లకు బోర్డు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థికి కాలేజీ ప్రిన్సిపాళ్లు నామినల్ రోల్స్‌ను చూపించి, అందులో ఉన్న అన్ని వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా కాలేజీలకు పిలిపించి వివరాలను క్రాస్ చెక్ చేయించి సంతకాలు తీసుకోవాలని సూచించింది. ఈ ప్రక్రియ ద్వారా ఓఎంఆర్ పత్రాల్లో వచ్చే పొరపాట్లను ముందుగానే పూర్తిగా నివారించవచ్చని బోర్డు భావిస్తోంది. అంతేకాక, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్ కాలేజీల్లో చదువుతున్న దాదాపు 10 లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులకు పరీక్షల ఫీజులు, గడువులు, నామినల్ రోల్స్ పరిశీలన, ప్రాక్టికల్స్ షెడ్యూల్ వంటి సమాచారాన్ని ఎస్ఎంఎస్‌ల రూపంలో పంపించాలనే నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పరీక్షల ఫీజు చెల్లించిన విద్యార్థులకు నవంబర్ 30 వరకు తమ నామినల్ రోల్స్‌లో ఉన్న పొరపాట్లను సవరించుకునే అవకాశం కల్పించింది. ఫీజు గడువు ముగిసిన తరువాత కూడా మరోసారి సవరణ అవకాశం ఇవ్వనున్నట్లు బోర్డు తెలిపింది.

# భయం లేకుండా చేస్తున్నారు!

మొదటిపేజీ తరువాయి..

భయం, గౌరవం బలహీనపడతాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. ముఖ్యంగా.. రాయితీలు ట్రాఫిక్ క్రమశిక్షణారాహిత్యాన్ని మరింత పెంచుతాయని, ప్రజలు నిబంధనలను ఉల్లంఘించినా ఏదో ఒక దశలో రాయితీ లభిస్తుందనే భావన పెరిగే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. ఈ-చలానా వ్యవస్థలో మార్పులు చేసి, ఉల్లంఘన వివరాలను స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించింది.ఇంటిగ్రేటెడ్ ఈ-చలానా వ్యవస్థను సవాల్ చేస్తూ హైదరాబాద్ తార్నాకకు చెందిన వి. రాఘవేంద్రచారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారించారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదిస్తూ.. ట్రిపుల్ రైడింగ్‌కు 1988 మోటా రు వాహనాల చట్టం సెక్షన్ 128 రెడ్‌విత్ 177 ప్రకారం.. రూ. 100 నుంచి రూ. 300 మాత్రమే జరిమానా విధించాలి. కానీ దీనికి విరుద్ధంగా 2019 నిబంధన ప్రకారం.. రూ. 1000 విధిస్తున్నారని.. ఇది చెల్లదని వాదించారు. 2019లో సవరణ నిబంధనలను తెలంగాణ ప్రభుత్వం అన్వయించుకోకపోవడంతో.. 1988 నిబంధనల ప్రకారమే చలానా జారీచేయాల్సి ఉందన్నారు ప్రభుత్వ న్యాయవాది మహేశ్ రాజె తమ వాదనలు వినిపించారు. మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 200 కింద ట్రాఫిక్ ఉల్లంఘనలనేవి జరిమానా విధించదగ్గ నేరాలని తెలిపారు. అందుకు సంబంధించిన జరిమానాల వివరాలను వెల్లడిస్తూ ప్రభుత్వం 2007 జీవో 54 జారీ చేసిందని హైకోర్టుకు తెలిపారు. హైకోర్టు సూచనల మేరకు ప్రభుత్వం జరిమానాను పెంచుతూ 2011 లో ఉత్తర్వులు జారీ చేసిందని.. ప్రస్తుత చలానా వ్యవస్థలో నిబంధనలన్నీ పొందుపర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. ట్రాఫిక్ ఉల్లంఘన జరిగినప్పుడు అది ఏ చట్టంలోని ఏ సెక్షన్ కింద ఉల్లంఘనగా పరిగణించబడిందనే వివరాలను చలానా జారీ సమయంలో స్పష్టంగా పొందుపరచగలిగే వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలు, వ్యవస్థ అభివృద్ధి ఏ దశలో ఉందో సమగ్ర నివేదికను డిసెంబర్ 9వ తేదీలోగా సమర్పించాలని హైకోర్టు హోంశాఖను ఆదేశించింది. ఈ సాంకేతిక మెరుగుదల కేంద్ర మోటారు వాహన నిబంధన 167 ప్రకారం తప్పనిసరి అని న్యాయమూర్తి గుర్తు చేశారు.

# కోర్టుకెక్కిన ఎన్నికల పంచాయితీ!

మొదటిపేజీ తరువాయి..

ఎస్సీ, ఎస్టీలకే కేటాయించారంటూ ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల కంటే బీసీల జనాభా అధికంగా ఉందంటూ ఇంకో పిటిషనర్ ఆరోపించారు.సంగారెడ్డి జిల్లాలో పలు గ్రామాల్లో సరైన రిజర్వేషన్ల పాటించడం లేదంటూ ఆంధోల్ మండలం రామసానిపల్లికి చెందిన మాజీ సర్పంచు ఆగమయ్య పిటిషన్ దాఖలు చేశారు. రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీఓ 46 తీసుకొచ్చిందని పిటిషనర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 613 గ్రామ పంచాయతీలు ఉన్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కానీ బీసీలకు 117 సర్పంచు స్థానాలనే రిజర్వు చేశారని చెప్పారు.సంగారెడ్డి జిల్లాలో బీసీ రిజర్వేషన్లు 19 శాతమే ఉందని పిటిషనర్ న్యాయవాది వెల్లడించారు. సంగారెడ్డి కలెక్టర్ జారీ చేసిన గెజిట్‌ను రద్దు చేసి మళ్లీ రిజర్వు చేసేలా ఆదేశించాలని కోర్టును పిటిషనర్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 17శాతం రిజర్వేషన్లు వస్తున్నాయని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 46కు ఈ రిజర్వేషన్లు విరుద్ధంగా ఉన్నాయని మరో పిటిషనర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవిదేవి బుధవారం విచారణ చేపట్టారు. తదపరి విచారణను రేపటికి అంటే.. గురువారానికి వాయిదా వేశారు.

# సిఎం రేవంత్ అవినీతి అనకొండ

మొదటిపేజీ తరువాయి..

సమావేశం పెట్టి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకున్నారా ? శాసనసభ పెట్టి సభ్యుల అభిప్రాయం తీసుకున్నారా అంటే అదీ లేదు. మరి ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి ఎజెండా కోసం, ఎవరి శాశ్వత దీర్ఘకాలిక ఆలోచనల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందో మాకైతే తెలియడం లేదు. ఏ కారణం చేత ఈ ప్రతిపాదనను తెచ్చారో కూడా స్పష్టంగా లేదు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారుల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది’ అన్నారు.‘హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ’ పేరుతో కొత్త పాలసీని తీసుకువచ్చారు. పరిశ్రమలకు కేటాయించిన భూములు అపార్ట్‌మెంట్లకు ఇస్తున్నారు. గతంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రజలను ఒప్పించి, ఉపాధి అవకాశాల కోసం భూములను సేకరించిన తీరుగానే, గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరంలో 9,300 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించాయి. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకి భూములు తీసుకొని, వారికి తక్కువ ధర ఇచ్చి, సబ్సిడీపై పరిశ్రమలకు భూమిచ్చిన తర్వాత పరిశ్రమలు నడవాలి. ఉపాధి దొరకాలి. యువతకు ఉద్యోగాలు రావాలి. రాష్ట్ర ఆదాయం పెరగాలని మేము ఆశిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారి వైఖరి ఇందుకు విరుద్ధంగా ఉంది. హైదరాబాద్‌లోని పరిశ్రమల యజమానులు వచ్చి,అపార్ట్‌మెంట్లు కట్టుకుంటాం, మాల్స్ కట్టుకుంటాం అంటే.. వారికి అడ్డికి పావుశేరు చొప్పున మార్కెట్ రిజిస్ట్రేషన్ ధరకు కాకుండా కేవలం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వాల్యూలో 30శాతం మాత్రమే చెల్లించి, భూమిని కన్వర్ట్ చేసుకోవడానికి రేవంత్ రెడ్డి అనుమతిస్తున్నాడు’ అని ఆరోపించారు. ‘హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాల్లో పార్కులకు, పార్కింగ్‌లకు, బొందలగడ్డలకు, ఇల్లు కట్టుకోవడానికి జాగా లేదు. వీటికి జాగాలు వద్దట. కానీ, పారిశ్రామికవేత్తలు అడ్డికి పావుశేరుకు కొనుక్కున్న, ప్రభుత్వం ఇచ్చిన భూములను వారు ఇష్టం వచ్చినట్లు అమ్ముకుంటే మాత్రం రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపుతున్నారు. 9,300 ఎకరాల భూమి దాదాపు రూ.5లక్షల కోట్ల విలువైన ఆస్తి. దేశంలోని ఇతర రాష్ట్రాలు (ఉదాహరణకు ముంబయి) మిల్స్ కోసం ఇచ్చిన భూములను 50శాతం వెనక్కి తీసుకొని, ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నాయి. రేవంత్ రెడ్డి ‘అవినీతి అనకొండ’ అని.. రేవంత్ రెడ్డి, ఆయన అన్నదమ్ములు, ఆయన అనుయాయులతో కలిసి ఒక అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆ అవినీతి అనకొండ విశ్వరూపం ఏమిటంటే..రూ.5 లక్షల కోట్లు విలువైన తెలంగాణ ప్రజల ఆస్తిని దోచుకుపోవడానికి, ఉద్దేశపూర్వకంగా గత ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారు’ అంటూ ధ్వజమెత్తారు.

# జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

మొదటిపేజీ తరువాయి..

ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఇవాళ సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ ఇంజిన్ ఎమ్ఆర్‌వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఎమ్ఆర్‌వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు. తమ ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎమ్ఎస్ఎమ్ఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. సఫ్రాన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను తయారీ, పరిశోధన, అభివృద్ధి కోసం ఎంచుకున్నాయని సీఎం తెలిపారు.భారతదేశంలోని ప్రముఖ ఎమ్ఆర్‌వో, ఏరో ఇంజిన్ హబ్‌లలో హైదరాబాద్ ఒకటన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఎగుమతులు గత ఏడాది రెట్టింపు అయ్యాయన్నారు. 9 నెలల్లో రూ.30,742 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు. 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు. తమ విజన్‌ను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే తెలంగాణ రైజింగ్ 2047 – గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. బెంగళూరు-హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# నేనూ కాలుష్య బాధితుడినే

మొదటిపేజీ తరువాయి..

వస్తుండడంతో 60 ఏళ్లు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సైతం రాకేష్ ద్వివేది వ్యాఖ్యలతో ఏకీభవించారు. 60 ఏళ్ల వయసులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. తాను కూడా ఇబ్బంది పడుతున్నానన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో ధర్మాసనం రెండు వారాల క్రితమే దిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని.. వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని లాయర్లకు సూచించింది. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది. దేశ రాజధాని దిల్లీలో వాయు నాణ్యత సూచీ తీవ్రంగా పడిపోతుండడంతో పర్యావరణ శాఖ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది.

# అంగట్లో పోలీస్ తుపాకీ!

మొదటిపేజీ తరువాయి..

వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి టాస్క్‌ఫోర్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 2020 బ్యాచ్‌కు చెందిన ఎస్సై భానుప్రకాష్ హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పలు పీఎస్‌లో పనిచేశాడు. ప్రస్తుతం అంబర్‌పేట్ పీఎస్ క్రైం ఎస్సైగా ఉన్నాడు. ఆ సమయంలో ఓ కేసులో రికవర్ చేసిన నాలుగు తులాల బంగారాన్ని తన డ్రాలో పెట్టాడు. కొన్ని రోజులకు అవి తీసి అమ్మేశాడు. బంగారాన్ని వాటి యజమానికి అప్పగిస్తానని చెప్పి నమ్మించి లోక్ అదాలత్‌లో కేసును క్లోజ్ చేయించాడు. కానీ వారికి ఎస్సై భాను ప్రకాష్ బంగారాన్ని తిరిగివ్వలేదు. ఉన్నతాధికారులకు విషయం తెలియడంతో అతడి మీద కేసును నమోదు చేసి సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది.భాను ప్రకాష్ చెక్ చేసి చూడగా అందులో సర్వీస్ రివాల్వర్ లేదని గుర్తించారు. కేవలం 9ఎంఎం బుల్లెట్లు కొన్ని ఉన్నాయని, ఇటీవల రికవరీ చేసిన బంగారం కూడా లేదని స్టేషన్ పోలీసులు ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లగా వారి ఆదేశాలతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఎస్ఐ భాను ప్రకాష్ తన వ్యక్తిగత ఆర్థిక అవసరాల కోసం ఈ వస్తువులను విక్రయించి ఉంటాడని పోలీసుల ప్రాథమిక విచారణలో భావిస్తున్నారు. ఎస్ఐ భాను ప్రకాష్ ఆర్థిక సమస్యలకు కారణంగా బెట్టింగ్ అని తెలుస్తోంది. అతడు గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్టులకు ప్రిపేర్ అవుతున్నానని చెప్పి తరచుగా సెలవులు తీసుకునేవాడని పోలీసులు తెలిపారు. బెట్టింగ్ లో అతడు అరకోటి రూపాయల పైగా నష్టపోయాడని, దాంతో ఆర్థిక సమస్యలు అతడ్ని వెంటాడాయి. ఈ క్రమంలో భానుప్రకాష్ ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసు శాఖ ఇచ్చిన సర్వీస్ రివాల్వర్‌ను ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు విక్రయించి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. కేసుల్లో రికవరీ చేసిన బంగారాన్ని సైతం వాటి యజమానికి ఇవ్వకుండా తానే విక్రయించి సొమ్ము చేసుకున్నాడని ప్రాథమిక విచారణలో తేలుతున్నాయి. ఇంతకీ సర్వీస్ రివాల్వర్ ఎవరికి విక్రయించాడు అనే కోణంలో విచారణ చేపట్టారు. పోలీసు శాఖ నిబంధనలు పాటించకపోగా, రూల్స్ ఉల్లంఘిస్తూ రివాల్వర్ అమ్మేయడంపై డిపార్ట్‌మెంట్ సీరియస్‌గా ఉంది. త్వరలోనే అతడిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# పవర్ ప్రాజెక్టుల్లో రూ.50 వేల కోట్ల అవకతవకలు

మొదటిపేజీ తరువాయి..

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. “కమీషన్ కోసమే కోమటిరెడ్డి పెదవులు మూసుకున్నారా?” అని హరీష్ వ్యంగ్యంగా ప్రశ్నించారు. పథకాల అమలుకు డబ్బుల్లేవని ప్రభుత్వం చెప్పుకుంటూనే, వేల కోట్లతో 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్లను డబుల్ కాస్ట్‌తో నిర్మించడం అంటే కమీషన్ల కోసం చేస్తున్న ప్రాజెక్టులేనని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రతి రోజు తన మాటలను మార్చుకుంటారని, ‘రామ్-రెమో’ లెక్క రోజుకో కొత్త కథ చెబుతున్నారని హరీష్ వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల అధికారులు రిజల్ట్ ను ప్రకటిస్తారు.మరోవైపు సర్పంచ్ ఎన్నికలపై ఇప్పటికే కేటీఆర్ కాంగ్రెస్ పై పంచ్‌లు వేశారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో సర్పంచ్ ఎన్నికలపై కూడా అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు ఇటీవల జూబ్లీహిల్స్ బై పోల్స్ లో 25 వేల భారీ మెజార్టీతో గెలిచిన నవీన్ యాదవ్ ఈ రోజు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

గురువారం
27.11.2025


# అగ్నిప్రమాద కుటుంబానికి మంత్రి పొన్నం ప్రభాకర్ అండ

### తక్షణ సహాయంగా 25,000 అందజేత

### బాధితుడికి మంత్రి ఫోన్‌లో భరోసా

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 26:**

ఎల్కతుర్తి మండలంలోని వల్బాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో చిర్ర రాజయ్య గౌడ్ ఇల్లు పూర్తిగా దగ్ధమై తీవ్ర నష్టం జరిగింది ఈ సంఘటనపై రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు మంత్రి సూచనల మేరకు ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి ఏఎంసి చైర్మన్ సంతాజి బుధవారం గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు మంత్రి ఆదేశాల ప్రకారం తక్షణ సహాయంగా రూ.25,000లను రాజయ్య గౌడ్‌కు అందజేశారు తరువాత మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా రాజయ్య గౌడ్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం అవసరమైన సహాయం అందిస్తాం అంటూ భరోసా ఇచ్చారు ఈ సందర్శనలో రఘు శేఖర్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి గౌతమ్ రత్నాకర్ రావు కృష్ణారావు ఐలయ్య చిత్తరంజన్ బాబురాజేష్ దీప్ చందర్‌రావు పెండ్యాల యాదగిరి పెండ్యాల మహేందర్ స్వామి రావు తదితరులు పాల్గొన్నారు



# రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ లో నిలచిన నీటి సమస్య ను పరిష్కరించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు..

### మారబోయిన రవియాదవ్ స్వంత ఖర్చుల తో

### తోఎనిమిదో సారి నీరు మోటార్ లతో తొలగింపు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, డివిజన్-106లోని పాపిరెడ్డి కాలనీ ప్రాంతంలోని చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో వర్షపు నీటితో పూర్తిగా నిండిపోవడంతో ఈ ప్రాంత ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని పాపి రెడ్డి కాలనీ అండర్ పాస్ బ్రిడ్జ్ లో మురుగు నీరు తొలగించిన మారబోయిన రవి యాదవ్ .సొంత ఖర్చుతో ఎనిమిదో సారి నీరు తొలగించడం జరిగింది. వర్షాకాలం అయిపోయి కూడా నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఏ అధికారి కానీ నాయకుడు కానీ ప్రస్తుతం ఉన్న కార్పొరేటర్ కానీ పట్టించుకోని పాపాన పోలేదు. ప్రస్తుతం ఉన్న అండర్ బ్రిడ్జ్ నుండి 40 నుంచి 50 వేల వాహనాలు రోజు ప్రయాణిస్తాయి. చందానగర్ మరియు హుడా కాలనీ వెళ్ళడానికి ఈ అండర్‌పాస్ ఉపయోగపడుతుందిబీ ప్రత్యామ్నాయ మార్గంగా లింగంపల్లి చుట్టూ తిరిగివెళ్లితే సుమారు 5 కిలోమీటర్ల దూరం అవుతుంది, అండర్‌పాస్ ఉపయోగిస్తే ఇది కేవలం 2%-%3 కిలోమీటర్లు పరిధిలో ఉంటుంది. దిశాబద్ధత లేకపోవడంతో లింగంపల్లి అండర్‌పాస్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ సంభవించటం, పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు ప్రయాణంలో తీవ్ర అసౌకర్యం అనుభవించటం సాధారణం అయింది.మారబోయిన రవి యాదవ్ విజ్ఞప్తి చేశారు సంబంధిత జి హెచ్ ఎం సి విభాగాలు, స్థానిక కార్పొరేటర్ కానీ నాయకులు కానీ ఈ సమస్య పరిష్కారాన్ని శాశ్వతంగా పరిష్కరించాలని కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, వెంకటరెడ్డి, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, వాకిటి శంకర్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, కృష్ణ, మోష తదితరులు పాల్గొన్నారు.



# భట్రాజ కులస్తులకు సరైన ప్రాధాన్యత నివ్వాలి

### తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి

### నిరంజన్ కు సంఘ సభ్యుల వినతి..

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

భట్రాజు కులస్తులను చట్టసభలతో పాటు,బీసీ కార్పొరేషన్ లో సరైన ప్రాధాన్యత నిస్తూ తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంక్షేమ సంఘం తరపున ఫెడరేషన్ కు 100 కోట్లు కేటాయించి వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని భట్రాజు సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు,గౌరవ అధ్యక్షులు చక్రాల రేవతి నంద్ భట్,ఫెడరేషన్ కమిటీ సలహాదారులు అంబటి రవీందర్ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు వ్యాసభట్టు నరేందర్ రాజు,అడ్వకేట్ సరికొండ శ్రీనాథ్ రాజు,తోపాటు పలువురు సంఘ సభ్యులు కోరారు.ఈ మేరకు నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వారు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ఫెడరేషన్ కులాలకు పాలకమండలి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మురళీధర్,సభ్యులు తిరుమలగిరి సురేందర్,రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్,తెలంగాణ బిసి ఫెడ రేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బెల్లాపు దుర్గారావు,కీర్తి యుగంధర్, గ్రేటర్ అధ్యక్ష కార్యదర్శులు బనాల శ్రీకాంత్ చారి,పులిరాజు అశోక్,బీసీ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం న్యాయవాదులకు అతిథులు అవార్డులు ప్రధానం చేశారు.




## ఒకే గ్రామ పంచాయతీ కానీ ఇద్దరు సర్పంచ్ లు,

# రెండుసార్లు ఎన్నికలు!

**ఇద్దరుసర్పంచులుండటంఆశ్చర్యమే కాదు పాలనాపరంగా ఇబ్బందికరం**
**ఆ పంచాయతీలేవి! ఇలా ఎందుకు ఉంటాయి?తాజాగా ఎన్నికల వేళ 12 గ్రామాల పంచాయతీ తెరపైకి?**
**తెలంగాణ మహారాష్ట్రకు మధ్య కొన్ని గ్రామాల విషయంలో వివాదం**
**జిల్లాలు వేరు,పంచాయితీలు వేరు గ్రామస్థులు మాత్రం ఒక్కటే.**
**పక్కపక్క ఇళ్లే ఐనా ఒకటి గౌస్ పల్లి, ఇంకోటి కటాక్షపూర్ పరిధిలోకి?**
**కేవలం ఒక్క సర్పంచ్ లే కాదు ఇద్దరు ఉప సర్పంచ్ లు కూడా!**

**చెన్నూరి అన్వేషి**

**(నీలగిరివార్త ప్రత్యేక ప్రతినిధి)**

సాధారణంగా ఓ గ్రామ పంచాయతీకి ఒక్కరే సర్పంచ్ ఉంటారు. కానీ తెలంగాణలోని కొన్ని పంచాయతీల కు ఇద్దరు సర్పంచ్ లు ఉంటారు. ఆ పంచాయతీల ప్రజలకు కూడా రెండు ఓట్లు ఉంటాయి.

### ఆ పంచాయతీలేవి! ఇలా ఎందుకు ఉంటాయి?

తెలంగాణలో మరో ఎన్నికల నగారా మోగింది. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించింది రాష్ట్ర ఎన్నికల సంఘం. మూడు విడతల్లో రాష్ట్రంలోని 12,728 గ్రామ సర్పంచ్ 1,12,242 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల కమీషనర్ రాణి కుముదిని ప్రకటించారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ జరగనుంది. పలితాలను కూడా అదేరోజు విడుదల చేయనున్నారు.సాధారణంగా ఓ గ్రామ పంచాయతీకి ఒక్కరే సర్పంచ్ ఉంటారు. అతడు ఉపసర్పంచ్, వార్డు మెంబర్లతో కలిసి గ్రామ పాలన చేపడుతుంటాడు. ఐదేళ్లకోసారి ఎన్నికలు నిర్వహించి సర్పంచ్ ను ఎన్నకుంటారు. కానీ తెలంగాణలోని కొన్ని గ్రామాలకు ఇద్దరు సర్పంచ్ లు, రెండు పాలనా వ్యవస్థలు ఉంటాయి. చివరకు పంచాయతీ ఎన్నికలు కూడా రెండుసార్లు జరుగుతాయి. ప్రజలంతా రెండుసార్లు ఓటేస్తారు. ఈ ఎన్నికల సందర్బంలో ఆసక్తి కలిగే అంశం విశయంగా ఈ విచిత్ర గ్రామాలేవో తెలుసుకుందాం!

### తాజాగా ఎన్నికల వేళ 12 గ్రామాల పంచాయతీ తెరపైకి?

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహారాష్ట్రతో సరిహద్దుల్లో కలిగి ఉంటుంది. అయితే కొమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని కొన్ని గ్రామాల విషయంలో తెలంగాణ మహారాష్ట్రకు మధ్య వివాదం కొనసాగుతోంది. బార్డర్ లోని 12 గ్రామాలు (పరందోళి, అంతాపూర్, ఎస్సాపూర్, కోట, పరస్వాడ, బోలాప టార్, పద్మావతి, ఇందిరా నగర్, మహారాజ్ గూడ, ముక్దంగూడ, లెండిజాల, గౌరి) తమవంటే తమవని ఇరురాష్ట్రాలు గొడవప డుతు న్నాయి. ఈ 12 గ్రామాల పంచా యతీ తాజాగా తెలంగాణ ఎన్నికల వేళ తెరపైకి వచ్చింది. పరందోళి, అంతాపూర్ గ్రామ పంచాయతీల పరిధిలోకి ఈ గ్రామా లు వస్తాయి. ఇక్కడ ఎన్నికలు నిర్వహి ంచేందుకు తెలంగాణ అధికారులు సిద్ధమ వుతున్నారు. మహారాష్ట్ర కూడా ఈ రెండు పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహిస్తుంది. ఇలా తెలంగాణ నుండి ఒకరు, మహారాష్ట్ర నుండి ఇంకొకరు అంటే ఒకే పంచాయతీకి ఇద్దరు సర్పంచ్ లు ఉంటారన్నమాట.

### కేవలం ఒక్క సర్పంచ్ లే కాదు ఇద్దరు ఉప సర్పంచ్ లు కూడా!

కేవలం సర్పంచ్ లే కాదు ఉపసర్పంచ్ లు కూడా ఇద్దరు ఉంటారు. అలాగే ఒక్కో వార్డుకి ఇద్దరు మెంబర్లు ఉంటారు. ఇలా





మొత్తంగా పరందోళి, అంతాపూర్ గ్రామా ల్లో పాలకులకు డబుల్ ధమాకా అన్న మాట. తెలంగాణలో కాకుంటే మహారాష్ట్ర నుండి సర్పంచ్ కావచ్చు. మహారాష్ట్ర కాకుంటే తెలంగాణ నుండి కావచ్చు. ఇలా ఒకే పంచాయతీకి ఇద్దరు సర్పం చులు ఒడటం ఆశ్చర్యకరమే కాదు పాలనా పర ంగా ఇబ్బందికరం కూడా. అందుకే ఈ రెండు పంచాయతీల విషయంలో తెలం గాణ, మహారాష్ట్ర ఓ ఏకాభిప్రాయానికి రావాలని ప్రజలు కోరుతున్నారు. పరం దోళి, అంతాపూర్ పంచాయతీలు మొదట ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కు చెందినవే. కానీ 1987 లో వీటిని మహారాష్ట్ర ప్రభుత్వం తమ భూభాగంగా పేర్కొంది. దీంతో వివాదం మొదల య్యింది. ఇరురాష్ట్రాల ఈ పంచాయతీల పరిధిలోని గ్రామాలు తమవంటే తమవని అంటున్నాయి. కేంద్రం కలగజేసుకుని ఈ గ్రామాలు తెలంగాణకు చెందినవిగా తేల్చింది. కానీ మహారాష్ట్ర వీటిని వదులు కోడానికి సిద్ధంగా లేదు. సుప్రీంకోర్టుకు వెళ్లిమరీ న్యాయపోరాటం చేస్తోంది. ఇప్పటికీ ఈ కేసు కొనసాగుతూనే ఉంది.

### పక్కపక్క ఇళ్లే ఐనా ఒకటి గౌస్ పల్లి, ఇంకోటి కటాక్షపూర్ పరిధిలోకి?

ములుగు జిల్లాలోని మహ్మద్ గౌస్ పల్లి, హన్మ కొండ జిల్లాలోని కటాక్ష పూర్ గ్రామప ంచాయతీలే వేరువేరు. కానీ రెండు గ్రామాలు కలిసే ఉంటా యి. పక్కపక్క ఇళ్లే అయినా ఒకటి గౌస్ పల్లి, ఇంకోటి కటాక్షపూర్ పరిధిలోకి వస్తుంది. కొ న్నిసార్లు ఓ పంచా యతీ ఓటర్లు మరో పంచాయ తీలోకి చేరతారు. తాజా గా పంచా యతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఈ రెండు గ్రామ పంచాయి తీల్లోని ఓటర్లలో కన్ఫ్యూజన్ మొద లయ్యింది. తమ ఓటు ఎక్కడుం దోనని.

### జిల్లాలు వేరు,పంచాయితీలు వేరు గ్రామస్థులు మాత్రం ఒక్కటే.

జిల్లాలు వేరు, పంచాయితీలు వేరు కానీ గ్రామస్థులు మాత్రం ఒక్కటే. ఇలా జిల్లాల సరిహద్దులోని గౌస్ పల్లి, కటాక్షపూర్ పంచాయతీ ఎన్నికల వేళ వార్తల్లో నిలి చాయి. అధికారులు వెంటనే స్పందించి ఏ పంచాయతీ పరిధిలో ఓటేయాలో క్లారిటీ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# బాబోయ్ ఆటో డ్రైవర్లు, డెలివరీ బాయ్స్ తోనే మధ్యవర్తిత్వం

**వీళ్లనే మనీమ్యూల్స్‌ను వెతికి పట్టుకునే దళారులుగా ఉపయోగం**
**ఆటో ప్రయాణంతో పరిచయం చేసు కోవటం.అందిన కాడికి దోచుకోవటం**
**అమాయకులకు ఎర, బ్యాంకు ఖాతాలతో రూ.కోట్లు కొల్లగొట్టడం**
**వివిధ రకాలైన సైబర్ నేరాలు చేసే ఉత్తరాది ముఠాల మోసం**
**చిలకలగూడలో ఆధారం.గుట్టురట్టు చేసినఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్**
**ఎనిమిది మంది అరెస్ట్, పరారీలో మరో ముగ్గురు నిందితులు**

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

వివిధ రకాలైన సైబర్ నేరాలు చేసే ఉత్తరాది ముఠాలు నగరంలో ఉన్న ఆటో డ్రైవర్లు, డెలివరీ బాయ్స్‌ను దళారులుగా మార్చుకుంటున్నాయి.అమాయకులకు ఎర బ్యాంకు ఖాతాలతో రూ.కోట్లు కొల్లగొట్ట డం వీరి ద్వారా అమాయకులకు ఎర వేసి బ్యాంకు ఖాతాలు తెరిపిస్తున్న నేపథ్యం. సహకరించిన వారికి నామమాత్రపు మొత్తం చెల్లిస్తూ ఆ ఖాతాలను వినియో గించి రూ.కోట్లు కొల్లగొడుతున్నాయి. ఇలా ంటి ఓ ముఠాకు చెందిన ఎనిమిది మంది నిందితులను ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, సైబర్ క్రైమ్ పోలీసులు సంయుక్తంగా పట్టుకు న్నారు. అదనపు సీపీ (నేరాలు) శ్రీనివా సులు డీసీపీ,అదనపు డీసీపీలు వి.అర వింద్ బాబు, అందె శ్రీనివాసరావులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

### ఆటోప్రయాణంతో పరిచయంచేసు కోవటం.అందినకాడికిదోచుకోవటం

బోడుప్పల్‌కు చెందిన పూజారి జంగయ్య వృత్తిరీత్యా ఆటోడ్రైవర్. చిలకలగూడ, సికింద్రాబాద్ సహా వివిధ ప్రాంతాల్లో ఆటో నడుపుతూ ఉంటాడు. రాజస్థాన్‌కు చెందిన కన్నయ్య 2023 అక్టోబర్‌లో హైదరాబాద్ వచ్చినప్పుడు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద జంగయ్య ఆటో ఎక్కాడు. బేగంపేట వరకు ప్రయాణించే క్రమంలో జంగయ్య ఆర్థిక స్థితిగతుల్ని ఆరా తీశాడు. తాను ఆటో డ్రైవర్‌గా రోజుకు రూ.500 నుంచి 600 వరకు సంపాదిస్తానని అతడు చెప్ప డంతో జాలి చూపించాడు. తాము గేమింగ్ యాప్స్ లావాదేవీలు చేస్తుంటా మని, దీనికోసం బ్యాంకు ఖాతాలు అవసరం అవుతాయని కన్నయ్య చెప్పాడు. ఓ ఖాతా తెరిచి ఇస్తే రూ.10 వేల చొప్పున చెల్లి స్తామని చెప్పడంతో జంగయ్య అంగీకరిం చాడు. దీంతో ఇద్దరూ ఫోన్ నెంబర్లు ఇచ్చిపుచ్చుకున్నారు.

### కుటుంబంతో మొదలెట్టి ఏజెంట్ల వరకు కొనసాగింపు

దాదాపు నెల రోజుల తర్వాత మరోసారి కన్నయ్య నగరానికి రావడంతో ఇద్దరూ ప్యారడైజ్ వద్ద కలుసుకున్నారు. ఆసమ యంలో ఓ ప్రీ యాక్టివేటెడ్ సిమ్ కార్డు ఇచ్చిన అతగాడు ఆ నెంబర్ ఆధారంగా బ్యాంకుఖాతాతెరిచి ఇవ్వాలన్నాడు. అందు కుగాను జంగయ్యకు రూ.10 వేలు ఇచ్చిన కన్నయ్య ఖాతాకు సంబంధించిన వివరాలు తీసుకున్నాడు.ఆపై జంగయ్య ఇదే పంథాలో తన భార్య,తల్లి, బంధువులు, స్నేహితుల పేర్లతో ఫెడరల్ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, ఉత్కర్ష్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, మహావీర్ బ్యాంక్, తమి ళనాడు మర్కంటైల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్‌ల్లో ఖాతాలు తెరిచి కన్నయ్యకు ఇచ్చి డబ్బు తీసుకున్నాడు. కొన్నాళ్లకు ఈ దందాను వ్యవస్థీకృతంగా



చేయాలని నిర్ణయించుకున్న జంగయ్య తన బంధువైన బోడుప్పల్ వాసి గురుదాస్ సునీల్ కుమార్‌తో కలిసి మరికొందరు అమాయకులను మనీ మ్యూల్స్‌గా మార్చి ఖాతాలు తెరిచాడు.

### చిలకలగూడలో ఆధారం.గుట్టురట్టు చేసినఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్

తాను అందిస్తున్న బ్యాంక్ ఖాతాలను కన్న య్య రాజస్థాన్‌కే చెందిన పూనమ్, రమేష్ లకు ఇస్తున్నాడని జంగయ్య తెలుసు కున్నాడు. దీంతో అతడిని పక్కన పెట్టి తానే ఆ ఇద్దరికీ టచ్‌లోకి వెళ్లాడు. ఆపై కొరియర్ డెలివరీ బాయ్ పర్లపల్లి నిఖిల్, ఆటోడ్రైవర్ గంటి మణిదీప్‌లతో ముఠా ఏర్పాటు చేశాడు. వీరంతా కలిసి ఆయా ప్రాంతాల్లో ఉన్న చిరుద్యోగులు, నిరుద్యో గులకు ఎర వేసి వారితో బ్యాంకు ఖాతాలు తెరిపించారు. కొన్నాళ్లకు జంగయ్య నుంచి వేరుపడిన నిఖిల్, మణిదీప్ సొంతంగా హార్డ్‌వేర్ టెక్నీషియన్ బొల్లు బాలు, కొరి యర్ డెలివరీ బాయ్ పోలాస్ ప్రవీణ్‌లతో జట్టు కట్టి దందా కొనసాగించారు. వీరికి కరూర్ వైశ్యా బ్యాంక్‌లో బిజినెస్ డెవ లప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేసిన బిలావత్ బాలాజీ నాయక్ సహకరించాడు. సూత్రధారుల నుంచి ఒక్కో ఖాతాకు రూ.10 వేలు తీసుకునే వీరు బ్యాంకు ఖాతా తెరవడానికి తమ ఆధార్, పాన్‌కా ర్డులు ఇచ్చే వారికి రూ.6 వేలు చొప్పున చెల్లిస్తున్నారు. ఇలా మొత్తం 127 బ్యాంక్ ఖాతాలు తెరిచి సూత్రధారులకు అందిం చారు.

### చిలకలగూడలో ఆధారం.గుట్టురట్టు చేసినఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్

జంగయ్య కొన్నాళ్ల క్రితం చిలకలగూడకు చెందిన ఓ వ్యక్తిని సంప్రదించి బ్యాంకు ఖాతా తెరిచి ఇస్తే రూ.7 వేలు ఇస్తానని చెప్పాడు. ఇతడి ద్వారా విషయం ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్‌కు చేరింది. దీంతో ఇన్‌స్పె క్టర్ చంద్రశేఖర్ నేతృత్వంలో ఎస్సై లు పి.నాగరాజు,అనంతాచారి, ఎస్. కరు ణాకర్‌రెడ్డిలతో కూడిన బృందం రంగ ంలోకి దిగింది. లోతుగా ఆరా తీసి ఎనిమిది మంది నిందితులను పట్టుకుంది. వీరు ఇచ్చిన బ్యాంకు ఖాతాల్లో బాధితులకు సంబంధించిన రూ.24.10 కోట్లు డిపాజిట్ కాగా సూత్రధారులు రూ.23.99 కోట్లు డ్రా చేసుకున్నారు. వీటికి సంబం ధించి రాచకొండ, రాజేంద్రనగర్‌లతో పాటు కర్ణాటక, రాజస్థాన్‌ల్లో ఆరు కేసులు నమోదై ఉన్నాయి. మరో 21 పిటిషన్లు సైబర్ పోర్టల్‌లో ఉన్నాయి. వీరు అంది ంచిన మ్యూల్ ఖాతాల ద్వారా మరిన్ని నేరాలు జరిగి ఉంటాయని అనుమానిస్తున్న పోలీసులు ఆ కోణంలో దర్యాప్తు చేస్తు న్నారు. తదుపరి చర్యల నిమిత్తం నిందితులను సిటీ సైబర్ క్రైమ్ ఠాణాకు అప్పగించారు.

# వీధి కుక్కల అల్లకల్లోలం!

.జిలుగుల గ్రామంలో విషాదం
ఒక్కరాత్రిలో 25 గొర్రెల మృతి
.రైతు కుటుంబం జీవనోపాధికి ఛిద్రమ్
.రూపాయలు 2.5 లక్షల భారీ నష్టం .అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఘోర ఆగ్రహం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

**నవంబర్ 26:**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో బుధవారం తెల్లవారు జామున చోటుచేసుకున్న ఘోర సంఘటన గ్రామాన్ని వేదనలో ముంచేసింది గ్రామానికి చెందిన ముష్కే కుమారస్వామి తండ్రి ముష్కే ఓదెలు వయసు 50 కు చెందిన గొర్రెల మందపై వీధి కుక్కలు గుంపులుగా దాడి చేసి భయంకర హింస సృష్టించాయి ఒక్కసారిగా మందలోకి చొరబడ్డ కుక్కలు గొర్రెల గొంతులను కొరికి ఒక్క దెబ్బకు 25 గొర్రెలను క్రూరంగా చంపేశాయి సంఘటన స్థలాన్ని పరిశీలించిన గ్రామస్తులు చూసిన దృశ్యం హృదయాన్ని పలుచగా చేసిందని పేర్కొన్నారు ఈ ఘటనతో ఓదెలు కుటుంబం తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయింది ఇదే మా కుటుంబాన్ని నడిపించే ఆధారం ఒక్కసారిగా అంతమైంది అని ఓదెలు కన్నీరుమున్నీరయ్యారు గొర్రెల మరణంతో కుటుంబానికి సుమారు రూ. 2,50,000ల భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు గ్రామంలో వీధి కుక్కల సమస్య చాలా కాలంగా ఉండి పోతున్నప్పటికీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఎన్నిసార్లు ఫిర్యాదు చేశాం మీడియా వరుసగా వార్తలు ఇచ్చింది అయినా ఒక్క అధికారి కూడా కాలు కదపలేదు అని గ్రామస్తులు మండిపడ్డారు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో అధికారుల వైఖరి పూర్తిగా లెక్క చేయకపోవడమే ఈ దుస్థితికి కారణమని ప్రజలు మండిపడుతున్నారు ప్రజా ప్రభుత్వమంటారు కానీ ప్రజల ప్రాణాలు పశు



సంపద జీవనాధారం విలువలేనట్టే వ్యవహరిస్తున్నారు మా సమస్యలు ఎవరికీ వినిపించడం లేదు అని ప్రజలు వేదనతో పేర్కొన్నారు గ్రామంలో వీధి కుక్కలు పలువురిని కరచి ఆసుపత్రిపాలయ్యే సంఘటనలు కూడా తరచూ జరుగుతున్నాయని గ్రామస్థులు తెలిపారు పరిస్థితి రోజు రోజుకు ప్రమాదకరంగా మారుతోందని పేర్కొన్నారు బాధిత కుటుంబానికి తక్షణ నష్టపరిహారం అందించాలని గ్రామంలో వీధి కుక్కల నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఈ ఘటనపై గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున చేరి బాధిత కుటుంబానికి ఓదార్పు తెలిపారు.

# ఏకగ్రీవ పంచాయతీలకు రూ.10 లక్షల నిధులు

.బీజేపీ మాట ఇస్తే పని చేస్తుంది
గంగాడి మోహన్ రెడ్డి
.కాంగ్రెస్ బీఆర్ఎస్ వాగ్దానాలు కాగితాల పైకే
.అభివృద్ధి చేయగలిగేది కేంద్ర ప్రభుత్వం మాత్రమే

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

**నవంబర్ 26**

గ్రామ పంచాయతీల అసలైన అభివృద్ధి బీజేపీ ద్వారానే సాధ్యమని బీజేపీ మద్దతు అభ్యర్థులను సర్పంచులుగా ఏకగ్రీవం చేస్తే ప్రతి పంచాయతీకి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రత్యేక చొరవతో రూ. 10 లక్షల నిధులు అందజేస్తామని సిద్ధిపేట జిల్లా మాజీ అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి స్పష్టం చేశారు ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేదని కాంగ్రెస్ కూడా ఇలాంటి నమ్మకద్రోహమే చేసిందని తీవ్రస్థాయిలో విమర్శించారు ప్రజలు మాటలు వినే రోజులు పోయాయి పని చూసే రోజులు వచ్చాయి కేంద్రం ఇస్తున్న నిధులు గ్రామాలకు చేరాలంటే బీజేపీ మద్దతు అభ్యర్థులే మార్గం అని మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ బండి సంజయ్ రూ. 5 కోట్లతో ఆసుపత్రులకు ఆధునిక పరికరాలు అందించడం పేద విద్యార్థుల ఎగ్జామ్ ఫీజులు భరించడం సైకిళ్లు పంపిణీ చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర నిధుల వల్లే సాధ్యమయ్యాయని వివరించారు సీఎస్ఆర్ నిధులను కోట్లాదిగా తెచ్చి విద్య వైద్య రంగాల అభివృద్ధికి వినియోగించిన విషయాన్ని గుర్తు చేశారు బీజేపీని



ఏకగ్రీవం చేయడం అంటే అభివృద్ధిని ఏకగ్రీవం చేయడం బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రతి పంచాయతీలో నిజమైన మార్పు కనిపిస్తుంది అని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, ఎర్రగోళ్ల శ్రీనివాస్ యాదవ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ కుడితాడి చిరంజీవి సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య ముష్కే వెంకటేష్ ఆడెపు శ్రీవర్ధన్ పల్లెపాటి మధుకర్ చదిరం వెంకటేష్ మాజీ సర్పంచులు బూర్గుల రామారావు కుడితాడు రాజు సామల సురేష్ రెడ్డి పోలు కోటేశ్వర్ రావుల సంపత్ రంజిత్ కుమార్ నాంపల్లి అశోక్ అల్లి కుమార్ పోగుల ప్రశాంత్ మద్దబోయిన అనిల్ మద్దతు తిరుపతి సాంబ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సనుగుల ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు విద్యార్థులు జాతీయ పతాకాన్ని చేతభూని అంబేద్కర్ చిత్ర పటానికి పూళమాలలు వేసి జై భారత రాజ్యాంగ అంటూ నినాదాలు చేషారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య స్పూర్తికి ప్రతీకగా నిలిచిన భారత రాజ్యాంగం స్వీకరించిన రోజైన నవంబర్ 26 ను ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవంగా దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నాము 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించగా అది 1950 జనవరి 26న అమలులోకి వచ్చింది ఈ చారిత్రాత్మక రోజును స్మరించుకునేందుకు 2015లో భారత ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందని ఈ సందర్భంలో రాజ్యాంగ ప్రధాన రచయిత డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలను దేశం కృతజ్ఞతతో స్మరిస్తోందని ఆయన దూరదృష్టి, సామాజిక సమానత్వం పట్ల నిబద్ధత ప్రజాస్వామ్య విలువలపై అచంచల విశ్వాసం భారత రాజ్యాంగ నిర్మాణా నికి పునాది అయ్యాయి రాజ్యాంగం మన దేశంలోని ప్రతి పౌరుడికి మూల హక్కులు, బాధ్యతలు, అలాగే సామాజిక న్యాయం




స్వేచ్ఛ సమానత్వం వంటి విలువలను అందిస్తుందని రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పౌరులందరూ రాజ్యాంగ స్పూర్తిని నిలబెట్టేందుకు, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా కట్టుబడి ఉండాలని పిల్లలకు వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ కోరెపు శ్రీనివాస్ న్యాతరి నాగమణి యాస నవ్య ఎగోళం మాదవి విద్యార్థులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ధాన్యాన్ని పరిశీలించి తేమశాతాన్ని తనిఖీ చేశారు. ఈరోజు ఎంత దాన్యం తూకాలు వేశారని, ఎంత ధాన్యాన్ని మిల్లులకు తరలించారని కలెక్టర్ నిర్వాహకులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఆరబోసిన ధాన్యం ఎన్ని క్వింటాలు ఉంటుందని, అక్కడే సంచుల్లో నింపి ఉన్న దాన్యం కాంటా అయిందా అని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో పారదర్శకతను కచ్చితంగా పాటించాలని తెలిపారు. ధాన్యం రవాణాను వేగవంతం చేసి నిల్వ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, పిఏసిఎస్ చైర్మన్ సంపత్ రావు, రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో బాబు, ఏఈఓ ప్రశాంత్, తదితరులతోపాటు రైతులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డిలో దారుణం

భర్తను దిండుతో ఊపిరి ఆపేశిన భార్య!

కుటుంబ కలహాలు, వేధింపులే హత్యకు కారణంబీ నిందితురాలు మీనా అరెస్ట్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

ఎల్లారెడ్డి మండలం, బాలాజీనగర్ తండాలో కుటుంబ కలహాల కారణంగా భార్య తన భర్తను దారుణంగా హత్య చేసిన సంఘటన సంచలనం సృష్టించింది. భర్త వేధింపులు, నిరంతర అనుమానాలు తట్టుకోలేక ఈ దారుణానికి పాల్పడినట్లు నిందితురాలు అంగీకరించింది.

**సంఘటన వివరాలు:**

బాలాజీనగర్ తండా నివాసి రత్నవత్ తుకారాం (36) తన భార్య మీనాను తరచూ అనుమానిస్తూ, వేధించేవాడు. ఈ విషయమై గతంలో పెద్దల సమక్షంలో పంచాయితీ కూడా జరిగింది. 25-11-2025 రాత్రి భోజనం అనంతరం కుటుంబ సభ్యులు నిద్రలోకి వెళ్లగా, 26-11-2025 తెల్లవారు జామున సుమారు 3 గంటల ప్రాంతంలో మీనా, నిద్రలో ఉన్న తన భర్త తుకారాంను దిండుతో శ్వాస ఆడనివ్వకుండా చేసి హత్య చేసింది. తుకారాం నిద్రలేవడం లేదంటూ మీనా, మృతుడి అన్నయ్య శ్రీ రత్నవత్ హర్స్యాకు (55) తెలపగా, ఆయన వెళ్లి పరిశీలించి, అనుమానాస్పద స్థితిలో తుకారాం మృతిచెందినట్లు గుర్తించారు. ఆయన ప్రశ్నించగా, భర్త వేధింపులు తాళలేక తానే ఈ హత్య చేసినట్లు మీనా అంగీకరించింది. కేసు నమోదు:ఫిర్యాదుదారు హర్స్యా ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డి పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపారు. నిందితురాలు మీనాను పోలీసులు అదుపులోకి తీసుకుని, తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.



## శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని శుభాష్ నగర్ డివిజన్, అపురూప కాలనీలోని జనాప్రియ అపార్ట్మెంట్ లో శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం అయ్యప్ప స్వాములు కూన శ్రీశైలం గౌడ్ గారిని ఆశీర్వదించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.



# వరి కొయ్యలు కాల్చవద్దు

**నీలగిరి వార్త వైరా:/26. 11.2025**

బుధవారం నాడు వైరా డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు తుమ్మల పల్లి కరుణాశ్రీ మేడం వైరా మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజు ఖాన్, వైరా మండలంలోని నారపనేని పల్లి గ్రామాన్ని సందర్శించడం జరిగింది. క్షేత్రస్థాయిలో వరి కోయ్యలు కాల్చే రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా వరి కొయ్యలు కాల్చడం వలన కలిగే నష్టాలు తెలియజేశారు. వరి కొయ్యలు కాల్చడం వల్ల భూమిలో గల సూక్ష్మజీవులు చనిపోయి కార్బనాశాతం పెంచే ప్రక్రియ తగ్గిపోయి నేల గడిచా చారి పోతుంది. దీనివలన పర్యావరణం కాలుష్యం జరుగుతుంది. వరి కోయ్యలు కాల్చకుండా ప్రత్యానమయంగా నేలలోని 2/3 రోజులలో నీటిలో నానబెట్టి ( సింగిల్ సూపర్ పాస్ఫేట్స్) నేలలో కాలియా దున్నడం వాల్లన్న తర్వాత పంటకు పచ్చి రొట్టె ఎరువుగా ఉపయోగపడుతుంది. మరియు నేలలో కర్బనా శాతాన్ని పెంచుతుంది. దీనిలో భాగంగా విత్తన మొక్కజొన్న సాగు చేసే రైతులను కూడా అగ్రిమెంట్ లేకుండా సాగు చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కరుణ శ్రీ మయాన మంజు ఖాన్, , కీర్తి రైతులు గారపాటి గోపాలరావు వల్లభనేని శ్రీనివాస్ , గాంధీ, వెంకటపతి రాజు, రంజిత్, రవి, సీత రాములు తదితరులు పాల్గొన్నారు.



# శానిటేషన్ రూట్ ఆప్టిమైజేషన్ ను పరిశీలించిన కమిషనర్

ఐసిసిసి లో క్షేత్ర స్థాయిలో పరిశీలన

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బల్దియా ప్రధాన కార్యాలయం లోగల ఐసిసిసి లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ క్షేత్ర స్థాయి లో సందర్శించి శానిటేషన్ రూట్ ఆప్టిమైజేషన్ ను పరిశీలించి చెత్త తరలింపు వాహనాల స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని వాహనాలు చెత్త తరలింపు.చేస్తున్నాయి? ఎన్ని వాహనాలు మరమత్తులకు వెళ్ళాయి ? వంటి అంశాలను ఆపరేటర్ లను అడిగి తెలుసుకున్నారు. వాహనానికి కేటాయించిన రూట్ మ్యాప్ ల వారిగా చెత్త సేకరణ కొనసాగుతుందా? తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ ఐ సి సి సి ఇంచార్జి తేజస్వి ఐ టి మేనేజర్ రమేష్ డిజిటల్ ఇంజనీర్ నవ్య ఐ సి సి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆస్ట్రేలియా పార్లమెంట్ లో బురఖా వివాదం

నిబంధనలపై మహిళా సెనేటర్ వినూత్న నిరసన

**న్యూఢిల్లీ,నవంబర్26 నీలగిరి వార్త**

ఆస్ట్రేలియా పార్లమెంట్ లో బురఖాపై వివాదం నెలకొంది. దేశంలో బురఖాను నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఓ మహిళా సెనేటర్ బురఖా ధరించి పార్లమెంట్ కు హాజరుకావడంపై తోటి సభ్యులు అభ్యంతరం తెలిపారు. బురఖాను నిషేధించాలన్న ఆమె ప్రతిపాదనను తిరస్కరించారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన స్పీకర్.. సదరు సెనేటర్ ను మూడు నెలల పాటు సస్పెండ్ చేశారు. ఆస్ట్రేలియాలో బురఖాను, ముఖాన్ని పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ సెనేటర్ పౌలిన్ హాన్ సన్ (71) పార్లమెంట్ లో ఓ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ బిల్లుపై చర్చకు కూడా తోటి సెనేటర్లు అంగీకరించకపోవడంపై మండిపడ్డ హాన్ సన్.. దీనికి నిరసనగా తల నుంచి పాదం వరకు కప్పి ఉంచే బురఖా ధరించి పార్లమెంట్ కు వచ్చారు. అయితే, బురఖాలో సమావేశాలకు హాజరుకావడం పార్లమెంట్ తో పాటు తోటి సెనేటర్లను అవమానించడమేనని, హాన్ సన్ తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని మిగతా సెనేటర్లు విమర్శించారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా

**నీలగిరి వార్త ప్రతినిధి మల్కాజ్గిరి**

నేరేడ్మెట్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో ఎస్ సి ఆర్ పి సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పిఎస్ శ్రీనివాస్. ఈ గణేష్. రాకేష్. తదితరులు పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు.



## బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

### షాపూర్ నగర్ లో ఏఐటియుసి సిఐటియు ఐ.ఎఫ్. టి. యు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం షాపూర్ నగర్ లో ఏఐటియుసి సిఐటియు ఐ.ఎఫ్. టి. యు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.కేంద్ర కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త ఆందోళనలలో భాగంగా జీడిమెట్ల పారిశ్నామిక ప్రాంతం షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా వామపక్ష కార్మిక సంఘాల ఏఐటియుసి సిఐటియు ఐఎఫ్టియు సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భావపక్ష కార్మిక సంఘాల నాయకులు ఉమా మహేష్ కీలుకానీ లక్ష్మణ్ అనురాధ మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంతో పాటు అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను, హక్కులను హరించేందుకు దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్నదని చెప్పారు. తమ లాభాలకు ఆటంకంగా ఉన్న కార్మిక చట్టాలను తక్షణం మార్చాలంటూ మోడీ మెడపై కార్పొరేట్లు కత్తి పెట్టారనీ, అందుకే ఎన్నో పోరాటాల ఫలితంగా సంభవించిన చట్టాలను లేకుండా చేస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కేంద్రం తీసుకొచ్చిందని తెలిపారు. ఇది అప్రజాస్వామిక చర్య అని చెప్పారు. ప్రజా, కార్మిక వ్యతిరేకమైన ఈ చర్యను మీడియా పట్టించుకోకపోవటం విచారకరమన్నారు. క్యాజువల్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి, నియామకాలపై నిషేధాన్ని వెంటనే ఎత్తేయాలని అన్నారుకేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ప్రభుత్వ రంగం సంస్థలలో ఖాళీగా ఉన్న 65 లక్షల పోస్టులను భర్తీ చేయాలనీ, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలనీ, రిజర్వేషన్లను కాపాడటానికి ప్రయివేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలకు సామాజిక రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా అధ్యక్షులు స్వామి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం ఐఎఫ్టియు జిల్లా నాయకురాలు పద్మ మరియు అంజయ్య శ్రీను కనకయ్య నరసింహారెడ్డి మల్లయ్య కరుణాకర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## ఆర్థిక సాయం అందజేసిన

### గొప్ప మనసున్న మహాలక్ష్మి శారద మల్లాడి

**హయత్ నీలగిరి వార్త (నవంబర్ 25): :**



ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ద్వారకమై నగర్ కాలనీ, సాయిబాబా గుడి దగ్గర వనస్థలిపురం పురంలో నివసించే పులిశెరు మౌనిక కులం (ఎరుకుల) పది రోజుల క్రితం ఆమె భర్త అతి చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించడం జరిగింది. ఇప్పుడు అమె 9" నెలల నిండు గర్బిణి ,ఆమె కు డాక్టర్ ఈ నెలలోనే డెలివరీ టైం ఇచ్చారు. భర్తను కోల్పోయి నిండు దుఃఖములో ఉన్న చాలా నిరుపేద పేదరికం లో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న హైమా రామ్ మల్లాడి ట్రస్ట్ చైర్ పర్సన్ శారద మల్లాడి మంచి మనసున్న మహాలక్ష్మి బుధవారం తన వంతు ఆర్థిక సాయం అందించారు..ఎవరైనా మనసున్న దాతలు ఆర్థికంగా సహాయం ఏదన్నా ట్రస్ట్ నుండి ఆర్థికంగా సహాయం చేయగలిగితే ఈ నెంబర్ 6305309759 కు మీ సహాయం పంపించండి.. లేదా నేరుగ నైన వచ్చి సహాయం అందించ గలరని కోరుతున్నారు.



## లిశ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12 వ డివిజన్, బాలాజీ హిల్స్ కాలనీ, ఇందిరమ్మ ఫేజ్ 2 లోని శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో జరగబోయే శ్రీ లలిత త్రిపుర సుందరీ సమేత మహా మృత్యుంజయేశ్వర (మరకత లింగం) సహిత నందీశ్వర, సుబ్రహ్మణ్యస్వామి, ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠా మహెూత్సవంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, నర్సారెడ్డి వీరారెడ్డి, ఆలయ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి, జూలకంటి లక్ష్మారెడ్డి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## శివ లింగ ప్రతిష్ఠాపన మహెూత్సవంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

### ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్:

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేస్-2 లో వైభవంగా శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ లలితా త్రిపుర సుందరి సమేత మహా మృత్యుంజయేశ్వర(మరకత లింగం) సహిత నందీశ్వర, సుబ్రహ్మణ్య స్వామి శిఖర ప్రతిష్ఠా మహెూత్సవం వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఈ మహెూత్సవంలో భాగంగా జరిగిన శివ లింగం ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు,ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 8వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల మధుసూదన్ గార్లు పాల్గొని, నూతనంగా ప్రతిష్ఠించినశివ లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ... ఈ దేవాలయం భక్తులందరికీ ఆశీస్సులు అందించి, నిజాంపేట్ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## తాండూరు డిఎస్పీని సన్మానించిన అంబెడ్కర్ సంఘ జిల్లా కన్వీనర్ బీజే వెంకటేష్

**తాండూరు,నవంబర్26 నీలగిరివార్త:**

తాండూరు డిఎస్పిని అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కన్వీనర్ బి జే వెంకటేష్ సన్మానించారు. బుధవారం తాండూర్ డిఎస్పి కార్యాలయంలో డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్ఛంతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ ప్రజా సంఘంలో ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. తాండూర్ డివిజన్లో నేరాల నియంత్రణకు తన వంతుగా కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాంబినా , సీనియర్ జర్నలిస్టు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




డిఎస్పీ ని సన్మానం చేస్తున్న అంబేద్కర్ సంఘ కన్వీనర్

## రియల్ ఎస్టేట్ ఆఫీసు ను ప్రారంభించిన

### చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



నవాబుపేట్ మండలంనవాబ్ పేట మండలం మైథాప్ ఖాన్ గూడ వద్ద వెంకటేష్ వారి వి ఏ ఎస్ రియల్ ఎస్టేట్ ఆఫీసు ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ శంకర్ పల్లి మండలం అంతప్పగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్మూలమాడ గ్రామంలోని యాదయ్య వారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు .....ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ , శంకర్ పల్లి మండల అధ్యక్షులు సేవాదళ్ పెంటయ్య , బాబీ , అవినాష్ , జైపాల్ రెడ్డి , దశరథ్, చిన్న , కిస్తయ్య ,మొగులయ్య , నర్సింలు , సురేష్, వసంతరావు మహి పాల్ , ఏజాజ్ , శైలు , మహేష్, కుమార్ , శ్రీశైలం తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....

## నేటి తరానికి దీక్షా దివాస్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మ లోని తెలంగాణ భవన్ లో ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమ విజయవంతంపై జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు , మర్రి రాజశేఖర్ రెడ్డి బండారి లక్ష్మారెడ్డి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై దీక్షా దివాస్ కార్యక్రమ నిర్వహణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షత తొలగాలంటే కేవలం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే మార్గమని గుర్తించి తెలంగాణ రాష్ట్ర సాధనకై బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ గారు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన 29, నవంబర్ 2009 రోజు “దీక్షా దివాస్” అని అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న “దీక్షా దివాస్” ప్రాముఖ్యతను నాయకులు, కార్యకర్తలు నేటి తరానికి తెలియజేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది ఎవరి బిక్షో కాదని, అమరవీరుల త్యాగం, కేసీఆర్ గారి మొక్కవోని దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారమైందన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మరియు జీహెచ్ఎంసీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ లను ప్రారంభించిన

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్‌లి లబ్ధిదారులు 126 డివిజన్ జగద్గిరిగుట్ట వాసులు ఉమ గారు ఏర్పాటు చేసుకున్న క్యాంటీన్ ను ప్రారంభించిన గాజులరామారం సర్కిల్ కమీషనర్ మల్ల రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ .... లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు తమ సొంత వ్యాపారాలను ప్రారంభించి, ఆర్థికంగా స్వతంత్రంగా మారేలా ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య లక్ష్యం, మహిళల సాధికారత మరియు ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం, స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక పథకాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఒకటి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సోమన్నా గారి శ్రీధర్ రెడ్డి, గణేష్, రవీందర్, శ్రీనివాస్ చారి , కయ్యుమ్, రాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోడంగల్ ఎన్నికల విధుల కేటాయింపులో అవకతవకలుసరి చేయాలి

### మండల అధ్యక్షులు గౌరవం గోపాల్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బొమ్మరాస్ పెట్: స్థానిక సంస్థల (సర్పంచుల) ఎన్నికల్లో భాగంగా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొమ్రాస్పేట్ మండల ఉపాధ్యాయులకు వీధుల కేటాయింపులో అవకతవకలు జరిగాయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్ ఆరోపించారు. ఈ ఎన్నికల విధుల కేటాయింపులో అనుభవం కలిగిన సీనియర్లను పక్కకు పెట్టి, ఈ మధ్యనే విధుల్లో కొత్తగా నియామకమైనటువంటి ఉపాధ్యాయులను ఎన్నికల నిర్వహణలో ఏమాత్రం అనుభవం లేని వాళ్ళని తీసుకున్నారు. అంతే కాకుండా ఒకే పాఠశాల నుంచి 11మంది ఉపాధ్యాయులని ఒకే విడత ఎన్నికల్లో స్టేజ్ వన్ ఎన్నికల విధుల్లో తీసుకోవడం జరిగింది. ఈ ప్రభావం విద్యార్థుల చదువుల పైన కూడా ఉంటుందని తెలియజేశారు. కాబట్టి మండలంలోని అన్ని పాఠశాలల్లో అనుభవం కలిగిన ఉపాధ్యాయులని తీసుకుంటే ఇటు విద్యార్థులకు నష్టం జరగకుండా, అటు అనుభవం కలిగిన ఉపాధ్యాయులకు న్యాయం చేసినట్లు అవుతుందని, ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల అధికారి ఎంపీడీవో వెంకన్న గౌడ్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లేష్, శివరాజ్ పాల్గొన్నారు.



## వివాహ వేడుకలలో పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, టీమ్ సభ్యులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

బుధవారం రోజు పెళ్లి రిసెప్షన్ జరుపుకుంటున్న వరుడు అభిజిత్, చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి వీణ ల పెళ్లి రిసెప్షన్ విజయవాడ ఇన్నోటెల్ లో జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , టీం సభ్యులు హాజరై వధూ వరులను ఆశీర్వదించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మియాపూర్ 108 డివిజన్ నుండి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , భాష, ఎం ఆర్ కె చౌదరి , వినోద్ చౌదరి, రావెళ్ల శ్రీను చౌదరి, సుదులగుంట్ల ప్రసాద్, శ్రీకాంత్, పెద్దబాబు, రాజేష్, తులసి, నరేష్ (నాని), మధుసూదన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, రాజేష్, రవి లు కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# ప్రజా పాలన పేరుకే... నియంతృత్వ ధోరణిలో రేవంత్ పాలన సాగుతుంది

## బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

ఎటువంటి ప్రజాభిప్రాయం లేకుండా శివారు మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో కలుపుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై నగరంలోని తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శకత్వంలో నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సారధ్యంలో మోస్ట్ లివబుల్ సిటీగా ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందుకొని శరవేగంగా అభివృద్ధి చెందిన హైదరాబాద్ నగరం కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక వెనుకబడిందని అన్నారు. ప్రభుత్వము హైదరాబాద్ నగరాన్ని తమ ఖజానా నింపే బంగారు బాతుగానే చూస్తున్నారు. కానీ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంలో ఎటువంటి చర్యలు చేపట్టక ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. జిహెచ్ఎంసి పరిధిని ఔటర్ రింగ్ రోడ్డు వరకు చేపడుతున్నట్లు తీసుకున్న నిర్ణయములో ప్రభుత్వ బాధ్యతారాహిత్యం, అర్థరహితమని అర్థమవుతుందనిఅన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో 2000 - 2016 ఇష్టం వచ్చినట్లు మున్సిపాలిటీలను విలీనం చేసి తప్పు చేసింది. ఇష్టం వచ్చినట్లు మున్సిపాలిటీలను ఏర్పాటుచేసి ప్రజలకు మౌలిక వసతులు కల్పించలేక ఘోరంగా విఫలమైందన్నారు. గత కాంగ్రెస్ పాలనలో 15 రోజులకు ఒకసారి మంచి మీరు సరఫరాతో ప్రజలు నానా ఇబ్బందులు పడేవారని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పెద్దలు కేసీఆర్ గారు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కంకణ బద్ధులై గోదావరి జలాలను నగరానికి తెచ్చి ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత కెసిఆర్ గారికి, కేటీఆర్ గార్ల కే దక్కుతుందిఅని అన్నారు.2016 లో మౌలిక వసతుల కల్పనలో, శాంతిభద్రతల అదుపుతో చక్కటి నగరంగా హైదరాబాద్ నగరం గుర్తింపు తెచ్చుకుందనిఅన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో చేసిన తప్పులను మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సరి చేసుకుంటూ వచ్చాం, మళ్లీ అదే తప్పు చేస్తున్నారు. మళ్లీ రానున్న మా ప్రభుత్వంలో మళ్ళీ మేమే సరి చేసుకుంటూ రావాలా...? అని ప్రశ్నించారు.శివారు మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో కలపడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, శివారు మున్సిపాలిటీల విలీనం ద్వారా అధిక పన్ను వసూలు చేపట్టి ఎలా ప్రజల నుంచి డబ్బులు దండుకోవాలా...? ఎలా ఢిల్లీకి




పంపించాలా అనే దురాలోచన తప్పితే ప్రజలకు మేలు చేస్తారన్న ఆలోచన లేదని అన్నారు.పరిపాలనా సౌలభ్యం కోసం పది కార్పొరేషన్లను, 17 మున్సిపాలిటీలను ఏర్పాటుచేసిన ఘనత బిఆర్ఎస్ కే దక్కుతుందని శివారు మున్సిపాలిటీలు హైదరాబాదులో విలీనం చేయడం పూర్తి అశాస్త్రీయం. ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ జరగలేదు. ఎమ్మెల్యేలు, ఎంపీల అభిప్రాయం తీసుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాభిప్రాయ వ్యతిరేక నిర్ణయం, ప్రజా హక్కులను కాలరాసే నిర్ణయం. వాస్తవానికి చిన్న మున్సిపాలిటీలతో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చు. శివారు మున్సి పాలిటీలను జిహెచ్ఎంసి లో కలిపితే సమస్యల పరిష్కారానికి ఎవరు కమిషనర్ తో సమస్యలపై మాట్లాడాలి...? ఎవరు మేయర్ ని కలవాలిఅని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో అధికార వికేంద్రీకరణ తోనే అభివృద్ధి సాధ్యమని పది జిల్లాల నుంచి 33 జిల్లాలను చేసినం, కొత్త మండలాలను ఏర్పాటు చేశాం. రెవెన్యూ డివిజన్లను, పోలీస్ కమిషనరేట్లను పెంచాంఅని అన్నారు. వికేంద్రీకరణను వదిలి కేంద్రీకరణ వైపుగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం తప్పు. ఈ నిర్ణయము పైరవీకారులకు, బడ వ్యాపారులకు లాభం చేకూర్చే నిర్ణయమే తప్పా పేద ప్రజలకు ఎటువంటి మేలు చేయదని. ఇప్పటికే మున్సి పాలిటీలలో శానిటేషన్ విభాగంలో సిబ్బంది చేయాల్సిన పనిని కూడా హైడ్రా చేస్తా అంటున్నారు హైడ్రా కమిషనర్. మీరు తీసుకున్న నిర్ణయం అర్థరహితం, బాధ్యతారాహిత్యం... ఇది ప్రజల పాలిట శాపంగా మారిన నిర్ణయమే తప్ప ప్రజలకు జరిగేది ఏమీ లేదు.అని అన్నారు. శివారు మున్సిపాలిటీల విలీనంపై స్టేక్ హోల్డర్, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. లేకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదు అని హెచ్చరించారు.

# జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు పాల్పడితే

## చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ఇసుక, ఎర్రమట్టి ఎర్ర రాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ . స్నేహ మెహ్రా, ఐపీఎస్ కఠిన చర్యలకు ఆదేశించారు. ఎస్పీ గారి ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు జిల్లావ్యాప్తంగా అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం మోపాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను తరలిస్తున్న వారిపై నిఘా పెంచి, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించారు. గత నాలుగు రోజులలో జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు 6 ఇసుక ట్రాక్టర్లను, 3ఎర్రమట్టి టిప్పర్ లను, ఒకటి ఎర్రరాయి లారీ ని ఒక జేసిబి తో కలిపి మొత్తం 10 వాహనాలను సీజ్ చేసి నిందితులపైనా కేసులు నమోదు చేయడం జరిగింది. అట్టి వివరాలలోకి వెళ్ళగా, ఈ విస్తృత తనిఖీలలో భాగంగా బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను, అలాగే, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరిగేట్‌పల్లి గ్రామంలో అనుమతి లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలను , ఒక జేసీబీ వాహనాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇసుక ట్రాక్టర్‌ను, యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రరాయిని తరలిస్తున్న లారీని టాస్క్ ఫోర్స్ అధికారులు అదుపులోకి తీసుకొని, సంబంధిత పోలీస్ స్టేషన్లలో బాధ్యులైన డ్రైవరుల, యజమానులపైనా చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహా మెహ్రా మాట్లాడుతూ, ఈ అక్రమ రవాణా వలన ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడమే కాక, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయని తెలియజేశారు. జిల్లా ప్రజలు ఎవరైనా ఎక్కడైనా అక్రమ తరలింపులు జరిగిన, అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే జిల్లా టాస్క్ ఫోర్స్ అధికా



రులకు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపినారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన తోటకూర వజ్రేష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన శ్రీ . తోటకూర వజ్రేష్ యాదవ్ కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్, అవిజె జేమ్స్, మాజీ జెడ్ పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గాదె వినోద్, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటి మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, రషీద్ బేగ్, బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ మైసీగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, కరణ్, ప్రకాష్ రావు, శ్రీధర్ వర్మ, నారాయణ, నరేందర్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, రామచంగేర్, నాగేశ్వర్ రెడ్డి, కుమార్ యాదవ్, పరశురామ్ గౌడ్, బాల్ రెడ్డి, ఇరుగు రాధ కృష్ణ, భారత్ గౌడ్, జలీల్ ఖాన్, సమీర్ ఖాన్, రాజు చారి, బత్తుల చిరంజీవి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి రావు, సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, పేరిక శివ, గణేష్, ఎండి జకీర్, ఎండి లయక్, సంతోష్ ముదిరాజ్, కొలన్ రాజశేఖర్ రెడ్డి, బైరి ప్రశాంత్ గౌడ్, ఎండి అంజాద్ , కొలన్ జీవన్ రెడ్డి,




చెన్నయ్య, రాంచందర్, హరియా నాయక్ , రవీందర్, రంగయ్య, నాగేంద్ర, బుచ్చి రెడ్డి, సంపంగి వెంకటేష్, రాజి రెడ్డి, వాసు, ప్రశాంత్, వేణు, సోము, ఆదిరెడ్డి, రాహుల్, బాలాజీ గౌడ్, మధు, కళ్యాణ్, సతి, పరమేశ్ నాయక్, ఇందిరా, శ్రీదేవి, కరుణ, రెహానా బేగం,లలిత, లలిత, తులసి, అచ్చమ్మ, కౌసల్య, చంద్ర కళా, సలోమి, అనిత రెడ్డి, అనిత, సుజాత పాల్గొన్నారు.

# బి కె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## ముఖ్య అతిథిగా బొంగునూరి కిషోర్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ న్యూ శివాలయ నగర్ లో ఉచిత వైద్య శిబిరాలుఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బికేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా పేద మధ్య తరగతి ప్రజలు ఉండే ప్రాంతం కాబట్టి, ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతగానో మేలు చేస్తాయని తెలియజేశారు.బి కె ఆర్లి ఫౌండేషన్ ద్వారా ప్రజల నుండి మంచి ఆదరణ లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మా బి కే ఆర్ ఫౌండేషన్ తరపున ప్రజలకు మరెన్నో సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరుష శైలం యాదవ్ నరసింహారెడ్డి ఎ ఆర్ సాదు యాదవ్ గజ జగన్ ముదిరాజ్ రచ్చ నాయక్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మౌనిష్ యాదవ్ ,డివిజన్ యూత్ అధ్యక్షులు శివ ,తేజ ,మహేష్ సందీప్ రెడ్డి, నాని ,నరేష్ ,సమీర్ ,హరీష్ హరిదాస్ వెంకన్న శ్రీనివాస్‌లి మరియు కాలనీ ప్రజలు మహిళలు పాల్గొనడం జరిగింది.



# నవజ్యోతి హైస్కూల్ 40 సంవత్సరాల రియూనియన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఐడిపిఎల్, వైఎంఎస్ కాలనీలోని నవజ్యోతి హైస్కూల్ 40 సంవత్సరాల రియూనియన్ కార్యక్రమంలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొనడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఉత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూనవజ్యోతి హైస్కూల్ 40 సంవత్సరాల నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఎంతోమంది ఉత్తములను తయారు చేసిందని కొనియాడారు.భావితరాల భవిష్యత్తు నాలుగు గోడల మధ్య భద్రపరిచి ఉందని కాబట్టి విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్వో రమేష్ , ఎంఈవో జెమినీ , సిఐ గడ్డం మల్లేశ్, డైరెక్టర్ ఇందిరా , కార్పొరేటర్ మొహమ్మద్ రఫీ, అరువ శంకరయ్య గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..




# రాష్ట్ర భట్రాజు సంక్షేమ సంఘం తరపున ఫెడరేషన్ కు 100 కోట్లు కేటాయించి వ్యక్తిగత రుణాలు ఇవ్వాలి

## భట్రాజ కులస్తులకు సరైన ప్రాధాన్యత నివ్వాలి..

## బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కు సంఘ సభ్యుల వినతి..

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

భట్రాజు కులస్తులను చట్టసభలతో పాటు,బీసీ కార్పొరేషన్ లో సరైన ప్రాధాన్యత నిస్తూ తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంక్షేమ సంఘం తరపున ఫెడరేషన్ కు 100 కోట్లు కేటాయించి వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని భట్రాజు సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు,గౌరవ అధ్యక్షులు చక్రాల రేవతి నంద్ భట్,ఫెడరేషన్ కమిటీ సలహాదారులు అంబటి రవీందర్ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు వ్యాసభట్టు నరేందర్ రాజు,అడ్వకేట్ సరికొండ శ్రీనాథ్ రాజు తోపాటు పలువురు సంఘ సభ్యులు కోరారు.ఈ మేరకు నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కు వారు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ఫెడరేషన్ కులాలకు పాలకమండలి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మురళీధర్,బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్,సభ్యులు తిరుమలగిరి సురేందర్,రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్,తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బెల్లాపు దుర్గారావు,కీర్తి యుగంధర్,గ్రేటర్ అధ్యక్ష కార్యదర్శులు బనాల శ్రీకాంత్ చారి,పులిరాజు అశోక్,బీసీ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం న్యాయవాదులకు అతిధులు అవార్డులు ప్రధానం చేశారు.




# బిసి ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా హరికృష్ణ చారి

## నియామక పత్రం అందించిన బిసి ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఉద్యమం కార్యవర్గ కార్య చరణ కార్యవర్గం కూర్పు 2026 .. 2027 నియామకంలో భాగంగా తెలంగాణరాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా శేరిలింగంపల్లి నివాసి శ్రీపురం హరికృష్ణచారి ని నియమించి నియమాక పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరిరామచంద్ర యాదవ్. బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలకు , మండల, గ్రామకమిటీలు ఏర్పాటు చేసి మంచి వ్యక్తులకు బిసి ఉద్యమాన్ని నడిపించి అధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేసే వాళ్లకు నియమించడం జరుగుతున్నందున ఈ కార్యక్రమంలో భాగంగా బుధ వారం రోజు హరికృష్ణ చారిని రాష్ట్ర సంయుక్త ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించి నియామక పత్రం అందించడం జరిగింది. ఈ పదవి రెండు సంవత్సరాల పాటు ఉంటుంది.తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక చేపట్టే కార్యక్రమాలు, ఉద్యమ పోరాటంలో భాగంగా అందరితో కలిసి పని చేయాలని సూచిస్తూ అధికారమే అంతిమ లక్ష్యంగా మన పోరాటపటిమని చాటాలని సూచించడం జరిగింది. ముఖ్యంగా పేదలకు విద్యా వైద్యం ఉపాధి విషయంలో సహాయపడుతూ,కార్యనిర్వాహణ గురించి మొత్తం కార్యవర్గం ప్రణాళిక ప్రకారం 2026 మరియు 2027 కు గాను నియమించడం జరుగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ నమ్మకం తో అన్ని కులాలకు ప్రాతినిధ్యం ఉండాలనిహరికృష్ణ చారిని ఆర్గనై జింగ్ సేక్రటరీగా నియమించడం జరిగింది. కార్యక్రమంలో కార్యక్రమంలో బటరాజు సంఘం తరపున బంటు రాజు పాల్గొన్నారు.



# రాజ్యాంగదినోత్సవం సందర్భంగా చందానగర్ వద్ద అంబేడ్కర్ విగ్రహం కు ఘన నివాళులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరిం చుకొని బుధవారం తెలంగాణ మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కన్వీనర్ వారిత్య తుకారం నాయక్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘము రాష్ట్ర అధ్యక్షులు పోతురాజు లాల్లయ్య హాజరయ్యారు చందానగర్ జిహెచ్ఎంసి మున్సిపల్ సర్కిల్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం లాలయ్య మాట్లాడుతూ ప్రజలందరికీ భారత రాజ్యాంగమే ఒక ఆయుధంగా నిలబడి ఉన్నది అని పేర్కొన్నారు అందుకు నేటి 76వ రాజ్యాంగ దినోత్సవమే సజీవ సాక్ష్యం భారతదేశంలోని విద్య, వైద్యం, ఉద్యోగ తదితర ఆర్థిక రాజకీయ సమాజక పరమైన న్యాయపరమైన చట్టపరమైన రంగంలో సైతం అనేక హక్కుల కల్పించబడ్డాయి అని అన్నారు. ఈ కార్యక్రమం లో దేవనూరి నరసింహ, లక్ష్మి, నవీన్, ఖాజ మియా తదితరులు పాల్గొన్నారు.



# పల్ల నర్సిరెడ్డి మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం

దేవరకొండ నీలగిరి వార్త

రోడ్డు ప్రమాదంలో కుటుంబ యజమాని మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందని పడమటి పల్లి గ్రామానికి చెందిన పల్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పడమటపల్లి గ్రామం లో ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించిన పల్లె బ్రహ్మయ్య మరణించడం జరిగినది కావున వారి కుటుంబానికి పల్లా నర్సి రెడ్డి మెమోరియల్ సొసైటీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సొసైటీ తరపున ఈశ్వర బంధు క్రింద 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పల్లా శ్రీకాంత్ రెడ్డి గ్రామ పెద్దలు పల్లారామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామస్వామి, పల్లె కృష్ణయ్య, పల్లె చంద్రయ్య, పల్లె రమేష్, కాటం శీను, కిన్నెర రాజు, కొమ్ము నరసింహ తదితర గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.



# ఈనెల 26 నుండి ఎన్నికల కోడ్ నియమావళి

## ఎన్నికల కోడ్ ను పాటించాలి

దేవరకొండ నీలగిరి వార్త

స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ఈనెల 26 నుండి అమలులోకి వచ్చిందని ఎన్నికల నియమాలిని పాటించాలని ఆర్డీవో రమణారెడ్డి బుధవారం తెలిపారు. స్థానిక ఆర్డీఓ కాకార్యాలయంలోస్థానిక సమస్థల ఎన్నికలలో భాగముగా దేవరకొండ డివిజన్ తహశీల్దార్లు ఎంపీడీవోస్ లతో సమావేశము నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఎన్నికల నియమాలిని పాటించాలి అని తెలిపారు. ఎన్నికల నియమాలిని ఎవరు అతిక్రమించరాదని తెలిపారు.



# మున్సిపల్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పురపాలక కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ పురపాలకలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని సందర్భంగా మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఇట్టి కార్యక్రమం లో అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, మేనేజర్ ముసిని అర్చన, మునిసిపల్ అధికారులు రాకేష్, సక్కు నాయక్, సిబ్బంది మెప్మా రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.



# బ్లియాస్ (బి ఎం ఎస్) సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నిక

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో 12 - 6- 2002 లో ఎల్ఐసి ఏజెంట్గా ప్రస్థానాన్ని ప్రారంభించిన చింతపల్లి మండలంలోని వెంకటంపేట గ్రామవాసి అయిన కాయితి బుచ్చిరెడ్డి సామాన్య ఏజెంట్ స్థాయి నుండి అంచలంచలుగా ఎల్ఐసి లో విజయాలు సాధిస్తున్నారు. 23 సంవత్సరాలుగా 2084 నెంబర్ వన్ పాలసీలు చేయడంతో పాటు రెండుసార్లు ఎం డి ఆర్ టి చేయడం గొప్ప విషయం గా భావించవచ్చు. గత 15 సంవత్సరాలుగా చైర్మన్ క్లబ్ సభ్యుడిగా కొనసాగుతూ దీంతో పాటు ఈనెల 25న ఘట్కేసరిలోని అన్నాజీ కూడా ఆర్. వి. కే. కేంద్రం లో సికింద్రాబాద్ డివిజన్ సౌత్ సెంట్రల్ జోనల్ జనరల్ బాడీ సమావేశంలో ఆయనను అధ్యక్షులుగా కాయితి బుచ్చిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. ఆయన ఎన్నిక సికింద్రాబాద్ డివిజన్ బ్లియాస్(బి ఎం ఎస్) మొట్టమొదటి డివిజన్ అధ్యక్షులుగా కావడం గమనార్థం. ఈ సందర్భంగా బ్లియాస్(బి ఎం ఎస్) కార్యవర్గ సభ్యులకు ఆయన ఈ సందర్భంగా ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. సికింద్రాబాద్ డివిజన్ సెక్రెటరీగా బుద్ధిపడిగా లక్ష్మారెడ్డి కోశాధికారిగా పుట్నాల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీగా ఆలేటి శివకుమార్, ఈసీ మెంబర్స్ గా జంగం సోమేశ్వర్లు, వెంకట్ రెడ్డి,లకు హృదయపూర్వక శుభాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మమ్మల్ని అందరినీ అధ్యక్షులుగా డివిజన్ నాయకులుగా నియమించినందుకు జోనల్ ఆల్ ఇండియా నాయకులు అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.



# సూర్యాపేట పట్టణం లో అధ్వాన్నంగా రోడ్లు

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందిటిఆర్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుంది అని టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అధ్వానంగా ఉన్న రోడ్ల దుస్థితిని నిరసిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా నుండి కుడకుడ రోడ్డు వరకు పెద్ద ఎత్తున పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అస్తవ్యస్తంగా మారిన రహదారులకు మరమ్మతులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు ప్రజల గురించి పట్టించుకోలేదని దుయ్యబట్టారు. రెండుసార్లు మంత్రి గా ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న జగదీశ్ రెడ్డి ఎప్పుడు కూడా రోడ్ల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న సూర్యాపేట రోడ్ల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడిలాగే అద్వానంగా తయారైఒదని తెలిపారు. ప్రభుత్వాలు మారినా ప్రజల్ని పట్టించుకునే ప్రభుత్వం ఇంత వరకు రాలేదని తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. నేను పాదయాత్ర చేసుకుంటూ వస్తున్న సందర్భంలో పలు వ్యాపారులు






నాకు సూర్యాపేటలో రోడ్ల సమస్యల పై సంఘీభావం తెలిపారని అన్నారు. ఈ దుమ్ము దూళి వలన శ్వాస కోస వ్యాధులతో ప్రజలు బాధపడుతున్నారని, అండర్ డ్రైనేజీ పనుల కోసం రోడ్డు మధ్యలో గుంతలు తీసిన కాంట్రాక్టర్లు మట్టి పోయకుండా వదిలి వేయడం వల్ల ప్రజలు అందులో పడి కాళ్లు, చేతులు విరిగి ఇంటికే పరిమితమైన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్ల సమస్యను పరిష్కరించాలని అన్నారు. లేనీచో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ పి జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, ఉప్పల మల్లయ్య, బొల్లె సైదులు, ఆవుల అంజయ్య, మధు, పల్స నగేష్, రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్లో అన్నపూర్ణ 5/- రూపాయలు భోజనం పథకం ప్రారంభం

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిమార్కెట్ లో బుధవారం సన్నవడ్లు జై శ్రీ రామ్ రకానికి అత్యధికంగా 3060/-ధర లభించడం పట్ల వర్షం వ్యక్తం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

వ్యవసాయ మార్కెట్ కి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో నిత్యం రైతులు వస్తున్నారని వారు మధ్యాహ్నం భోజనం చేయడం ఇబ్బందికరంగా ఉండడంతో ఆ విషయము గ్రహించి మార్కెట్లో 5/- రూపాయల భోజనం పథకం ప్రారంభించామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేటణారెడ్డి అన్నారు. గత కొన్ని రోజులుగా మార్కెట్లో రైతులను అడిగినప్పుడు భోజనానికి ఇబ్బంది అవుతుందని పలువురు తెలియజేశారని అందుకే మార్కెట్లో ఐదు రూపాయల భోజనం పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. సూర్యాపేట జిల్లా మంత్రి పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఈ పథకం ప్రారంభించినట్లు పథకానికి సహకరిస్తున్న హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. సూర్యాపేట మార్కెట్ 2014 వరకు పట్టణం మధ్యలో ఉండటంతో అప్పటి శాసనసభ్యులు దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూర్యాపేట పట్టణానికి ఊరు బయట 33 ఎకరాల విశాలమైన స్థలంలో మార్కెట్ యార్డ్ ను అన్ని వసతులతో నిర్మాణం చేశారని ,2014లో సూర్యాపేట పాత మార్కెట్ నుంచి కొత్త మార్కెట్ కు తరలించారని ఆయన అన్నారు. తాను గత 40 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఏనాడు ఏ పదవిని కోరలేదని కానీ తాను మార్కెట్ కమిటీగా చైర్మన్ గా ఉంటే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని చుట్టుపక్కల అన్ని గ్రామాల ప్రజలు తనకు పరిచయం కాబట్టి తాను పదవిలో ఉంటే కాంగ్రెస్ పార్టీకి మేలు జరుగుతుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూచన మేరకు తాను మార్కెట్ కమిటీ పదవి చేపట్టినట్లు ఆయన చెప్పారు. మాజీ మంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి గోదావరి జలాలను సూర్యాపేటకు తీసుకుని రావడానికి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి ఎస్సారెస్పీ స్టేజ్ 2 కాలువలు తవ్వించారని, ఆపధకం ద్వారానే సూర్యాపేటకు గోదావరి జిల్లాలో వచ్చాయని కానీ తర్వాత వచ్చిన బిఆర్ ఎస్ ప్రభుత్వంలో గోదావరి జలాలకు పసుపుకుంకుమ చల్లి ప్రారంభోత్సవాలు జరుపుకున్నారని ఆయన అన్నారు. ఇటీవల ఎస్ఆర్ఎస్పీ స్టేజి 2 కాల్వకు ఆర్ డి ఆర్ పేరు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమని, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మార్కెట్లో మద్దతు ధర గత వారం రోజుల







నుంచి 3,000 కంటే ఎక్కువగా రావటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రైతులకు గరిష్టంగా మద్దతు ధరను ఇస్తున్న వ్యాపారస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా సన్న బియ్యం అందజేస్తుందని అలాగే ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ప్రతి కుటుంబానికి ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తుందని రైతులకు రుణమాఫీ చేసిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ సెక్రటరీ ఫజియుద్దిన్, డైరెక్టర్లు ఉప్పల సత్యనారాయణ, మాడుగుల నవీన్, పచ్చిపాల వెంకన్న, కరీం,నరసింహ చారి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, మార్కెట్ సహాయ కార్యదర్శి వెంకటరెడ్డి, యుడిసి కాశిం, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్, కార్యదర్శి కొత్త ఆంజనేయులు, విద్యాసాగర్, రవికుమార్, చల్ల సత్యనారాయణ, జానకిరాంరెడ్డి, ముప్పారపు నాగేశ్వరరావు, దేవరశెట్టి రవి, చల్ల వెంకన్న, సందీప్, ఉపేందర్, కోల పద్మ, హైమావతి, లింగరాజు, రైతులు చింతమల్ల సంధ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధునాతన వైద్య సేవలను అందించాలి

## నూతన భవనం లోకి మారిన ప్రజ్ఞా హాస్పిటల్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తాలో బుధవారం డాక్టర్ ఎల్.రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ కందిమళ్ల ప్రజ్ఞారెడ్డి ఆధ్వర్యంలో నూతన భవనంలోకి మార్చిన ప్రజ్ఞ హాస్పటల్ మెటర్నిటీ అండ్ లాప్రోస్కోపిక్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజల కోసం ఆధునాతన సౌకర్యాలతో నూతన భవనంలో హాస్పటల్ ను ప్రారంభించడం అభినందనీయం అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవలను అందించి మన్ననలు పొందాలని అన్నారు.అనంతరం డాక్టర్ ఎల్.రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ కందిమళ్ల ప్రజ్ఞారెడ్డి మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు జనరల్, గ్యాస్ట్రో, లాప్రోస్కోపిక్, మెటర్నిటీ, ఫర్టిలిటీ విభాగంలో అధునాతన సౌకర్యాలతో వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కందిమళ్ళ శ్రీనివాసరెడ్డి, నాయకులు కుంట్ల ధర్మార్జున్, గుర్రం సత్యనారాయణరెడ్డి, భావ్ సింగ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఘంటా దయాకర్ రెడ్డి, డాక్టర్ పటేల్ నరసింహారెడ్డి, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మారం లింగారెడ్డి, ప్రకాష్ రెడ్డి, యాదా కిరణ్, హరి,నరేష్, బ్రహ్మానందరెడ్డి, సంతోష్, వనిల్ కుమార్, పచ్చిపాల వెంకన్న, చామకూరి శ్రీనివాస్, కిరణ్, సతీష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సికింద్రాబాద్ డివిజన్ బ్లియాస్ (బిఎమ్ఎస్) అధ్యక్షుడిగా కాయితి బుచ్చిరెడ్డి

## ఘట్కేసరి అన్నాజీ గూడ సౌత్ సెంట్రల్ జనరల్ బాడీ సమావేశం ఎన్నిక

దేవరకొండ నీలగిరి వార్త



ఘట్కేసరి అన్నాజీ గూడ సౌత్ సెంట్రల్ జనరల్ బాడీ సమావేశం ఈనెల 25న సికింద్రా బాద్ డివిజన్ బ్లియాస్(బిఎంఎస్ )ఎల్ఐసి ఏజెంట్ల అధ్యక్షులుగా దేవరకొండ బ్రాంచ్ నుండి కాయితి బుచ్చిరెడ్డిని నియమించిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు అలాగే దేవరకొండ బ్రాంచ్ నుండి గున్న రామ్ రెడ్డి ని ఆల్ ఇండియా ఈసీమెంబర్గా, ఏర్పుల శ్రీనివాస్ యాదవ్ ని ఎస్ సి జెడ్ జాయింట్ సెక్రటరీగా , చిత్తనూరి రంగయ్య ని ఎస్ సి జెడ్ ఈజీ మెంబర్గా, సపవట్ నిరంజన్ చౌహాన్ ,ని సికింద్రాబాద్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎలుగూరి వెంకట్ రెడ్డిని ఈసీ మెంబర్గా, నియమించిన సందర్భంగా వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు ఇమ్మడి భద్రయ్య, మద్దెల వెంకటయ్య, బాణావత్ బద్య నాయక్, బెజవాడ శేఖర్, కేతావత్ పూల్ సింగ్, కొడిదల దశరథం, పొట్టుముత్తు వెంకటయ్య, కటికర్ల పర్వతాలు, గుర్రం గెలువయ్య, గిరి యాదయ్య, ఎస్.కె. సలీం, పంగ పారిజాత, మంత నాయక్ ,శవ్వ యాదగిరి, ఉడుత శంకర్ ,లు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీడీపీఓ మమత ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ మీటింగ్

## హాజరైన డి డబ్ల్యు ఓ కృష్ణవేణి , వన్ టౌన్ ఎస్సై సైదిరెడ్డి

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ నవంబర్ 26

ఐ సి డి ఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో ,సీడీపీఓ మమత ఆధ్వర్యంలో "ప్రాజెక్ట్ మీటింగ్" ను ఎంపీడీఓ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా డి డబ్ల్యు ఓ నల్గొండ కృష్ణవేణి ,మిర్యాలగూడ 1 టౌన్ ఎస్సై సైదిరెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా టీచర్స్ అవగాహన కలిగి ఉండాలని వివరించారు. అదేవిధంగా శిశు విక్రయాలు చట్ట పరంగా విరుద్ధమని, అదేవిధంగా చట్టపరమైన దత్తత గురించి మరియు బాలికలపై వేధింపులు జరకుండా చూడాలని వివరించడం జరిగింది. అదేవిధంగా టీచర్స్ సెంటర్స్ పరిధిలోని ప్రజలకు చట్ట పరమైన దత్తత గురించి అవగాహన కల్పించవలసిందిగా టీచర్స్ కి వివరించడం జరిగింది. సిడిపిఓ మమత మాట్లాడుతూ నెలవారి అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించవలసిన కార్యక్రమాలు సెంటర్ పరశుభ్రంగా ఉంచుకోవడం, సమయపాలన పాటించడం, పిల్లల ఫ్రీ స్కూల్ విషయంలో తగు జాగ్రత్తలు పాటించవలనని, ఎప్పటికప్పుడు ఫుడ్ క్వాలిటీ చెక్ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన




ఎన్ హెచ్ టి ఎస్, పోషణ్ ట్రాక్టర్ యాప్లలో రిపోర్ట్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి వారి యొక్క పరిధిలో భ్రూణ హత్యలు, శిశు విక్రయాలు, బాల్యవివాహాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా చట్టపరమైన దత్తత మిషన్ వాత్సల్య వెబ్సైట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ల రాధిక, నజీమా బేగం మహమ్మద్, వాణి, లీలా కుమారి, నిహారిక, హేమ దేవి, నాగమణి, పద్మ, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి రమణి, ఆశ్రిత ఎన్జీవో శోభ, కవిత, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

# దేశ ప్రజల జీవన గ్రంథంరాజ్యాంగం

**రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత.న్యాయవాదిఉయ్యాల నర్సయ్య**

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: నవంబర్26**

మునగాల:దేశప్రజల జీవన గ్రంథం మనరా జ్యాంగంఅని,అలాంటిపవిత్ర గ్రంథమైన రాజ్యాంగాన్ని రక్షించుకోవా ల్సిన బాధ్యత మనందరిపై ఉందని కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది ఉయ్యాల నర్సయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో ఉన్న జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల మరియుకళాశాలలో బుధవారం నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవం మరియు లా దే సెమినార్ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ,అంబేద్కర్ లాంటి మహానుభావులు ఎంతో కష్టపడి వ్రాసిన రాజ్యాంగం నేడు ప్రమాదం పడుతుందని, ఇప్పటికి106 సార్లు మన దేశ రాజ్యాంగాన్ని పాలకులు తమ స్వప్రయోజనాల కోసం మార్చారని, ఇలా రాజ్యాంగాన్ని తమ అవసరాల కోసం మార్చిన ప్రతి సందర్భంలో న్యాయస్థానాలు రాజ్యాంగానికి రక్షణ కవచం లా నిలుస్తూ రాజ్యాంగం తన మౌలిక స్వరూపాన్ని కోల్పోకుండా రక్షించుకుంటుందని ఆయన అన్నారు, రాజ్యాంగం ప్రవేశిక లక్ష్యాలను దెబ్బతినకుండా,ప్రాథమిక హక్కులకు భంగం కలగకుండాన్యాయవాదులు,న్యాయస్థానాల ఎపనిచేస్తున్నాయని, విద్యార్థులు, యువకులు, ప్రజాతంత్ర శక్తులు కూడా రాజ్యాంగ పరిరక్షణ లో భాగస్వాముల కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ హక్కులు దోపిడీకి గురైతే ప్రజాస్వామ్యం ప్రమా దంలో పడుతుందని రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి విద్యార్థి యువత పైన ఉన్నదని ఆయన సూచించారు, ఈకార్యక్రమానికి పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అప్పారావు అధ్యక్షత వహించగా,కళాశాల అధ్యాపకులు పి.గోపాలకృష్ణ, సురేష్, నరేష్,లెనిన్,శ్రీనివాస్, రాధిక,నాగమణి, మరియు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే,సర్పంచ్, వార్డ్ మెంబర్స్, ఈ క్రింది విధివిధానాలను పాటించాలి

**ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 26**

మునగాల:మండలకేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో సర్పంచ్, వార్డ్ మెంబర్స్, పోటీ చేసే అభ్యర్థులకు ఈ క్రింది విధివిధానాలు పాటించాలని ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ,

**నామినేషన్ వేసే వ్యక్తి:**

21 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి.అభ్యర్థి మరియు ప్రతిపాదకుడు సంతకం చేసిన నామినేషన్ ఉదయం 10.30 నుండి 5 గంటల లోపు సమర్పించాలి.ప్రతిపాదకుడు కచ్చితంగా సంబంధిత వార్డు ఓటర్ లిస్టులో నమోదుఅయి ఉండాలి. అభ్యర్థి ఆ గ్రామంలో ఓటరుగా నమోదు అయి ఉండాలి.అభ్యర్థి మరియు ప్రతిపాదకుడు ఇంటి టాక్స్ కట్టి గ్రామ పంచాయతీ నుండి నో డ్యూ సర్టిఫికెట్ తీసుకోవాలి. డిపాజిట్ రుసుము సర్పంచ్ అభ్యర్థికి 2000 వార్డు అభ్యర్థికి 500 ఎస్సీ, ఎస్టీ, బిసి,కుల ధృవీకరణ ఇవ్వాలి లేదంటే నామినేషన్ ఫారం లోని పార్ట్ బిఎంఎ లో డిప్యూటీ తహసీల్దార్ సంతకం చేయించాలి.రిజర్వుడు కేటగిరి అభ్యర్థుల డిపాజిట్ రుసుము సర్పంచి అభ్యర్థికి 1000 వార్డు అభ్యర్థికి 250ఇద్దరు సాక్షుల స్వీయ ధృవీకరణ అన్ని గడులు పూరించి ఇవ్వాలి. రిటర్నింగ్ అధికారి సమక్షం లో ఎన్నికల ఖర్చు ఖాతా నిర్వహిస్తానని చెప్పే డిక్లరేషన్ పై సంతకం చేసిఇవ్వాలి. అభ్యర్థి తన గుర్తింపు కార్డు కొరకు ఫోటోను సమర్పించాలిస్క్రూటీని రోజున నిర్ణీత సమయానికి రిటర్నింగ్ ఆఫీసర్ ఎదురుగా హాజరు కావాలి. ఎంపీడీవో కే రమేష్ దీన్ దయాల్ ఓ ప్రకటనలో తెలిపారు.



# కలకోవఅంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 67వ భారతరాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 26**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో భారత రాజ్యాం గాన్ని ఆమోదించిన చారిత్రక దినోత్సవాన్ని పురస్క రించుకుని అంబేద్కర్ విగ్రహవద్ద అంబే ద్కర్ యువజన సంఘంఆధ్వర్యంలో స్వేరో కోదాడని యోజకవర్గకార్యదర్శి గద్దల మోహన్ కుమార్ అధ్యక్షతన,ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా నాయకులు స్థానిక డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పీటికను ప్రతిజ్ఞ చేయించారు,అనంతరం ఘనంగా నివాళులుఅర్పించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు, మాజీసర్పంచ్ సిర్ర శ్రీనివాస్, నాయకులు మాట్లాడుతూ,రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పాత్రను కొనియాడుతూ, పౌరులందరూ రాజ్యాంగ స్ఫూర్తిని కొన సాగించాలనివారు పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని తీర్చిదిద్ది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకు వచ్చిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు.అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి అప్పారావు, బి.ఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ కోదాడ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు సుంకరి శ్రీను, బుర్రి బాబు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మునగలేటి శ్రావణ్, చిర్ర వీరబాబు, చిర్రా గౌతం మునగలేటి వీరబాబు,బచ్చలకూరి రాజేష్, చిర్రా సత్యం,మునగలేటి విగ్నేష్, గుండు నాగరాజు, అక్కినపల్లి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు......



# రాజేష్ మృతికి కారకులపై 306, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**అమాయకమైన దళితులను చంపి డబ్బు ఆశ చూపి తప్పించుకోవడం బాధాకరం. రిటైర్డ్ హైకోర్టు జడ్జితో రాజేష్ మృతి పై విచారణ జరపాలి.పోలీసుల చిత్రహింసలతోనే రాజేష్ మృతిఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ.**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 26**

మునగాల:దళిత మాదిగ యువకుడు రాజేష్ మృతి కేసులో కారకులపై 306, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కోదాడ పట్టణంలో రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. నాలుగు రోజుల పాటు పోలీసులు చిలుకూరు, కోదాడ రూరల్ స్టేషన్లకు తిప్పి చిత్రహింసలు పెట్టడం మూలంగానే రాజేష్ మరణించాడని ఆయన ఆరోపించారు. దీనికి బాధ్యులైన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి, సిఐ,డిఎస్పీలపై కేసు నమోదు చేయాలన్నారు. అమాయక దళితులను చంపి, కేవలం డబ్బు ఆశ చూపడం ద్వారా నిందితులు చట్టం నుండి తప్పించుకోవాలని చూస్తున్నారని, ఇది అత్యంత బాధాకరమని అన్నారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు అందరు కలిసి నిందితులను తప్పించేందుకు డబ్బు ఆశ చూపి కేసును నీరుగార్చారని అన్నారు. మా దళితుల ప్రాణాల విలువ కేవలం ఎనిమిది లక్షలు, ఇల్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగంతో లెక్క కట్టారని జరిగిన పరిణామాలు చూస్తుంటే దళితుల మాన, ప్రాణాలకు విలువ లేదనిపిస్తుంది అన్నారు. వర్గీకరణకు సహకరించిన మంత్రి ఉత్తమ్ అంటే తమకు గౌరవం ఉందని కానీ ఆయన సతీమణి శాసన సభ్యురాలు బాధితులకు అండగా నిలవకుండా నింది తులను కాపాడే ప్రయత్నం చేయడం అత్యంత బాధాకరమన్నారు. రాష్ట్ర డీజీపీని కలిసి రాజేష్ మృతి పై నివేదికను అందిస్తామని తెలిపారు. వెంటనే రిటైర్డ్ హైకోర్టు జడ్జి పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, జిల్లా ఇన్చార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, కొండపల్లి ఆంజనేయులు, వద్దేపల్లి కోటేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ జిల్లా అధ్యక్షులు రాజన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ చీమ శ్రీనివాసరావు, కర్ల నరసయ్య, బిజెపి పార్టీ జిల్లా కో కన్వీనర్ జల్లా జనార్ధన్ రావు, చెరుకుపల్లి శ్రీకాంత్, పగిడిపల్లి ప్రేమ్, ఏపూరి సత్యరాజు, కుక్కల కృష్ణ, కుడుముల శీను, కాంపాటి ఉపేందర్ కుడుముల రాజు, సోమపంగు సురేష్, పిడమర్తి మధు, రాయల గోపి, కొత్తపల్లి అంజయ్య, పాతకోట్ల నాగరాజు, లంజపల్లి శ్రీను, మల్లెపంగు సూరి, పందింటి నవీన్ కుమార్, బచ్చలకూరి ప్రసాద్, చింతిరాల బాలచంద్రుడు, ఇంజమూరి మల్లయ్య, మొలుగూరి రాజు, కొండపల్లి సూర్య ప్రకాష్, ఆకారపు ఏడుకొండలు, కాంపాటి శివాజీ, అమరబోయిన కనకారావు, కర్ల శివ, ఏర్పుల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## మునగాలమండలకేంద్రంలోఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి.ఆధ్వర్యంలో ఘనంగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 26**

మునగాల:మండలకేంద్రంలో బుధవారంఎమ్మార్పీఎస్,ఎం.ఎస్.పిఆధ్వర్యంలో ఎం. ఎస్. పి.మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను అధ్యక్షతన ఈకార్యక్రమాన్ని నిర్వహించారు, ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి.జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, లు హాజరై మాట్లాడుతూ, దేశ ప్రజలందరికీ న్యాయం స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతత్వాలను తెలియజేస్తూ, నవంబర్ 26న రూపొందించిన భారత రాజ్యాంగం ఆమోదించిన రోజు సందర్భంగా దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలప్రధానకార్యదర్శి కత్తి శ్రీను, ఎమ్మార్పీఎస్ మాజీనాయకులు ఎల్ శ్రీను,ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తపల్లి నరసయ్య, సోమపంగు గోపి,వెంకట్, గద్దల వీరబాబు, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



## నరసింహులగూడెం గ్రామంలో తెలంగాణ రైతుసంఘం గ్రామ కమిటీఏర్పాటు

**భారీ వర్షాలు కురిసిన కారణంగా నష్టపోయిన వరి,పత్తి,రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి జిల్లా రైతుసంఘంసహాయ కార్యదర్శి షేక్ సైదా**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 26**

మునగాల:మండలపరిధిలోని నరసింహులగూడెం గ్రామంలో తెలంగాణ రైతుసంఘం గ్రామ కమిటీఏర్పాటుఈసమావేశానికి మొగిలిచర్ల సీతారాములు అధ్యక్షతన అధ్యక్షతన జరిగినది. ఈకార్యక్రమంలోముఖ్యఅతిథిగాజిల్లా రైతుసంఘం సహాయకార్యదర్శి సైదా మాట్లాడుతూ, ఆరుకాలం కష్టపడిన రైతు చేతికి పంట వచ్చే సమయంలో గత రెండు నెలలుగా నేటి వరకు జిల్లాలో అధిక వర్షపాతంతో ప్రకృతి వైపల్యాల వలన కురిసిన తుఫాను వలన భారీ వర్షాలు కురిసిన కారణంగా నష్టపోయిన వరి పత్తి గంటలకు అధికారులు వచ్చి పరిశీలించినారు . ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదు అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి నష్టపరిహారం ఇవ్వాలని కోరినారు. ఈకార్యక్రమంలో ఐద్వారాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి. రైతుసంఘంమండల కమిటీ సభ్యులు జూలకంటి కొండారెడ్డి. పార్టీమండలకమిటీ సభ్యులు నరసయ్య.అనంతరం గ్రామ రైతు కమిటీ నిర్వహించడం జరిగినది. అధ్యక్షులుగా. మొగిలిచర్ల సీతారాములు. కార్యదర్శిగా చింతల పాటి కాటంరాజు. ఉపాధ్యక్షులు ఎస్ గురవయ్య. సహాయకార్యదర్శి తోట సోమయ్య. కోశాధికారి మారం వెంకట్ రెడ్డి.వారితోపాటు 9 మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.



# ఎన్నికల సహాయక కేంద్రం ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లాలో స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, ఏదైనా అసౌకర్యం కలిగితే ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లాలో సర్పంచ్ లు, వార్డు సభ్యు లకు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతం చేయడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎన్నికల సంఘం జారీ చేసినటువంటి నియమ నిబంధనలు ఉల్లంఘించిన అతిక్రమించిన అనగా డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ వంటివి ఎన్నికల ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సహాయక కేంద్రంటోల్ఫ్రీ నంబర్ 18004253424, 9154252936, 0870 2530812 నెంబర్లకు తెలియజేసినచో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రత్యేక హెల్ప్ డెస్క్ కు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పుష్పలత నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, హెల్ప్ డెస్క్ లో సిబ్బంది 24 గంటలు 3 షిఫ్ట్ లలో అందుబాటులో ఉంటారని, ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదు సమస్య ఉన్నట్లయితే పైన తెల్పిన టోల్ఫ్రీ నంబర్, హెల్ప్ డెస్క్ నెంబర్లకు తెలియజేయాలని కోరారు.ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించుటకు జిల్లా ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పంట పొలాలను నిస్సారం చేయొద్దు

**పొలాల్లోని భూసారాన్ని, వాతావరణాన్ని పరిరక్షించుకుందాం**

**జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి పెళ్లి నవంబర్ 26 :

పంటపొలాల్లో పత్తి, వరి కొయ్యలను తగులబెట్టి సారవంతమైన భూమిని నిస్సారం చేయొవద్దని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య రైతులకు సూచించారు. ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, చింతగుర్తి, పరికలబోడుతండాలో బుధవారం జిల్లా వ్యవసాయాధికారి సందర్శించారు. ఈ సందర్భంగా అయన రైతులతో మాట్లాడారు. సాగుచేసిన పొలంలో వ్యర్థాలను తగులబెడుతున్న రైతులకు అవగాహన కల్పించారు. ఇలా చేయడం వలన భూమిలో పంటలకు మేలు చేసే బాక్టీరియా నశించిపోతుందని, తద్వారా పంట దిగుబడి తగ్గుతుందని వివరించారు. అనంతరం పత్తి, మిర్చి పంటలను పరిశీలించారు. వర్షాలకు పత్తి దెబ్బతిని పోయిందంటూ రైతులు ఆయనకు ఎకరువు పెట్టారు. మిర్చిపై తక్కువ ఫెస్టిసైడ్స్ వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈఓ బాలబత్తుల శిరిణ్మయి తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలవేశారు. అనంతరం అధికారులు, సిబ్బంది చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయుంచారు.ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యమైన మన దేశ రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు వుందని.రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి వుండాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమం ఏ. ఆర్ అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు,బాల స్వామి సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, జాన్ నర్సింహులు, డేవిడ్ రాజు, నాగయ్య,గిరికుమార్, సురేంద్ర,ఏ. ఓ సంపత్ కుమార్ తో పాటు ఆర్.ఐలు, ఇన్స్ స్పెక్టర్లలు, ఇతర పోలీస్, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.



# వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అవినీతికి పాల్పడిన సంఘటనలో

**ఇన్స్ స్పెక్టర్ తో పాటు ఒక కానిస్టేబుల్ సస్పెండ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




ఇటీవల మామూనూరు పోలీస్ స్టేషన్ నుండి కంట్రోల్ రూమ్ కు బదిలీ అయిన స్పెక్టర్ ఓ. రమేష్ తో పాటు, మామూనూర్ కానిస్టేబుల్ జి. రఘును సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెండ్ అయిన ఇరువురు మామూనూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సమయంలో వీరిపై అవినీతి ఆరోపణలు రావడంతో అధికారుల విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావడంతో పాటు వచ్చిన ఆరోపణలు నిర్ధారణ కావడం సీపీ వీరిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రపంచంలో అత్యుత్తమైన రాజ్యాంగం మనదే

**డాక్టర్ చందా విజయ్ కుమార్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

స్థానిక ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల సెక్రటరీ కం కరస్పాండెంట్ డాక్టర్ చందా విజయకుమార్ గారు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ సారధ్యంలోని రాజ్యాంగ నిపుణులు ప్రపంచంలోని ఎక్కడ లేని విధంగా అత్యుత్తమైన రాజ్యాంగాన్ని మనకు అందించారని దీనిని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, ఎంతో దూర దృష్టి ,నైపుణ్యంతో బావి తరాల ప్రజల అవసరాలను గుర్తించి రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని ఇది ప్రపంచం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని ,భారతదేశ పౌరుడు ప్రతి ఒక్కరూ ఈ రాజ్యాంగానికి నిబద్ధతతో, భక్తితో కట్టుబడి ఉండాలని అన్నారు. అనంతరం విద్యార్థులచే రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ బుజేందర్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ సత్యనారాయణ ,చందా భారత మాత, లైఫ్ మెంబర చందా శ్రీకాంత్, జి వీరేష్ లింగం, రాజశేఖర్,డాక్టర్ గోపి, డాక్టర్ వి శ్రీధర్, రమేష్, రమ్యశ్రీ,జి శ్రీనివాస్, వై చండీశ్వర్, అనన్య, స్వప్న ,విజ్ఞాన్, లక్ష్మణ్ ,డిగ్రీ కళాశాల అధ్యాపకులు రవీందర్, కరుణశ్రీ, డాక్టర్ వేణుగోపాల్ ,శ్రీనివాస్, మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




# శ్రీమద్భగవద్గీతా కంఠస్థ పోటీల విజేతలు

**ప్రథమ విజేతలు డి కృషిత, కే రిషిత, వల్లి వాగ్దేవి**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆయన ఒక్కసారి నవంబర్ 26:

తిరుమల తిరుపతి దేవస్థానం ఖమ్మం జిల్లా హిందూ ధర్మ ప్రచార పరిషత్ కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 2025 – గీతా జయంతి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక ఐఎంఏ హాల్ లో విద్యార్థినీ విద్యార్థులకు శ్రీమద్భగవద్గీత కంఠస్థ పోటీలను నిర్వహించారు. నగరంలోని పలు పాఠశాలలు కళాశాలల నుండి విద్యార్థినీ విద్యార్థులు ఈ కంఠస్థ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు.ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలు జూనియర్ విభాగంలో విద్యార్థిని విద్యార్థులు ప్రథమ బహుమతి డి కృషిత, ద్వితీయ బహుమతి కె హేమహన్విత, తృతీయ బహుమతి ఆర్ రేష్మిత, ప్రత్యేక బహుమతి ఎస్ శ్రీమాన్ లు గెలుచుకున్నారు. సీనియర్స్ విభాగంలో 8, 9, 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు ప్రథమ బహుమతి కే రిషిత (బాల భారతి), ద్వితీయ బహుమతి కె శ్రీనిజ (రజోనెన్స్ కళాశాల), తృతీయ బహుమతి వి వెన్నెలలు గెలుపొందారు. ఇంటర్మీడియట్ సీనియర్స్ విభాగంలో విద్యార్థిని విద్యార్థులు ప్రథమ బహుమతి ఎస్ వల్లి వాగ్దేవి (శ్రీ చైతన్య ఇంటర్ సెకండ్),ద్వితీయ బహుమతి కె శ్రీనిధి (ఇంటర్ సెకండ్ నారాయణ కళాశాల),తృతీయ బహుమతి మోహిత కృష్ణ (ఇంటర్ సెకండ్ హార్వెస్ట్ కళాశాల) విద్యార్థులు బహుమతులను కైవసం చేసుకున్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ ప్రవచకులు కవయిత్రి వనం తేజశ్రీ,, ఎస్ చంద్రమౌళి, వైదేహి, ఎం రమాదేవి, ఆర్ లక్ష్మీ, సౌమ్యలు వ్యవహరించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో అతిథులుగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ కె రెహనా బేగం, డాక్టర్ గోవింద క్రాంతి రణదేవ్, డాక్టర్ బి జ్వలిత, ప్రముఖ ప్రవచకులు కవయిత్రి వనం తేజశ్రీలు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు శ్రీమద్భగవద్గీత కంఠస్థ పారాయణ



పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. విద్యార్థినీలు విద్యార్థులు భవిష్యత్తులో చదువులో రాణిస్తూ మరిన్ని విజయాలు సాధించాలన్నారు. అనంతరం విజేతలకు ప్రథమ బహుమతిగా 1,116 రూపాయలు ద్వితీయ బహుమతి విజేతలకు ?816లు తృతీయ బహుమతి విజేతలకు 516 రూపాయల నగదు బహుమతులను, ప్రశంసా పత్రాలను, మెమెంటోలను, భగవద్గీత పుస్తకాలను అందజేశారు. అనంతరం న్యాయ నిర్నేతలను, అతిథులను శాలువాతో కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన

**ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు కిషన్, దేవేందర్, మాజీ ఎంపీ మాలోతు కవిత తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు భార్గవి రెడ్డి-హృదయ్ కుమార్ రెడ్డిలను ఆశీర్వదించారు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి-ఉమారెడ్డి దంపతుల ఏకైక కుమార్తె భార్గవి రెడ్డి పెళ్లి ముదిరెడ్డి వెంకటరెడ్డి-శ్రీలక్ష్మీ దంపతుల ఏకైక కుమారుడు హృదయ్ కుమార్ రెడ్డితో ఘనంగా జరిగింది.హన్మకొండ రాంపూర్ రెడ్డి కన్వెన్షన్ హాలులో బుధవారం జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర తన అన్నలు కిషన్, దేవేందర్,మాజీ ఎంపీ కవిత తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.బూర వారి వివాహ వేడుకలో వరంగల్ తూర్పు గిర్మాజీపేట్ బొడ్రాయి వాస్తవ్యులు అత్యంత ఆత్మీయ బంధువులు బూర రమేష్ బాబు సునీత దేవి దంపతుల కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు సాయి వెంకట్- రిషిత లను పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఈ కార్యక్రమంలో వారి ఆత్మీయ బంధువులు గూడ సతీష్. బూర సురేష్. రంగరాజు దయాకర్. బూర సతీష్.సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆడెపు ఫౌండేషన్ ఫౌండర్ ఆడ వెంకటేష్ ఆధ్వర్యంలో

**మారకద్రవ్యాల నిర్మూలన సైబర్ క్రైమ్, సే నో టు కార్యక్రమం.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆడెపు ఫౌండేషన్ ఫౌండర్ ఆడెపు వెంకటేష్ ఆధ్వర్యం లో మాదక ద్రవ్యాల నిర్మూలన సైబర్ క్రైమ్, సే నో టు డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్(%వాూ చీూ ువా ఔ=ఖ+ూ ాూఅఏ జ్దీజు= జ=×వీజు%) గురించి అవగాహనా సదస్సు మిల్స్ కాలనీ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ %జ×% , ఎస్సై లు శ్రవణ్ కుమార్, మహేష్ , సైబర్ క్రైమ్ పోలీస్ చంద్రశేఖర్ , సహకారంతో చింతల్, సిటీ ఫంక్షన్ హాల్, హనుమాన్ టెంపుల్ దగ్గర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ ఎస్ఐ మాట్లాడుతూ యువత తప్పుదోవ పట్టకుండా చూసుకోవాల్సిన మొదటి వారు తల్లిదండ్రులు పిల్లలు ఎలా ఉంటున్నారు అన్నది గమనిస్తూ ఉండాలి. ఒక్కసారి మత్తుకు అలవాటు పడితే వారి భవిష్యత్తు అంధకారంలోకి పోతుంది కావున పిల్లలను గమనిస్తూ ఉండాలి అని కోరారు. అంతే కాకుండా చింతల్ ప్రాంతంలో ఏరియా వారు మత్తుకు బానిసలు అయ్యార లేదా అనే విషయాలు కనుక్కున్నారు. మీకు ఎటు వంటి సమస్యలు ఉన్న తెలియజేయండి అని అన్నారు. సైబర్ క్రైమ్ పోలీస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అకౌంట్ లలో డబ్బులు పోతే 24 గంటల్లో సైబర్ క్రైమ్ నంబర్ 1930 కి కంప్లైంట్ చేయండి అని తెలిపారు. అలాగే ప్రతి సైట్ లో వ్యక్తి గత వివరాలు షేర్ చేయకూడదని, అలాగే పర్సనల్ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియా లో షేర్ చేయకపోవడమే మంచిది అని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ఏరియా వార్డు కానిస్టేబుల్ కుతుబ్ గారు, బీజేపీ నాయకులు, చింతల్ ప్రాంత ప్రముఖులు, యువత మరియు పిల్లలు పాల్గొన్నారు.



# సి సి రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

22,27 డివిజన్ లలో కొనసాగుతున్న సి సి రోడ్డు పను సి సి రోడ్డు నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.బుధవారం వరంగల్ పరిధి 22 ,27వ డివిజన్ పరిధి లోని పోచమ్మ మైదాన్ దేశాయి పేట రామ్ నాథ్ పూరి,వాసవి కాలనీ, అబ్బనికుంట ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్ర స్థాయిలో సి సి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించడానికి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సి సి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణం గా చేపట్టాలని అన్నారు,డి మార్ట్ ప్రాంతం లో కొనసాగుతున్న యు జీ డి క్లీనింగ్ ను కమిషనర్ పరిశీలించారు.సి బి సి చర్చ్ ప్రాంతం లో కొనసాగుతున్న సి సి రోడ్డు ఆన్ గోయింగ్ పనులను కమిషనర్ పరిశీలించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి, ఎస్ ఈ సత్యనారాయణ ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి డి ఈ సతీష్ ఏ ఈలు మురళి కృష్ణ హబీబ్ టి పి బి ఓ నవీన్ వర్క్ ఇన్స్పెక్టర్ లు విక్రమ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.



# పార్కింగ్ నిబంధనల ఉల్లంఘనకు పెనాల్టీ

**రిలయన్స్ స్మార్ట్ స్టోర్ కు రూ.50 వేలు జరిమాన**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పార్కింగ్ నిబంధనలు ఉల్లంఘించి రోడ్డు పైన వాహనాలు పార్కింగ్ చేయడమే కాకుండా సెల్లార్ ను స్టోర్ గా వినియోగిస్తున్న నేపథ్యం లో బల్దియా కమిషనర్ ఆదేశాల మేరకు రిలయన్స్ స్మార్ట్ స్టోర్ యాజమాన్యానికి రూ.50 వేలు పెనాల్టీ విధించినట్లు బల్దియా ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బుధవారం కమిషనర్ క్షేత్ర స్థాయి పర్యటన లో భాగం గా పోచమ్మ మైదాన్ ప్రాంతం లోకి చేరుకున్న క్రమం లో ట్రాఫిక్ జామ్ కావడం గమనించి పరిశీలించగా రిలయన్స్ స్మార్ట్ స్టోర్ వారు సెల్లార్ ను స్టోర్ (గిడ్డంగి గా) వినియోగిస్తూ వాహనాలను రోడ్డు పై నిలపడం వల్ల ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రజలకు ఇబ్బందిగా మారిన క్రమం లో అందుకు కారణమైన సదరు స్టోర్ యాజమాన్యానికి జరిమాన విధించాలని ఆదేశించిన నేపథ్యం లో పెనాల్టీ విధించామని ఈ సందర్భం గా ఏ సి పి తెలిపారు. ఈ కార్యక్రమం లో టి పి బి ఓ నవీన్ డి ఆర్ ఎఫ్ శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ డ్రైవర్ పై దాడి- ఇద్దరు యువకుల అరెస్ట్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్-కమ్-కండక్టర్ చీకటి వెంకటయ్యపై దాడి చేసిన ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ వెళ్తున్న బస్సులో స్టేజీ వద్ద దిగమని సూచించినందుకు దొంతి రాంరెడ్డి, దొంతి లక్ష్మారెడ్డిలు మద్యం మత్తులో దాడికి పాల్పడ్డారు. అరెస్టు చేసిన నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై వివరించారు.



# పంచాయతీ ఎన్నికల్లో ఎస్సి, ఎస్టీ, బీసీ లకు మద్దతు

జనరల్ స్థానాల్లో పోటీ బీసీలకు సహకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి...తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్ గౌడ్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**నవంబర్ 26:**

పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే ఎస్సి, ఎస్టీ, బీసీ , మైనార్టీ అభ్యర్థులకు తాము మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వనాథ గౌడ్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో 22 శాతం రిజర్వేషన్ ఉండేదని...ఇప్పుడు 17 శాతానికి




పరిమితం చేశారన్నారు. దీనిని 42 శాతానికి పెంచాలన్నారు...ప్రభుత్వం 42 జీవో ద్వారా బీసీ లకు 22 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని, వాస్తవానికి 11.7 శాతం అమలైందని అన్నారు. ఖమ్మం జిల్లాలో రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలాల్లో ఒక్క పంచాయతీ నీ బీసీ లకు కేటాయించకుండా అన్యాయం చేశారన్నారు. ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ఎవ్వరూ అడగలేదని, దీనిపై ఎవ్వరూ కోర్టుకు వెళ్లలేదని అయినా అమలు చేస్తున్నారని అన్నారు. తమ పోరాటం రాజకీయ పార్టీలపై కాదని, కమ్మ, రెడ్లు, వెలమ సామాజిక వర్గాలపై ఉంటుందని అన్నారు. యువతకు, ఆశావహులకు స్వాగతం పలుకుతున్నామని, తమ పార్టీలో చేరాలని కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ ప్రజాపతి, ఉమ్మడి జిలా సోషల్ మీడియా కన్వీనర్ సాయి చరణ్ పటేల్, టౌన్ నాయకులు కుసుమ శ్రీనివాస్ నేత తదితరులు పాల్గొన్నారు

# విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ప్రతినిధి**

**నవంబర్ -26**

జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీ సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11న 7 మండలాల్లోని 192 గ్రామాలు, 1740 వార్డులకు, రెండవ విడత డిసెంబర్ 14న 6 మండలాల్లోని 183 గ్రామాలు, 1686 వార్డులకు, మూడవ విడత డిసెంబర్ 17న 7 మండలాల్లోని 191 గ్రామాలు, 1742 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న, రెండవ విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడవ విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు నామినేషన్లకు, తర్వాతి రోజు నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన నామినేషన్ల ప్రకటన ఉంటుందని, మరుసటి రోజు అప్పీళ్లను స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3, రెండవ విడత పంచాయతీలకు డిసెంబర్ 6, మూడవ విడత పంచాయతీలకు డిసెంబర్ 9 మధ్యాహ్నం మూడు గంటల వరకు సమయం ఉంటుందని, అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 166 ఎస్టి (మహిళలు 75, జనరల్ 91), 110 ఎస్సీ (మహిళలు 48, జనరల్ 62), 54 బీసి (మహిళలు 24, జనరల్ 30), 236 అన్ రిజర్వ్ క్యాటగిరి (మహిళలు 112, జనరల్ 124) లుగా రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 7 లక్షల 95 వేల 138 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటా రని, 708 పోలింగ్ లొకేషన్ లలో 5168 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, సర్పంచ్ ఎన్నికలకు 9 లక్షల 51 వేలు, వార్డు సభ్యుల ఎన్నికలకు 9 లక్షల 51 వేల బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేశామని, 4894 జంబో, 852 మీడియం బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.




పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 566 రిటర్నింగ్ అధికారులు, 3442 పోలింగ్ అధికారులు, 4217 ఇతర పోలింగ్ అధికారులు, 15 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,15 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, 76 జోనల్ అధికారులు, 25 టిఓటీ, 241 రూట్ అధికారులు నియమించామని, 20 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, 191 రిసెప్షన్ కేంద్రాలను, 566 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1858 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేశామని, 648 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదు నమోదు చేయాలనుకునే వారు 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా ఎం.సి.ఎం.సి. అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, జర్నలిస్టులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ వన్యప్రాణి సంరక్షణలో కొత్త అధ్యాయం

ప్రయోగాత్మకంగా టెక్నాలజీతో వైల్డ్ సెఫ్టీ.దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ అటవీ శాఖ చర్యలు. అడవులు, అడవుల్లో వన్యప్రాణులను సంరక్షించడమే మా అజెండా. కొండా సురేఖ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్రంలో పులుల సంరక్షణలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో హైదరాబాద్ అరణ్యభవన్‌లో స్టేట్-లెవల్ టైగర్ ప్రొటెక్షన్ అండ్ మానిటరింగ్ సెల్‌ను ప్రారంభించింది. ఈ చర్య పులలను పరిరక్షించేందుకు పెద్ద ఎత్తున ఉపయోగపడనుంది. దాంతోపాటు, పులులు, మనుషుల మధ్య సంఘర్షణను కూడా తగ్గించనుంది. దేశంలోని చాలా రాష్ట్రాలు ఇప్పటికీ జిల్లాల వారీగా, విడివిడిగా పులుల కదలికలను గమనిస్తుండగా, తెలంగాణ మాత్రం మొత్తం రాష్ట్రాన్ని కవరుచేసే కేంద్రీకృత కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఇలాంటి సాంకేతిక వ్యవస్థలు ప్రస్తుతం కర్ణాటక, మధ్యప్రదేశ్‌లలో మాత్రమే కొంతవరకు అమల్లో ఉన్నాయని అటవీ అధికారులు చెబుతున్నాయి. 2023 డిసెంబర్ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అటవీ శాఖ మంత్రి అయ్యాక ఈ చర్యలు మరింత వేగవంతం అయ్యాయి.టైగర్ సెల్ ఎందుకు అసలు?సాధారణంగా వన్యప్రాణి విభాగాలు తమ తమ పరిధుల్లోనే పని చేస్తుంటాయి. కానీ, తెలంగాణ నూతన టైగర్ సెల్ ఇందుకు వినూత్నంగా ఉన్నది. ఈ విభాగం నిత్యం పులులు, చిరుత పులుల కదలికల పర్యవేక్షించనున్నది. దాంతోపాటు, పులులు పులుల మధ్య ఘర్షణ ప్రాంతాలు మనుషులు, పులుల మధ్య సంఘర్షణ ప్రాంతాలను గుర్తించి నిత్యం నిఘా ఉంచుతుంది. దాంతోపాటు, ఆ ప్రాంతాన్ని అనునిత్యం అంచనా వేస్తూ



మ్యాపింగ్ చేసి పెట్టనుంది. దాంతోపాటు, అడవి ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ట్రాకింగ్ చేయనుంది. యాంటీ-పోచింగ్, రెస్క్యూ బృందాల తక్షణ పాట్రోలింగ్ చేసేందుకు ఉపయోగపడుతుంది. ఇవన్నీ సమగ్రంగా ఒకే చోట నిర్వహించే వ్యవస్థ ఈ టైగల్ సెల్ కింద చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి కేంద్రీకృత వ్యవస్థ భారతదేశంలో చాలా అరుదుగా ఉంది.పులుల కారిడార్లలో టైగర్ సెల్ ఎలా ఉపయోగం రాష్ట్రంలోని కవాల్, ఏటూరునాగారం, కిన్నెరసాని, నిర్మల్, కామారెడ్డి, జగిత్యాల జిల్లాల్లోని పులుల కదలికలు సెల్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తారు. వీటితో పాటు మహారాష్ట్ర ఛత్తీస్‌గఢ్ ఉత్తర తెలంగాణ అడవులను ఆంధ్రప్రదేశ్ అటవీ ప్రాంతాలతో కలిపే ఈ మార్గం దేశవ్యాప్తంగా ముఖ్యంగా టైగర్ కారిడార్‌గా గుర్తించి ఆ ప్రాంతాల్లో నిఘా ఉంచనున్నారు. అయితే, పొరుగు రాష్ట్రాల్లో సరైన పర్యవేక్షణ లేకపోయినా, తెలంగాణ మాత్రం నిరంతర మానిటరింగ్ చైన్‌ను ఏర్పరచి ముందడుగు వేయడం సర్వత్రా ప్రశంసలు వ్యక్తం అవుతున్నది. పులుల సంచారం తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్విక్ రియాక్షన్ టీమ్స్ పై ఈ సెల్‌కు ప్రత్యక్ష నియంత్రణ ఉండనుంది. ఇతర రాష్ట్రాల్లో సాంప్రదాయ పద్ధతిలో జిల్లాల అనుమతులతో ఆలస్యం జరుగుతుంది. తెలంగాణలో మాత్రం టైగర్ కమాండ్ సెంటర్ నుంచే నేరుగా టీంలను పంపే విధానాన్ని ఈ విధానంలో అవలంభించనున్నారు. పులులు గ్రామాల వద్ద కనిపించినా, వేటముతాల కదలికలు ఉన్నా, పశువులపై దాడులు జరిగినా, గాయపడిన పులులకు చికిత్స అవసరమైనా - స్పందన మరింత వేగంగా అందేలా వ్యవస్థ రూపొందించి ముందుకు వెళుతున్నారు. శాస్త్రీయ పద్ధతిలో పులుల సంరక్షణ టైగర్లపై రేడియో కాలర్ అమర్చే కార్యక్రమాన్ని కూడా తెలంగాణ ప్రారంభించేందుకు సిద్ధమైందని అటవీ అధికారులు చెబుతున్నారు. కర్ణాటక, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు ఈ విధా నాన్ని ఎక్కువగా వాడుతుండగా, అనుమతి లభించిన వెంటనే తెలంగాణ కూడా ఈ జాబితాలో చేరనుంది. ఈ డేటా మొత్తం టైగర్ సెల్ నుంచే సేకరించి విశ్లేషించబడుతుంది. దాంతోపాటు, జాతీయ టైగర్ లెక్కల్లో తెలంగాణకు అదనపు ప్రయోజనం లభించనుంది. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ లో తెలంగాణకు నూతన సెల్ పెద్దగా సహకరించనుంది. కేవలం రిజర్వుల్లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పులుల కదలిక పెరుగుతున్న వేళ, ఈ సెల్ కీలకంగా మారనుంది. భారతదేశంలో పులుల సంరక్షణకు గట్టి సమన్వయం, సాంకేతిక నిఘా, వేగవంతమైన ఫీల్డ్ స్పందన అవసరమైన ఈ సమయంలో, తెలంగాణ టైగర్ కమాండ్ అండ్ కంట్రోల్ సెల్ జాతీయ స్థాయిలో ప్రాముఖ్యతగల ముందడుగుగా నిలవనుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.అడవులు, అడవుల్లో వన్యప్రాణులను సంరక్షించడమే మా జెండా ఎజెండా: రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.అడవులు, అడవుల్లో వన్య ప్రాణులను సంరక్షించడమే మా ప్రజా ప్రభుత్వం జెండా... ఎజెండా అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారు. వన్య ప్రాణులు ఇతర జీవుల మనుగడ మీద మన ఉనికి ఆధారపడి ఉందనే విషయం మనం నిత్యం గుర్తుంచుకోవాలన్నారు. పర్యావరణ, వన్యప్రాణుల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల్లో మనుషులు, వన్య ప్రాణుల మధ్య తరుచూ జరిగే సంఘరణ్షలు దాడుల నేపథ్యంలో మన తెలంగాణలో ఇప్పటికే పలువురు మనుషులు మరణించారన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కొన్ని క్రూర జంతువులు కూడా ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి నెలకొంటుందన్నారు. ఈ నేపథ్యంలో మనుషుల భద్రత, వన్య ప్రాణుల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు 2019 లోనే పలు కీలక సూచనలు చేసిందన్నారు. వాటిని ఆధారంగా తాము ముందుకు వెళుతున్నట్టు వివరించారు.

## శ్రీ భద్రకాళి దేవాలయంలో వైభవంగా

### శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి క్షేత్రంలో పిలిస్తే పలికే దేవుడిగా భక్తులకు అత్యంత విశ్వాసం కలిగిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవాలయంలో గత నాలుగు రోజులుగా ఎంతో పవిత్రంగా నిర్వహింపబడిన సుబ్రహ్మణ్యయాగం ఈ రోజు పూర్ణాహుతి, వేలాది మంది భక్తుల సమక్షంలో ఎంతో వైభవంగా జరిగిన శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణంతో సుసంపన్నమైంది. రెండు గంటలపాటు శ్రీ వల్లీదేవసేనా ఇద్దరు దేవేరులతో స్వామివారికి జరుపబడిన కళ్యాణోత్సవ తంతు ఆద్యంతం భక్తులకు ఒక దివ్యానుభూతిని కలిగించింది. కళ్యాణోత్సవం అనంతరం 1000 మందికి అన్నదానం జరిగింది. బుధవారం కళ్యాణోత్సవంలో ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు. దేవాలయమును సందర్శించిన భక్తులందరికీ ఆలయ ప్రాంగణంలో తగు సదుపాయాలను ఆలయ ఈ.ఓ రామల సునీత నేతృత్వంలో కల్పించబడ్డాయి.





## మహా రైతు దీక్షలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు హన్మకొండ బాలసముద్రం ఏకశిలా పార్క్ వద్ద బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన రైతు నిరసన దీక్షలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బసవపురం లక్ష్మి నరసయ్య , మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు,కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి వారితో పాటు దీక్షలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ బీజేపీ ప్రధాన డిమాండ్స్రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చెయ్యాలి. ఎకరాకు 15000 రూపాయల చొప్పున రైతు భరోసా డబ్బులు వెంటనే రైతులకు చెల్లించాలి.వరంగల్ రైతు డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి.ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు చేయాలి.రైతులకు క్వింటాల్ కు రూ.500 బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి.అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 30,000 రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి.ఈ దీక్ష కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి ,హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటి రవి , కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి , జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , మాజీ పార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ , మాజీ మేయర్ టి. రాజేశ్వర రావు , వరంగల్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు , రాష్ట్ర నాయకులు శ్రీ రావు పద్మారెడ్డి, డాక్టర్ కాళీ ప్రసాదరావు ,చాడ శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ , శ్రీ రత్నం సతీష్ షా గారు, కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కిసాన్ మోర్చా నాయకులు, రైతు సంఘాలు పాల్గొన్నారు.










# బీసీ రిజర్వేషన్లపై చిత్త శుద్ధి లేని కాంగ్రెస్ పార్టీ

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాలు అమలు చేయాలి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పథకాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నది కాంగ్రెస్ ఆరు పథకాలు అమలు చేయనందుకు నీరసంగా, ఈరోజు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు కరీంనగర్ లోని 63వ డివిజన్ బూత్ నంబర్ 162, 163 164 మరియు 166వ బూత్ లలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, శక్తి కేంద్ర ఇన్చార్జ్ రెడ్డేడ్డి శ్రీనివాస్ (బాలు) ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించడం జరిగింది, అలాగే వాకర్స్ మైదానంలలో వాకర్స్ ను కలిసి వివరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు పబ్బల్ల ఆంజనేయులు, దయ్యాల కరుణాకర్, నేరెళ్ల ధనలక్ష్మి, పెద్ది లావణ్య, వోల్లెం సంజీవ్ కుమార్,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు,



## ఆర్కే గ్రూప్ ఆఫ్ కాలేజెస్ లో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో నవంబర్ 26 భారత 76వ రాజ్యాంగ దినోత్సవం మరియు న్యాయ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఆర్కే ఎస్సార్కే, విఆర్కే కళాశాలలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. సమావేశాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగం యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. నాగరాజు , ఆర్కే గ్రూప్ సీఈవో డా ఎం జైపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భారతదేశం సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక దేశంగా ఏర్పడి అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ప్రపంచంలోనే పేరుగాంచిందని, ఇది ప్రతి ఒక్కరికి అనేక హక్కులను కల్పిస్తుందని అందుకే మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని ఈ గొప్ప రాజ్యాంగాన్ని మనకు ఇచ్చినందుకు బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ గారిని మనం స్మరించుకొని ప్రశంసించాలని తెలియజెప్పారు. అనంతరం విద్యార్థులు అధ్యాపకులు రాజ్యాంగ ప్రతిజ్ఞను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, నవీన్, దత్తాత్రి,శ్రీనివాస్ రెడ్డి, శంకర్, నరేష్, తిరుపతి రెడ్డి, గంగాధర్ వైస్ ప్రిన్సిపల్స్ బాలు, ప్రభాకర్, బాల్ రెడ్డి, రవి, శ్రీధర్, మల్లేష్, చంద్రకళ, శ్రీవాణి, ఎన్ ఎస్ ఎస్ పివోస్ లింగం, నర్సిరెడ్డి, మురళి, రాజు మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.







## భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం

**క్యాదాసి ప్రభాకర్ జిల్లా అధ్యక్షులు,(టి ఏ వై ఎస్ ) ఆధ్వర్యంలో**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ కూడలిలో భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవ సందర్భంగా, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్ ఆధ్వర్యంలో.. ఘనంగా వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది, కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల లక్ష్మణ్, రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్ గజ్జల ఆనందరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ల మహేందర్, రాష్ట్ర కార్యదర్శి మీసాల సాయన్న,జిల్లా ప్రధాన కార్యదర్శులు మానాల నారాయణ, మైసాని మనోహర్, చామనపల్లి చంద్రశేఖర్,జిల్లా కోశాధికారి బీమరపు సతీష్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షమీముద్దీన్, ఉపాధ్యక్షులు హైమద్ బిన్ ఆలీ ప్రధాన కార్యదర్శి ఓసిద్దీన్ ఖాన్, కార్యదర్శి సాజిత్, సీనియర్ నాయకులు గొర్రె రాజన్న న్యాయవాది కన్నూరి సురేష్ , జిల్లా నాయకులు చొప్పదండి సత్యం చిలుమల మహేందర్ వీరా నాథ్ మంద మహేష్ తదితరులు పాల్గొన్నారు,






**బీసీ సంఘాల నాయకులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన**

**కే సి పెద్ది శ్రీధర్ రాజ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**

**కరీంనగర్ ప్రతినిధి (సతీష్)నీలగిరి వార్త**

తెలంగాణ చౌక్లో సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసుపెద్ది శ్రీధర్ రాజు, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి బీసీల ఓట్లతో ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలంగాణలో కులగణన చేపట్టి ఇక్కడ చేపట్టిన కులగణనలో అవకతవకలు ఉన్నాయని బీసీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడితే, రెండోసారి కులగణనను నిర్వహించిన తర్వాత ఆర్ కృష్ణయ్య డిమాండ్ మేరకు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి అసెంబ్లీలో చట్టాన్ని చేసి బిల్లును గవర్నర్, రాష్ట్రపతి దగ్గరకు పంపిన తర్వాత బిల్లు పెండింగ్లో ఉన్నప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీ బిల్లును రాజ్యాంగ సవరణ ద్వారా 9%ష్ట్ర% షెడ్యూల్లో చేర్చి బిల్లుకు చట్టబద్ధత కల్పించే విషయంలో పూర్తిగా విఫలమైందని ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని తీవ్రంగా దుయ్యబట్టారు.బీసీల ఓట్ల ద్వారా గద్దెనెక్కినటువంటి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజులలో బీసీలు తగిన గుణపాఠం చెప్పక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. గత ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాన్నే ఈ ప్రభుత్వం కూడా 42 శాతం అని చెప్పి 22 శాతం తగ్గించి పాత పద్ధతిలో ఎలక్షన్ నిర్వహణకు సిద్ధమైన సందర్భంలో బీసీ సమాజం మొత్తం కూడా దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. బీసీలు తలుచుకుంటే ప్రభుత్వాలను గద్దె దించడం తెలుసు గద్దెను ఎక్కియడము తెలుసునని,కామారెడ్డి డిక్లరేషన్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు బీసీ ప్రజల ఓటు ద్వారా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చాటుకోలేక ఇవాళ 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీసీలను తీవ్ర నిరాశకు, అన్యాయానికి గురిచేసింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీలు నమ్మే పరిస్థితిలో లేరని,బీసీల ఓటు బీసీలకే అనే నినాదంతో ముందుకెళ్లి రాబోయే రోజులలో బీసీల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బీసీ సమాజం మొత్తం ఏకం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా 46 జీవో నెంబర్ రద్దుచేసి ఎన్నికలను వాయిదా వేసి 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఎన్నికలు జరపాలని బీసీ సంఘాలు ముక్తకంఠంతో కోరుతున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రవీంద్ర చారి, ఉమామహేశ్వర్, నరాల శ్రీకాంత్, దిలీప్, భార్గవ్, సందీప్, కిషోర్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన బాలికల గురుకుల కళాశాల ఏర్పాటు చేయాలి

**సిపిఎం కరీంనగర్ నగర కార్యదర్శి గుడికందుల సత్యం**

**కరీంనగర్ ప్రతినిధి (సతీష్) నీలగిరి వార్త**

స్మార్ట్ సిటీగా ఎంపికైన కరీంనగర్ జిల్లా కేంద్రంలో గిరిజన గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సందర్భంగా గుడికందుల సత్యం మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఎస్సీ, బిసి, మైనారిటీ గురుకులాలు ఏర్పాటుచేయడం..అభినందనీయమని అలాగే ఆర్థికంగా అత్యంత వెనకబడి, చదువుకు దూరం అవుతున్న గిరిజన బాలికల కోసం జిల్లా కేంద్రంలో గురుకుల, పాఠశాల మరియు కళాశాల ఏర్పాటు చేయాలని, గిరిజన బాలికలు ఉన్నత చదువులు చదివేందుకు ప్రభుత్వ%శీ% ప్రోత్సహకం అందించి తగిన వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో గిరిజన బాలికలకు కళాశాల ఏర్పాటు చేసేంతవరకు విద్యార్థి, యువజన, గిరిజన, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.వినతి పత్రం అందించిన వారిలో నగర కమిటీ సభ్యులు ఆసంపల్లి వినయ్, నాయకులు పులిపాక సాయికుమార్, కండె రాజు, రాయికంటి శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగం ఒక మహోన్నత గ్రంథం

**- సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

భారత రాజ్యాంగం ఒక మహోన్నత గ్రంథం అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల్ లీగల్ సర్వీసేస్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి న్యాయ దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక దేశాల రాజ్యాంగాల్ని అధ్యయనం చేసిన అనంతరం రూపొందించుకున్న గొప్ప రాజ్యాంగం మనది అని అన్నారు. భారత రాజ్యాంగం వలనే, దేశంలో భిన్న మతాలు, కులాలు, సంస్కృతులు కలిసి ఉన్నాయని అన్నారు. అనంతరం న్యాయవాదుల చేత ఆయన రాజ్యాంగం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రణయ్, ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజెల్లి రాందాస్, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శులు బిగుల్లా శంకర్, మెడిచెల్మల సుమలత, మన్నె గంగాధర్, గజభీంకర్ వెంకటేష్, గురిజెల గోపి మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




## కరీంనగర్ వావిలాల పల్లిలో ప్రత్యక్షమైన నక్క

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ పట్టణం వావిలాల పల్లిలోని శక్తి సోలార్ ఏక వేణి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్యాలయంలో బుధవారం రోజున నక్క ప్రత్యక్షమైంది. కంపెనీ కరీంనగర్ నిర్వాహకులు కటకం సునీల్ రావు ఉదయం కార్యాలయ భవనానికి వెళ్లిన సందర్భంలో అక్కడే ఉన్న పూల కుండీల వద్ద నక్క కనిపించింది. దీంతో వెంటనే సునీల్ రావు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. నక్కను చూడడానికి చుట్టుపక్కల ప్రజలు భారీ ఎత్తున తరలి రావడంతో ఆ నక్క అక్కడినుండి తప్పించుకో పోవడానికి పరుగులు పెట్టింది. అటవీ అధికారులు ఆ నక్క కోసం వెతుకులాట ప్రారంభించారు.



## సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మహోత్సవం

**స్కంద క్షేత్ర ఆలయంలో**

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో.మార్గశిర శుద్ధ సుబ్రహ్మణ్య షష్టి రోజు కుమారస్వామి బజన్మోత్సవాన్ని పురస్కరించుకొని పుట్టినరోజు పండుగ మరియు వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం కామారెడ్డి పట్టణము గుమాస్తా కాలనీ స్కంద క్షేత్రంలో. అత్యంత మనోహరంగా కనుల పండుగ వందలాదిమంది భక్తుల సమక్షంలో జరిగినది భక్తులందరి చేత ప్రముఖ వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మగారు కళ్యాణ సంకల్పమును చేయించడం జరిగినది. ఇందులో పెళ్లి కావలసిన యువతి యువకులు తల్లిదండ్రులు సంతానార్థులు దంపతులు అనేకమంది చుట్టుపక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు దేవాలయ అర్చకులు కమిటీ భక్త బృందము మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముక్కులు చెల్లించుకుని వల్లీ దేవసేన సమేత కళ్యాణసుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహాలను పొందినారు.







## వేములవాడ నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం

**విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా వేములవాడ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా అందరూ కలసి కట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అభ్యర్థి ఎంపిక "సెలెక్ట్ అండ్ ఎలెక్ట్" పద్ధతిలో జరుగుతుందని అందరికీ గౌరవం దక్కేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రతి గడపకు చేరవేయాలని సూచిస్తూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొత్త రేషన్ కార్డులు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం నెలకొన్నదని రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే తమ లక్ష్యమని తెలిపారు గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని అన్నారు. సమావేశంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు







# సనుగుల ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**జోహార్ నరసింహారెడ్డి సార్.....**
**కార్మిక నాయకుడిని కోల్పోయాం**
**కార్మికుల ఆవేదన.....**
**న్యాయవాదిని నరసింహారెడ్డి సార్**
**మాకు ఆదర్శం బార్ అసో**
**జ్ఞాపకాలు.....**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో బుధవారం రోజు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మరియు ప్రముఖ న్యాయవాది . వి . ఎల్ నరసింహారెడ్డి గారికి ఇవాళ అర్పించి అనంతరం. భౌతిక దేహం ముందు అనేకమంది వక్తలు మాట్లాడడం జరిగింది ఈ సభకు సబధ్యక్షులుగా. విజయరామరాజు పోరా కుల సంఘ నాయకులు. పెంచారు అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ. ఆయన విద్యార్థి దశ నుండి కమ్యూనిజం భావాలు కలిగిన వాడని చదువుకున్న రోజుల్లో ఢిల్లీ యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ జెండా పైన ఎన్నికల్లో గెలిచి విద్యార్థుల సమస్యలపై అట్లాగే వారి సొంత ఊరు సిరికొండ నిజాంబాద్ జిల్లా అయిన పార్టీ నిర్మాణ కోసం కామారెడ్డికి రావడం జరిగిందని కామారెడ్డిలో అనేక పోరాటాలు హమాలీల సారా వ్యతిరేక ఉద్యమం. గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ గురించి మరియు కాలేజీ ఆస్తుల కోసం గోదావరి జలాల కోసం పాదయాత్రలు స్థానిక సమస్యల పైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం రంగాచారి నగర్ బతుకమ్మ కుంట వాంబే కాలనీ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ఉద్యమాలు డిగ్రీ కళాశాల ఆస్తుల కోసం అనేక పోరాటాలు నిర్మించిన వ్యక్తిని ఆయన భౌతికంగా దూరంగా ఉన్న ఆయన ఉద్యమాలు సజీవంగా ఉన్నాయని అట్లాగే. ఆయనను నిరుపేద వాకిలని పిలవడం జరిగిందని అట్లాగే మున్సిపల్ కామారెడ్డిలో టెండర్ల విషయంలో అనేక దోపిడీలు జరుగుతున్నాయని కాంట్రాక్టు వ్యవస్థను చేసిన చరిత్ర ఆయనదని కార్మిక సంఘాలను ప్రజాసంఘాలను ఇతర వామపక్ష ఉపాధ్యాయ సంఘాలను అడ్వకేట్ అనేక నిరుపేదల కోసం అట్లాగే తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు భారత కమ్యూనిస్టు పార్టీని తెలంగాణ తీర్మానం చేయాలని రాష్ట్ర నాయకత్వానికి జాతీయ నాయకత్వానికి కరుడుగట్టిన తెలంగాణ వాదిగా ముద్ర వేసుకున్న చరిత్ర నరసింహారెడ్డి గాని ఆమె అన్నారు. కార్మికులకు ఈత కార్మికులు అమాలి కార్మికులు మున్సిపల్ కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు అంగన్వాడీలు ఆశాలు మధ్యాహ్న భోజన కార్మికులు సిమెంట్ హమాలీల కోసం నిరంతరం పోరాటం చేసిన చరిత్ర జిల్లాలో ఆయనదని 40 సంవత్సరాలుగా ఉద్యమాలకు తెలంగాణ




ఉద్యమం కీలకపాత్ర వహించిన ఆయన మరణం తీరనిలోటని ఆమె అన్నారు. అనంతరం ఆయన గురించి సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య . అడ్వకేట్ కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నందర రమేష్ . బహుజన ఐక్యవేదిక కన్వీనర్ సిద్ధిరములు. తెలంగాణ టిటిఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు తోట హనుమాన్లు ఆర్టీసీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ వీడి దాసుగారు బిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ . సిద్ధ రాములు నరసింహారెడ్డి గారి గురించి మాట్లాడడం జరిగింది. పాల్గొన్నవారు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై ఓమయ్య సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ సిపిఐ జిల్లా సాయి కార్యదర్శి బాలరాజ్ మరియు నిజాంబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్ గారు. తెలంగాణ రైతు సంఘం నాయకులు రాజిరెడ్డి ఈశ్వర్ దేవయ్య నాయకులు మల్లేష్ దేవయ్య రాజమణి ఈశ్వర్ సప్న సుధా మానస అనసూయ ఐ ఎఫ్ టు యు. రాష్ట్ర నాయకులు ఎస్ అనసూయ. వెంకటలక్ష్మి సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ కార్మిక సంఘ నాయకులు లక్ష్మణ్ రాజి లక్ష్మణ్ రెడ్డి ప్రభాకర్ వై రాజు ఏ రాజుగారు దీవెన కృష్ణ సాయి ప్రముఖ న్యాయవాదులు వెంకటరామిరెడ్డి గారు ప్రముఖ న్యాయవాది లు వామపక్ష కమ్యూనిస్టు పార్టీ నాయకులు వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాలు కార్మిక సంఘాలు న్యాయవాదులు వేలాది మందితో ఇంటి నుండి లింగాపూర్ స్మశాన వాటిక వరకు అధిక సంఖ్యలో ఆయన అంత క్రియలో పాల్గొనడం జరిగింది నరసింహ రెడ్డి స్థానికంగా మరణించిన ఆయన ఆశయాలు కోసం పనిచేస్తామని నినాదాలతో ర్యాలీగా భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు జరిగింది.

# కూలితే కేసీఆర్ పేరు-మంచిగా ఉంటే ఇందిరమ్మ పేరు

**అధికారులు ఆర్అండ్ బి డిఈ**
**భద్రయ్య మీడియా పరంగా**
**పూర్తిస్థాయిలో పని కాలేదని వివరణ**
**ఇచ్చిన.. పట్టించుకోని ప్రజా ప్రభుత్వం**
**మీకు ధైర్యం ఉంటే... పేదలకు**
**నిర్మించే ఇందిరమ్మ ఇల్లు... పునాది**
**నుండి మొదలుపెట్టండి.**
**కెసిఆర్ హయాంలో అభివృద్ధి**
**అయిన వాటికే రంగులు వేసి**
**ప్రచారం చేసుకుంటున్నారు..**
**ఒకవైపు వేములవాడ రాజన్న క్షేత్రంలో**
**అభివృద్ధి పేరిట నిర్వాసితులు**
**నష్టపోతున్నారు..**
**కెసిఆర్ ప్రభుత్వంలో నిర్వాసితులకు**
**న్యాయం జరిగింది...**
**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో**
**స్పష్టతలేని అభివృద్ధి...**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

భారత రాష్ట్ర సమితి కెసిఆర్ గారి సార్థ్యంలో గత 10 ఏళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ వచ్చిన రెండేళ్లలో మాత్రం కూల్చడం, ఎగబెట్టడం, కుంగడం ఇలా చెప్పుకుంటూ పోతే వారి హయాంలోనే ఇవన్నీ జరుగుతున్నాయనీ వేములవాడ బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా మాజీ సెస్ డైరెక్టర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, నీలం శేఖర్, మారం కుమార్ లు మాట్లాడుతూ కెసిఆర్ గారి హయాంలో జరిగిన అభివృద్ధికి రంగులు వేసి కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో పేదల కోసం గత ప్రభుత్వంలో బస్ డిపో వద్ద డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని సేకరించి దాదాపు 144 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని ప్రణాళిక సిద్ధం చేసి పునాది నుండి స్లాబ్ వరకు నిర్మించిన తరుణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. ఈనాడు వాటికి ఇందిరమ్మ ఇల్లు అని పేరు పెట్టి పేదలకు ఇస్తామని కేవలం వాళ్లకు నచ్చిన వాళ్లకే 144 మంది లిస్ట్ లో పేరు చూపించి.. స్థలాలు లేని దాదాపు 1500ల మంది లబ్ధిదారులకు మొండి చేయి చూపించారు.. అర్హత గల నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మంగళ



వారం రోజున గౌరవ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా అధికారులతో కలిసి పేదలకు ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలను పరిశీలించడానికి వెళ్లారు. కానీ అక్కడ అధికారుల వైఫల్యమో... సమన్వయ లోపము తెలియదు కానీ.. ఒకేసారి చాలామంది ఇంకా అసంపూర్తిగా గత రెండు సంవత్సరాల నుండి ఎలాంటి మరమ్మత్తుపనులు చేయక, రాగడి నేల కావడంతో పూర్తికాని ఫ్లోరింగ్ మీద నిలబడడంతో కూలిపోయింది. దీనిపై ఆర్అండ్ బి డిఈ భద్రయ్య గారు నిన్నటి రోజున వివరణ కూడా మీడియాలో ఇచ్చారు డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం జరిగినప్పుడు కేవలం ఫ్లోరింగ్ సిమెంటు, కాంక్రీటు కలుపుకోవడానికి మాత్రమే నామమాత్రంగా వేసామని తెలిపారు. పూర్తిస్థాయిలో ఫ్లోరింగ్ నిర్మాణం కాలేదని వారే స్పష్టంగా చెప్పారు. కూలితే కేసీఆర్ పేరు.. లేదంటే కాళేశ్వరం పేరు తీయడం కాంగ్రెస్ వాళ్లకు అలవాటైపో యింది మీకు ధైర్యం ఉంటే అధికారులతో విచారణ చేపట్టి నాణ్యత లోపించినట్లయితే పునాది నుండి మొదలుపెట్టి పూర్తి చేసి అర్హులకు ఇందిరమ్మ పేరు పెట్టి ఇల్లు ఇవ్వండి మేము కూడా అభివృద్ధినీ స్వాగతిస్తాం మరొకసారి చెబుతున్నాం మళ్లీ కేసీఆర్ పేరు పెట్టి కాళేశ్వరం పేరు పెట్టి ఆరోపణలు చేసినట్లయితే సహించబోమని మీడియా ద్వారా హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు జోగిని శంకర్, ముద్రకోల వెంకన్న, నాయకులు వాసాలా శ్రీనివాస్, అంజద్ పాషా ఉమర్ సత్యనారాయణ రెడ్డి, మంత సందీప్ దమ్మ భాస్కర్ రాకేష్, రఫిక్, షాహిద్, అసద్, మేడిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్. అంబేద్కర్ విగ్రహంకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు

**76 వ భారత రాజ్యాంగ దినోత్సవం**
**సందర్భంగా హైదారాబాద్ ట్యాంక్**
**బండ్ చౌరస్థాలో**
**46 జీవో రద్దుకై డిమాండ్ చేస్తూ,**
**అంబేద్కర్ సంఘాలు చేపట్టిన**
**ధర్నాలో పాల్గొన్న బీసీ నేతలు!**
**పొలాస నరేందర్ రాష్ట్ర నేత బీసీ**
**సాధికారిత సంఘం**
**పొలాస వాసు రాష్ట్ర నేత బీసీ**
**సాధికారిత సంఘం**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

76 వ భారత రాజ్యాంగ దినం దేశప్రజలందరికి న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26 న ఆమోదించబడిన శుభసంధర్భంగా హైద్రబాద్ లోని ట్యాంక్ బండ్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నేతలు పొలాస నరేందర్, పొలాస వాసు తదితర సంఘ నేతలు పులాలలను వేసి,ఘనంగా నివాళులు అర్పించారు బీసీ బిడ్డ లందరం రాజ్యాంగ రక్షణకు పూనుకోవాలని రాజ్యాంగం నీడలో మన బీసీ హక్కులను దక్కించుకోవాలని,ఈ రోజు మనం రాజ్యాంగం ఇచ్చిన హక్కులను, గుర్తు చేసుకుంటూ, మన బాధ్యతలను మరింతగా నెరవేర్చుకోవాలని, దేశ అభివృద్ధి, ప్రజాసౌమ్యం బలపరచడంలో ప్రతి పౌరుడి పాత్ర అమూల్యమని రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నేతలు పొలాస నరేందర్, పొలాస వాసులు అన్నారు. చివరకు 46 జీవోతో పార్టీపరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల షెడ్యూల్, ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి రిజర్వేషన్లను అధికారికంగా ఖరారు చేయించారని,గత స్థానిక ఎన్నికల్లో బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే,నేడు తప్పుల తడకలతో బీసీలకు కేవలం 17 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించడం జరిగినందున, జీవో 46 రద్దు చేయాలని ,బీసీ సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్లోని ట్యాంక్ బండ్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత భారత రత్న అంబేద్కర్ విగ్రహం ముందు చేపట్టిన ధర్నా కార్యక్రమాల్లో రాష్ట్ర బీసీ నేతలు నరేందర్ శ్రీనివాసులతో పాటుగా పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.



# ఘోర రోడ్డు ప్రమాదం

**సంకేపల్లి ఆరేపల్లి మధ్య ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ**
**భర్త మృతి భార్య పరిస్థితి విషమం**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి ఆరేపల్లి మధ్య ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది ద్విచక్ర వాహనంపై వేములవాడ వైపు వస్తున్న దంపతులను కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ ఢీ కొట్టడంతో దంపతులు ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి ద్విచక్ర వాహనాదరుడికి మృతి భార్య పరిస్థితి విషమం స్థానికులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నారు ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది మూడు సంవత్సరాల పాప కాలు విరిగింది స్థానికులు అంబులెన్స్ ఫోన్ చేసి హాస్పిటల్ కు తరలించరు.



# ఐవీఎఫ్ తెలంగాణ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఐవీఎఫ్ టీమ్

**ఐవీఎఫ్ తెలంగాణ ఆధ్యాత్మిక**
**కమిటీ చైర్మన్ అంజయ్య స్వామి**

నీలగిరి వార్త ప్రతినిధి



ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు టీపీసిసి జనరల్ సెక్రెటరీ శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా కి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నేషనల్ సీనియర్ వర్కింగ్ ప్రెసి డెంట్ గా నియమితులైన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన భువనగిరి టీమ్ పబ్బ చంద్రశేఖర్ గుప్తా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐవీఎఫ్ తెలంగాణ ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ అంజయ్య స్వామి మరియు ఐవీఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుకుటపు రాజశేఖర్ టీం కుక్కడం చంద్రశేఖర్ రాజశేఖర్ ఐవిఎఫ్ భువనగిరి కార్యదర్శి బిజ్జాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హుండీ ఆదాయం రూ.94,29,209.00 మిశ్రమ బంగారం 067 గ్రాముల 500 మిల్లీగ్రాములు మిశ్రమ వెండి 4 కిలోలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవి ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం లో జరిగిన హుండీ లెక్కింపు వివరములు.
హుండీ ఆదాయంమొత్తం నాణెములు/నగదు ఆదాయం రూ.94,29,209.00మిశ్రమ బంగారం:067 గ్రాముల 500 మిల్లీగ్రాములు మిశ్రమ వెండి: 4 కిలోలులెక్కింపులో పాల్గొన్న వారు కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి ఏఈఓలు పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది భద్రత ఏర్పాట్లు ఎస్పీఎఫ్ హోమ్ గార్డులు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సేవా కార్యక్రమం శివరామకృష్ణ భజన మండలి సర్వసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను అందించి సంతకాలు సేకరణ

**కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ ఆదేశాలతో**
**వేములవాడ బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ ఆదేశాలతో ఈవేములవాడ పట్టణంలోని అన్ని వార్డులలో బూత్ స్థాయి అధ్యక్షులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో ప్రభుత్వంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలలో అమలు పరచడంలో వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను వారికి అందించి వారి సంతకాలు సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికలలో బిజెపికి మద్దతు ఇచ్చి బిజెపి బలపరిచిన వారిని గెలిపించి పట్టణాల అభివృద్ధికి సహకరించాలని రాపల్లి శ్రీధర్ కోరారు భగవంతరావునగర్ లో రేగుల శ్రీకాంత్ నరసయ్య మామిడ్ల లక్ష్మి రాజం చందనం సత్తయ్య బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇండియన్ కాన్స్టిట్యూషన్ దినోత్సవం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇండియన్ కాన్స్టిట్యూషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆర్ శేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజల జీవన విధానాన్ని దేశం యొక్క ఆర్థిక సాంఘిక సామాజిక విషయాలను గురించి తెలియజేస్తుందని వివరించారు భారతదేశంలోనీ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆస్తులను, ప్రభుత్వ సంస్థలను సంరక్షించాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన స్పీచ్ కాంపిటీషన్ లో ఏ. అమూల్య మొదటి బహుమతి. జి యామిని రెండవ బహుమతి బి అభినయ మూడవ బహుమతి పొందారు ఈకార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆర్ శేఖర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్ మరియు అధ్యాపక మరియు అధ్యాపాకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ భీమేశ్వర స్వామి ఆలయంలో హెూంగార్డులకు ఈఓ సూచనలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులకు ఆలయ ఈఓ ఎల్. రమాదేవి పలు సూచనలు చేశారు ఆలయంలోకి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, డ్యూటీ పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని భక్తులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు ఆలయంలోని ఉద్యోగులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## మారం ప్రవీణ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ రచయిత గాయకులు బుర్ర సతీష్ గౌడ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ప్రముఖ ఆర్టిస్ట్ మారం ప్రవీణ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించినటువంటి ప్రముఖ రచయిత గాయకులు బుర్ర సతీష్ గౌడ్ ప్రవీణ్ కుటుంబానికి కళాకారులందరూ అండగా ఉంటామని వారి తండ్రి చిత్రపటానికి నివాళులు అర్పించారు ఇచట కళాకారులు ఆర్టిస్టులు తదితరులు పాల్గొన్నారు




## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ కి పూలమాలలు

నివాళులు ఘనంగా అర్పించడం జరిగింది.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**



భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారుయావత్తు ప్రపంచానికి దేవుడైన టువంటి బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ . ఈ యొక్క రాజ్యాంగాన్ని రాయకపోతే మన యొక్క బతుకులు ఇలా ఉండేవి కావు భారత రాజ్యాంగాన్ని రచించి 76 సంవత్సరాలు గడిచినది ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసీలు అందరూ కలిసి ఐకమత్యంగా ఉండి పోరాడాల్సిన అవసరము ఎంతైనా ఉన్నదిఅంబేద్కర్ ఒకదళిత వర్గాలకి కాకుండా ఆయన పొందుపరిచినటువంటి రాజ్యాంగంలో అన్ని కులాలకు సంబంధించిన అంశాలను పెట్టి ప్రపంచానికి తెలిసేటట్టుగా కృషి చేసిన దేవుడుబాబాసాహెబ్ అంబేద్కర్ కులాలను మతాలను వాడుకోకుండా అంద రూ సమానంగా ఉండాలని ప్రపంచానికి చెప్పిన దిక్సూచి ఆయన అని తెలియ పరుస్తున్నాము ఇకనైనా మనలో ఉన్న మూర్ఖోత్వాన్ని వదిలిపెట్టి అంబేద్కర్ ఆశలను సాధించే దిశగా ప్రతి ఒక్కరు కూడా పనిచేసే అవసరం ఉందని తెలియపరుస్తున్నాముఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజలందరూ ఏకమై ఈ యొక్క మార్గంలో నడవాలని సూచిస్తున్నాము అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి గ్రామాలలోకి తీసుకెళ్లే అంబేద్కర్ గారి గురించి వివరించడానికి చెప్పటానికి అందరూ ముందుకు రావాలని కోరుతున్నాము.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని ఏరియా జిఎం కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిఎం ఎన్.రాధాకృష్ణ కార్యాలయంలోని సిబ్బందితో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అధికారులు, ఉద్యోగులతో కలిసి రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతు భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు గుండె వంటిదని అన్నారు. ప్రతి భారత పౌరుడు అనుసరించాల్సిన ప్రాథమిక విలువలు, హక్కులు, బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించిన గొప్ప పత్రం మన రాజ్యాంగం అని అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందించిన ప్రగాఢ పరిజ్ఞానం, దూరదృష్టి, సమానత్వ భావజాలం నేటికీ ప్రతి భారతీయుడికి స్ఫూర్తి అని అన్నారు. రాజ్యాంగం అందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించడానికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగి తమ విధుల్లో పారదర్శకత, నిజాయితీ, సమానత్వం వంటి రాజ్యాంగ విలువలను పాటించడం అత్యంత అవసరం అని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కార్యరూపంలో పెట్టినప్పుడే సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం మరింత బలపడతాయి అని ప్రతి ఒక్కరూ రాజ్యాంగంలోని హక్కులను కాపాడుకోవడం తోపాటు, తమ పై ఉన్న బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జిఎం జి.ఎల్ .ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం జాయింట్ సెక్రెటరీ రవి, డీ.జీ.ఎం పర్సనల్ సి.హెచ్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఏరియా ఈ అండ్ ఎం భగవతీ జ, ఎఫ్ అండ్ ఏ, డి జి ఎం, ప్రసాద్, ఐ.ఈ.డి (ఎస్.సి) కిరణ్ కుమార్, ఎస్టేట్ అధికారి వెంకట్ రెడ్డి, సీనియర్ పి.ఓ శంకర్, ఫిట్ సెక్రటరీ గీతిక సిబ్బంది పాల్గొన్నారు.




## దొంగతనం కేసులో వ్యక్తి అరెస్ట్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ఆంజనేయ స్వామి ఆలయంలో దొంగతనం చేసిన నిందితుడని అరెస్ట్ చేసినట్లు మందమర్రి పట్టణ సిఐ శశిధర్ రెడ్డి వెల్లడించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని హనుమాన్ ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి రెండు హుండీలు పగలగొట్టి మూడు వేల రూపాయలు నగదు ఎత్తుకెళ్లినట్లు సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు. పట్టణ పోలీసులు చాకచక్యంగా నిందితుడిని గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడు రవి తాగుడుకు బానిసై డ్యూటీలు చేయకుండా మద్యం మత్తులో ఆలయంలో దొంగతనం చేసినట్లు తెలిపారు. పట్టణ ఎస్సై రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్స్ జంగు, రాకేష్, మహేష్ లను సిఐ శశిధర్ రెడ్డి అభినందించారు.



# కేంద్రం పై మండిపడ్డ కార్మిక సంఘాలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



కార్మిక వ్యతిరేక 44 చట్టాల నుంచి నాలుగు చట్టాలను అమలు చేసి కార్మికులను బానిసత్వం చేయడానికి కంకణబద్ధులైన కమలనాథులు కార్మికుల ఉనికి లేకుండా చేస్తున్నారని కార్మిక సంఘాలు ఆరోపించారు. బుధవారం మందమర్రి ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ఏ.ఐ టి.యు.సి, ఐ.ఎన్.టి యు.సి సి.ఐ.టి.యు, టీ.బీ.జీ.కే.ఎస్ కార్మిక సంఘాల అధ్వర్యంలో ధర్నా చేపట్టారు. భారత పారిశ్రామిక రంగాన్ని దేశ విదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలు తొలగించి నాలుగు చట్టాలను కోడ్ లుగా మార్చిందని అన్నారు. కార్మిక లోకం పై జరుగుతున్న కుట్రకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఐక్య పోరాటాల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి నల్ల నేల ప్రతిఘటనల ప్రదర్శనలు ద్వారా నిరసన తెలుపాలని అన్నారు. లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా పోరాటానికి సిద్ధం అవుతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఒక పక్కన బొగ్గు బావులను ప్రవేటీకరణ చేస్తూ కార్మిక సంఘాల ఉనికి లేకుండా చేయడం పిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ తీసుకు రావడం జరుగుతుందని అన్నారు. 51% ఓట్లు వచ్చినటువంటి సంఘాలనే గుర్తింపు సంఘంగా కొనసాగించే విధంగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి అని అన్నారు. ఎనిమిది గంటల పని కోసం వేయి మంది ప్రాణాలు త్యాగం చేసి సాధించుకున్న హక్కుని తొలగించి 12 గంటల పనిని చేసే విధంగా ప్రయత్నం జరుగుతుందని అన్నారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని 44 చట్టాలను కాపాడాలని ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సలేంద్ర సత్యనారాయణ, అక్బర్ అలీ, దాగం మల్లేష్, భీమనదుని సుదర్శన్, జెట్టి మల్లయ్య, మేడిపల్లి సంపత్, కాంపల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, నరేందర్, భిక్షపతి, ఎస్. వెంకటస్వామి, రామగిరి రామస్వామి, డి.సురేష్, ఆదర్శ్, శ్రీధర్, జడల ప్రవీణ్, వెంకట్ రమణ, బెల్లం అశోక్ పాల్గొన్నారు.

## రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత ఉన్నతమైనదిగా కీర్తించబడుతున్నది - రాజలింగు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సిబ్బందితో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ తుంగపిండి రాజ లింగు మాట్లాడుతు డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రచనలో చేసిన అపారమైన కృషిని, దూరదృష్టిని, సామాజిక న్యాయం కోసం చేసిన నిరంతర పోరాటాన్ని వివరించారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత ఉన్నతమైనదిగా కీర్తించ బడుతున్నది అని అన్నారు. అత్యంత సమగ్ర, ప్రజాస్వామ్య మరియు హక్కులను పరిరక్షించే రాజ్యాంగాలలో ఒకటిగా నిలవడానికి అంబేద్కర్ పాత్ర అమోఘమని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, సామాజిక న్యాయం వంటి మూల సూత్రాలను ఆచరణలో పెట్టాలని, రాజ్యాంగం కేవలం పుస్తకాల్లో ఉండే పత్రం కాదని, అది ప్రజల ప్రవర్తనలో ప్రతిఫలించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతలను నిర్వర్తించాలని కోరుతూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పి. కృష్ణ ప్రసాద్, టి. రాజేశ్వరి, ఏ.రాణి, ఈ.వసంత్, ఏ.రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్య షష్ఠి పూజలుసుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినం సందర్భంగా షిర్డీ సాయి బాబా మందిరం నెహ్రు బజార్,

**మార్కాపురం నవంబర్ 26 నీలగిరి వార్తా ప్రతినిధి.**

మార్కాపురం నందు వెలిసిన చంద్రమౌళీశ్వర దేవాలయం నందు గత పదకొండు రోజులు నుండి శాశ్వత ఉభయ దారులైన శ్రీనాథ్ వీరి సతీమణి పద్మావతి మేడం సీడీపీఓ. మార్కాపురం కుటుంబ సభ్యులు భక్తి శ్రద్ధ లతో పాల్గొని మందిరం ప్రధాన అర్చకులు మైలటూరి రవిశంకర శర్మ బ్రహ్మత్వం లో మంగళ వారం శ్రీ వల్లీ సమేత సుబ్రహ్మణ్యం స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగినది, తదుపరి సుమారు 500 మంది కి అన్నదానం జరిగినది ఈ రోజు సుబ్రహ్మణ్యం షష్ఠి సందర్భంగా ఈ రోజు బుధవారం ఉదయం నుండి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం తదుపరి గణపతి హోమము, సుబ్రహ్మణ్యం హోమము జరిపి పూర్ణహుతి జరిగినది సుమారు 600 మంది భక్తులు పాల్గొన్నారు అన్న ప్రసాదం నిర్వహించడం జరిగినది. మందిరం ప్రధాన కార్యదర్శి గోపాలుని హరి హర రావు, కోశాధికారి నాగరాజు, కమిటీ సభ్యులు పవన్ గోపాలుని కృష్ణ మోహన్, గోపిశెట్టి కొండయ్య, పాలగిరి వెంకటేశ్వర రెడ్డి,తదితర సభ్యులు మహిళా సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు,మందిరం మేనేజర్ సతీష్ నాయుడు పర్యవేక్షణ చేసారు.



## ఎల్లారెడ్డి వైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవమైన

సిద్ది శ్రీధర్ కు గుప్తా అభినందనల వెల్లువ.



ఎల్లారెడ్డి వైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సిద్ది శ్రీధర్ గుప్తాకు పలువురు అభినందనలు తెలిపారు. కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ముత్యపు సుదర్శన్ గుప్తా, కంచర్ల లింగం గుప్తా, ఓరవిట్టల గుప్తా, త్యార్ల ప్రసాద్ గుప్తా, ఉప్పల సంతోష్ గుప్తా, ముస్త్యాల పార్థసారథి గుప్తా, ముప్పిడి భైరవ మూర్తి గుప్తా, ఆర్యవైశ్య మహాసభ జిల్లా పిఆర్ఓ కొండా శైలేంద్ర గుప్తా, పుండరి రాజు గుప్త, చిదుర కృష్ణ గుప్త,వంగపల్లి కాశి గుప్తా, భోందుగుల నగేష్ గుప్తా, గోరంటి సాయినాథ్ గుప్తా పలువురు సీనియర్ నాయకులు యువ నాయకులు సిద్ది శ్రీధర్ కు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## క్యాతన పల్లిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ గదే రాజు అధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ గదే రాజు మాట్లాడుతు నవంబర్ 26 తేదీన 1949లో భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు అని నేటికి 76 ఏళ్లు పూర్తి చేసుకున్నాం అని అన్నారు. రాజ్యాంగం యొక్క మౌళిక స్వరూపము ప్రాముఖ్యతను భారత దేశ పౌరులు అందరూ విధిగా పాటిస్తూ దేశం యొక్క సమగ్రతను పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.సతీష్, ఇంచార్జ మేనేజర్ రెవెన్యూ ఆఫీసర్ మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## న్యాయ విజ్ఞాన సదస్సు

**కొవ్వూరు నీలగిరి వార్తాపదనిది**

కొవ్వూరు నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల న్యా య సేవ సంస్థ కొవ్వూరు వారి ఆధ్వర్యంలో తిరుమల స్కూల్ కాపవరం నందు బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమని కి ముఖ్య అదితి గా సీనియర్ సివిల్ జడ్జి జి. వి. ఎల్. సరస్వతి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతు నవంబర్ 26 వ తారీఖున భారత రాజ్యాంగం అమలు లో కి వచ్చింది అని ప్రతి సంవత్సరం నవంబర్ 26 తేదీని రాజ్యాంగ దినోత్సవం జరుపుకోంటారని భారత రాజ్యాంగరచన కు ఎంతోమంది మహనుభావులు కృషి చేసారు. భారత రాజ్యాంగ రచనకు డాక్టర్ బి. అర్. అంబేద్కర్ ఎంతోకృషి చేసారు అని అన్నారు భారత రాజ్యాంగం ఎంతోపెద్ద దని రాజ్యాంగం లో చాలా ఆర్టికల్ లు పొందు పరచిరని అన్నారు. భారత ప్రజలహక్కులు మరియు విధులను గురుంచి న్యాయ పరమైన అంశాలను భారత రాజ్యాంగం లో పొందు పరచిరని అన్నారు. విద్యార్థుల కు భారత రాజ్యాంగం పై డిబేట్ నిర్వహించి పాల్గొన్నా విద్యార్థుల కు బహుమతులు అంది చారు. అలాగే ఈ రోజు వరకట్నవ్యతిరేకదినో త్సవం కూడా అని అన్నారు. వర కట్నము తీసుకోవడం చట్ట రీత్యా నేరం అని అన్నారు. ఈ కార్యక్రమం లో న్యాయ వాదులు వై. ప్రకాష్ ప్రకాష్ వి. అర్.వి. ప్రసాద్ పి. హరీష్ తిరుమల స్కూల్ ప్రీన్సిపాల్ టీచర్లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎన్నికకు అభిప్రాయ సేకరణ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు కార్యకర్తల అభీష్టం మేరకే కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం...తూర్పుగోదావరి జిల్లా అబ్జర్వర్ అధిత స్వప్నకార్యకర్తల మనోభీస్టాన్ని తెలుసుకుని పార్టీ గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి సంస్థాగత నిర్మాణం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా పరిశీలకులు, జార?ండ్ మాజీ ఎమ్మెల్యే అధిత స్వప్న, ఏఐసీసీ కార్యదర్శి అంబా ప్రసాద్ లు అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుల ఎన్నికలలో బాగంగా మంగళవారం కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో ఏఐసీసీ సభ్యురాలు అమర్ జహాబేగ్ స్వగృహంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని పార్టీలకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్ష పదవి ఎన్నిక కార్యకర్తల అభిప్రాయం మేరకు జరుగుతుందన్నారు. పార్టీని నిలబెట్టింది కార్యకర్తలే అని, వారి అభిప్రాయాలకు విలువ ఉంటుందని, నిరభ్యంతరంగా వారి అభిప్రాయాలు తెలుపవచ్చన్నారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలన్న ఉద్దేశ్యంతో రాహూల్ గాంధీ ఆదేశాలతో పరిశీలకులుగా రావడం జరిగిందని, పార్టీ కోసం పనిచేస్తున్నామని భావిస్తే వారు నేరుగా తమ దరఖాస్తులను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వేశ్వరరెడ్డి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ రఫీయుల్లా బేగ్ కొవ్వూరు నియోజకవర్గం కోఆర్డినేటర్ మహమ్మద్ ఫసి ఉల్లా బేగ్ నిడదవోలు నియోజకవర్గ ఇంచార్జి మేడవరపు భద్రం దొర, బచ్చు బుజ్జిబాబు, సుంకర వెంకటేశ్వర రావు, మట్టా సుబ్బారావు, గెల్లా భాస్కరరావు, పాలగుర్తి మణి, కార్యకర్తలు పాల్గొన్నారు




# పోలవరం లేకుండా పోలవరం జిల్లా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నూతన జిల్లాల ఏర్పాటులో చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పోలవరం ఏజెన్సీ ప్రాంత ప్రజలను మోసం చేసిందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నంబూరి శ్రీమన్నారాయణ ఎద్దేవా చేశారు. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసేటటువంటి జిల్లాకు పోలవరం పేరు పెట్టి పోలవరం నియోజకవర్గంలోని ఏజెన్సీ మండలాలను కలపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది చాలా విచిత్రం. రంపచోడవరం కేంద్రం గా ఏర్పడే నూతన జిల్లా పేరు పోలవరం. రంపచోడవరం ఒక్క నియో జకవర్గంలోనే పోలవరం జిల్లా కేంద్ర ఏర్పాటు చేయడం కూడా చాలా చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుందని, పోలవరం ప్రాంత మన్యం ప్రజలను కలపక పోవటంలో ఆంతర్యం ఏమిటో? ప్రభుత్వం ఆలోచన ఏమిటో? దీని వెనక కుట్ర ఏమిటో? ప్రజలకు పలు సందేహాలు ఏర్పడుతున్నాయి. గిరిజనేతర నాయకుల ఆధిపత్య శక్తుల ప్రభావం ప్రభుత్వం నిర్ణయం వెనుక ఉందని సందేహం కలుగుతుంది. పోలవరం నియోజకవర్గం లోని మన్యం మండలాలను రంపచోడవరం కేంద్రంగా ఏర్పడే జిల్లాలో కలపకపోవడం ఆన్యాయం. వారిని ఏలూరు జిల్లాలోనే ఉంచడం అన్యాయం. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి. ఇది చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం మతిలేని నిర్ణయం. పోలవరం నియోజకవర్గ మన్యం ఆదివాసి ప్రజల ఆశలు ఆకాంక్షలకు వ్యతిరేక నిర్ణయం. చంద్రబాబు కూటమి ప్రభుత్వం మతిలేని నిర్ణయాలతోటి మన్యం ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారు. పోలవరం కేంద్రంగా మన్యం జిల్లాని ఏర్పాటు చేసిన పర్వాలేదు. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసిన పర్వాలేదు. కానీ మన్యం ప్రాంత ప్రజలందరూ ఒకే జిల్లా గొడుగు కిందకు తీసుకురావడం అనేది చాలా అవసరం ఉన్నది. దీనికి చాలా ప్రాముఖ్యత ఉంది. పాలనాపరంగా గాని ప్రభుత్వపరంగా తీసుకునే నిర్ణయాల్లో ఆదివాసి ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు గాని మన్యం ప్రాంత ప్రజలందరూ ఒకే జిల్లా కేంద్రంలో ఉంటే ఉపయోగకరంగా ఉంటుంది. వారి సమస్యలు అన్నీ కూడా ఆదివాసి సమస్యలే. ఆదివాసి చట్టాల ప్రకారం పరిష్కారం చేయాలి. కావున చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి పెట్టి రంపచోడవరం నియోజకవర్గం మరియు పోలవరం నియోజకవర్గంలోని మన్యం ప్రాంతం మండలాలను ఒకే జిల్లా కేంద్రంలో తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాము. మన్యం జిల్లా ఏర్పాటు చేయాలని పోలవరం నియోజకవర్గంలోని మన్యం మండల ప్రాంతం ప్రజల చిరకాల కోరిక. ఇది ప్రజాసామికమైనది మన్యం ప్రజల ప్రజాస్వామ్య డిమాండ్ ను ప్రభుత్వం తక్షణమే ఆమోదించి అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు.



# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రిటైర్డ్ వెల్ఫేర్ ఆఫీసర్, దళిత నాయకులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుమాక జయరాజు మరియు దళిత నాయకులు కొప్పాక జవహర్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గచిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించరు అనంతరం రాజ్యాంగ ప్రవేశిక పీఠిక ప్రతిజ్ఞ చేయించడం జరిగినది.వారు మాట్లాడుతూ 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించడం జరిగినది.76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి యొక్క విశిష్ట సేవలను కొనియాడారు. సమాజంలో వివిధ వ్యక్తులకి ఆయన చేసిన సేవను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని భారత రాజ్యాంగం యొక్క ఆవశ్యకత భారతదేశానికి ఏ విధంగా ఉన్నతికి దోహదం చేసిందో భారత ప్రజలను సమగ్రతగా ఉండడానికి జాతి అంతా సమైక్యత ఐక్యతతో కలిసి మాట్లాడడానికి భారత రాజ్యాంగం ఎంతగానో దోహదపడుతుందని ఆనాటి నాయకులకు కృషి వల్ల భారత రాజ్యాంగం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఏర్పడడానికి దోహత పడింది ప్రపంచ అగ్ర దేశాల స్థాయికి నిలబడడానికి ఎంతో రాజ్యాంగం కృషి చేసిందని,అంబేద్కర్ కృషి ఫలితమే భారతదేశం అత్యున్నత స్థాయికి చేరిందని అనేక జాతులు అనేక మతాలు ఉన్నప్పటికిని అందరూ ఐక్యత ఉండడానికి భారత రాజ్యాంగం ఎంతో దహత పడిందని నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా రాజ్యాంగానికి సంబంధించి నటువంటి పుస్తకములు ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కే సుగుణ కుమారి ఆర్యవైశ్య సంఘం నాయకులు మద్దుల సత్యనారాయణ , రజక కార్పొరేషన్ డైరెక్టర్ చింతపల్లి సతీష్ న్యాయవాది ఉప్పల కృష్ణ పాఠకులు విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మార్కాపురం జిల్లాలో దర్శి విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ జావీద్ అన్వర్ మనవి

**నూతన జిల్లాను స్వాగతిస్తున్నాం.**

**మార్కాపురం జిల్లా నుండి.**

**దర్శిని ఎందుకు**

**మినహాయించారు?**

**మార్కాపురం నవంబర్ 26**

**నీలగిరి వార్త ప్రతినిధి.**

కొత్త జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో దొనకొండ,కురిచేడుదర్శి స్వార్థ రాజకీయాలే కారణం.మార్కాపురం. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాలలో వెనుకబడిన పశ్చిమ ప్రకాశాన్ని మార్కాపూర్ కేంద్రంగా నూతన జిల్లా గా ఏర్పాటు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తమ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.అదే సందర్భంలో నూతన జిల్లాలో అంతర్భాగంగా ఉంటుందనుకున్న దర్శి నియోజకవర్గాన్ని ఆకస్మికంగా అప్పటికప్పుడు పాత ఒంగోలు జిల్లాలో కొనసాగిస్తున్నట్లు మంత్రి వర్గ ఉప సంఘం తీర్మానం చేయడం అన్యాయమని అన్నారు.త్వరలో జిల్లా కానున్న మార్కాపురం పట్టణానికి కోత వేటు దూరంలో ఉన్న దొనకొండ, కురిచేడు మండలాల ప్రజలు గత ఏడు దశాబ్దాలుగా పడ్డ ఇబ్బందులనే మళ్లీ పడాల్సి వస్తుందని ఆయన ఆందోళన చేశారు. నూతన జిల్లా ఏర్పాటు శాస్త్రీయ బద్ధంగా జరగలేదని, ఇది కేవలం రాజకీయ నాయకుల స్వార్థం కోసం నాయకుల రాజకీయాలు అనుగుణంగా దర్శిని విడగొట్టడం జరిగిందని విమర్శించారు.జిల్లా ఏర్పాటూలో సముతుల్యత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంగోలు, కందుకూర్, కొండేపి, అద్దంకి, సంతనూతలపాడు, దర్శి మొత్తం 6 నియోజకవర్గాలతో ఒంగోలు జిల్లా ఏర్పాటు కానుండగా, మార్కాపురం, వై. పాలెం, గిద్దలూరు, కనిగిరి కలుపుకొని కేవలం 4 నియోజక వర్గాలతోనే మార్కాపురం జిల్లా ఏర్పాటు కానుందని అన్నారు. ఒంగోలు జిల్లాలో కందుకూరు నియోజక వర్గం లోని రామయ పట్నం పోర్టు, నూతలపాడు నియోజకవర్గంలోని గ్రానైట్ పరిశ్రమ, దర్శి నియోజకవర్గం లోని దొనకొండ ప్రాంతంలో ఏర్పాటు కానున్న పారిశ్రామిక కారిడార్ ఇవన్నీ కూడా ఒంగోలు జిల్లాలోనే ఉంటాయని ఆయన అన్నారు. పేరుకు మాత్రమే మార్కాపూర్ జిల్లా ఇస్తున్నారు తప్ప, అభివృద్ధికి సంబంధించి ఏ ఒక్కటి చెప్పుకోదగ్గది లేదని, వస్తుందనికున్న దర్శి లేకుండా చేశారని విమర్శించారు. పారిశ్రా మికంగా అంతో, ఇంతో అడుగులు వేస్తూ జిల్లా కేంద్రానికి ప్రక్కనే ఉంటుం దనుకున్న దొనకొండ కూడా ఒంగోలు జిల్లాలోనే కలిసిపో తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పరిపాలన సౌల భ్యం కోసమే నూతన జిల్లాలను ఏర్పాటు చేశామని చెప్పుకు ంటున్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల మనోభా వాలను గౌరవించి దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలని , లేనిచో తమ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుడుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు సయ్యద్ జావిద్ అన్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలియపరిచారు



# ఘనంగా సుబ్రమణ్య స్వామి షష్టి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో బుధవారం సుబ్రమణ్య స్వామి షష్టి వేడుకలు ఘనంగా జరిగాయి ఐ పంగడి గ్రామంలో ఉన్న సుబ్రమణ్య స్వామికి పంచామృతాలతో అభిషేకం ప్రత్యేక పూజా లు అర్చనలు ఆలయ అర్చకులు చేశారు. గ్రామస్తులు చుట్టుపక్క గ్రాముల భక్తులు అధిక సంఖ్యలో హాజరై సుబ్రహ్మణ్యం స్వామి దర్శనం చేసుకున్నారు. ఐ పంగిడి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ దాతలు శ్రీ పొట్రు కృష్ణమోహన్ శ్ లక్ష్మి మారుతి ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ సుబ్రమణ్య స్వామికి ప్రత్యేక పూజలు చేయించారు ఆలయమునందు భజన సమాజం మరియు కోలాటం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొట్రు కృష్ణమోహన్ పోలోతు సత్యనారాయణ వేత్సా భాస్కర రావు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పోలోతు రమేష్ కొనకల్ల రాజేష్ ఆతుకూరి జనసేన యువత కాసంశెట్టి దుర్గాప్రసాద్ కాసంశెట్టి సత్యనారాయణ కాసంశెట్టి శ్రీనివాస్ బలం దేవి దుర్గాప్రసాద్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# అన్నదాతల సంక్షేమానికి ప్రాధాన్యం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐపంగిడి అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ అన్నారు. కొవ్వూరు మండలం ఐపంగిడ గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు రైతన్న మీ కోసం కార్యక్రమంని జొన్న బాలకృష్ణ ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి బుధవారం గ్రామంలో రైతులు ఇంటింటికి వెళ్లి సీఎం సందేశ కరపత్రాన్ని రైతులకు అందజేసి రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం వివరాలు రైతులకు వివరిస్తూ రైతుల కు ఇబ్బందులు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో రైతు భరోసా సేవ కేంద్రం సభ్యులు షేక్ రంజాన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ కొనకళ్ళ రాజేష్ ఆతుకూరి నాగేంద్ర తోట ఏసుబాబు వేమన సోమరాజు చౌటుపల్లి పుల్లయ్య కాసంశెట్టి రాజారావు పాదం శెట్టి నాగేశ్వరరావు కూటమి నాయకులు పాల్గొన్నారు




# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు కొవ్వూరు మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ భావన రత్నకుమారి ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. నవంబర్ 26న భారత రాజ్యాంగం ఏర్పడిన సందర్భంగా భారత రాజ్యాంగాన్ని "హమారా సమ్ విధాన్ హమారా స్వాభిమాన్" గా గుర్తించుచూ రాజ్యాంగంపై తయారుచేసిన ప్రియాంబులును సిహెచ్. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ సిబ్బంది చేత సామూహిక పఠనం చేయించినారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్న కుమారి మాట్లాడుతూ నేడు మన రాజ్యాంగ దినోత్సవం. 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం, సమగ్రత, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సహోదరత్వం విలువలను ప్రతిబింబించే మహత్తర గ్రంథం అన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరునికి అవకాశ సమానత్వం, మూలహక్కులు, కర్తవ్యాలు నిర్ధారించడమే కాకుండా, పరిపాలనను పౌర కేంద్రితంగా మార్చిందన్నారు.రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ నీతి, నిజాయితీతో ఉండాలని పిలుపునిచ్చారు. సామాజిక, ఆర్థిక సమానత్వం, స్వేచ్ఛ, సమానత్వం వంటి విలువలు ప్రతి పౌరుని జీవితంలో అనుసరించాల్సినవి అని పేర్కొన్నారు. .ఈ కార్యక్రమములో కొవ్వూరు పురపాలక సంఘ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొనుట పాల్గొన్నారు.




# మంత్రాలయం నియోజకవర్గ వైసిపి నేత వై.ధరణి ధర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన అభిమానులు

**మంత్రాలయం, నవంబర్ 26**

**(నీలగిరి వార్త)**

మంత్రాలయం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి కుమారుడు మంత్రాలయం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నేత వై.ధరణి ధర్ రెడ్డి నీ మంత్రాలయం మండలం చిలకలడోన మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుండు పోగుల రంగన్న అలియాస్ నేపాల్, రాంపోగు దివాకర్,రాంపొగు రాజు రోహిత్ వీరు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గం లో ఎటువంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి దృష్టికి మరియు రాంపురం రెడ్డి సోదరుల దృష్టికి సమస్యలను విన్నవిస్తే వాటినీ అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కారం చేస్తామని మంత్రాలయం నియోజకవర్గం నేత వై.ధరణి ధర్ రెడ్డి తెలిపారు.

